సూర్య
నేటి దినపత్రిక

www.suryaa.com

సంపుటి 11 | సంచిక 136

బుధవారం | 14 మార్చి 2018 | హైదరాబాద్

| పేజీలు 12+8+16 | వెల: రూ. 5.00


Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, ఫాల్గుణ మాసం, బహుళ పక్ష తిథి : ద్వాదశి మ.2.33, శ్రవణం మ.2.35, వర్జ్యం రా.6.55 నుంచి 8.39 వరకు, రాహుకాలం: మ.12.00 నుంచి 1.30 వరకు; దుర్ముహూర్తం: ఉ.11.36 నుంచి 12.24 వరకు, సూర్యోదయం : ఉ.6.28 గం; సూర్యాస్తమయం: సా. 6.22 గం.

కాంగ్రెస్‌కు అనూహ్య శిక్ష

ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి, సంపత్ శాసన సభ్యత్వాల రద్దు - మిగతా వారందరూ సస్పెన్షన్





- మండలి చైర్మన్ స్వామిగౌడ్‌పై హెడ్ ఫోన్స్ విసిరిన ఫలితం • శాసనసభలో సస్పెన్షన్ రగడ • 11 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై వేటు • కోమటిరెడ్డి, సంపత్ సభ్యత్వాలు రద్దు • ఏకపక్ష నిర్ణయం అంటూ విపక్షాల ధ్వజం • కాంగ్రెస్ సభ్యులు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వని స్పీకర్ • మార్షల్‌తో బయటికి గెంటివేత • నిరసనగా బీజేపీ, టీడీపీ సభ్యుల వాకౌట్ • రెండు సీట్లు ఖాళీ అయినట్టు ఈసీకి వెల్లడించిన ప్రభుత్వం

కాంగ్రెస్ సభ్యుల సస్పెన్షన్...ఇద్దరు సభ్యుల సభ్యత్వం రద్దుపై మంగళవారంనాడు తెలంగాణ శాసనసభలో రగడ చోటుచేసుకుంది. ప్రధాన ప్రతిపక్షాన్ని ఏకపక్షంగా సస్పెన్షన్ చేయడాన్ని టీడీపీ సభ్యుడు సండ్రవెంకటవీరయ్య, బీజేపీ పక్షనేత జి.కిషన్‌రెడ్డి తీవ్రంగా ఆక్షేపించారు. ప్రధాన ప్రతిపక్షం సభ్యుల సస్పెన్షన్‌పై పునరాలోచించాలని కోరారు. ప్రతిపక్షనేత జానారెడ్డిని సైతం సస్పెన్షన్‌చేయడాన్ని సండ్ర, కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. అయితే అధికార సభ్యులు వీరి ప్రసంగానికి అడ్డుకున్నారు. ఓ దశలో ముఖ్యమంత్రి కేసీఆర్ కలుగచేసుకొని జానారెడ్డి ఏం మాట్లాడాడో నీకు తెలుసా? అంటూ కిషన్‌రెడ్డిని ప్రశ్నించారు.

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ప్రధాన ప్రతిపక్ష సభ్యులు జరిగిన సంఘటనపై వివరణ ఇచ్చేందుకు అవకాశం కూడా ఇవ్వలేదని సండ్ర అన్నారు. ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయానికి నిరసనగా టీడీపీ, బీజేపీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. 11మంది సభ్యులపై సస్పెన్షన్, ఇద్దరి సభ్యత్వం రద్దు. శాసనసభ బడ్జెట్ సమావేశాల ప్రారంభం రోజైన సోమవారం నాడు సభలో జరిగిన సంఘటనపై తెలంగాణ సర్కార్ సీరియస్‌గా తీసుకుంది. కాంగ్రెస్ సభ్యులు విసిరిన హెడ్‌సెట్ వల్ల మండలి చైర్మన్ స్వామిగౌడ్ కంటికి గాయం అయిన సంఘటనపై ప్రధాన ప్రతిపక్ష సభ్యులపై వేటు వేశారు. మంగళవారంనాడు శాసనసభ ప్రారంభమైన వెంటనే శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి టి.హరీశ్‌రావు కాంగ్రెస్‌సభ్యుల సస్పెన్షన్, సభ్యత్వం రద్దు చేయాలంటూ తీర్మాణాన్ని ప్రవేశపెట్టారు. స్పీకర్ మధుసూధనాచారి ఈ ఘటనకు బాధ్యులుగా చేస్తూ 11

మిగతా 6లో

ప్రజాక్షేత్రంలోకి వెళ్లి తేలుస్తాం



3లో

- టీఆర్ఎస్ సర్కార్‌ను గద్దెదించుతాం • సీఎం కేసీఆర్ ఆడుతున్న డ్రామా • స్వామిగౌడ్‌కు దెబ్బతగలలేదు • దమ్ముంటే వీడియోలు బయటపెట్టాలి • ప్రభుత్వాన్ని ఎండగడతామనే భయంతోనే సస్పెన్షన్ • ప్రభుత్వ తీరుపై ఉత్తమ్ ఫైర్ • రాష్ట్ర చరిత్రలో బ్లాక్ డేః జానారెడ్డి

ఆధార్ అనుసంధానం గడువు పొడిగింపు



5లో

- సుప్రీంకోర్టు కీలక ఆదేశం • పిటిషన్లపై తుది తీర్పు ఇచ్చేంత వరకు మధ్యంతర తీర్పు చెల్లుబాటు • అంత వరకు తత్కాల్ పాస్‌పోర్ట్ జారీకి కూడా ఆధార్‌ను కోరరాదు • గత డిసెంబర్ 15న లింకింగ్ గడువును ఈ నెలాఖరు వరకు పొడిగించిన సుప్రీంకోర్టు

విదేశాంగ మంత్రికి షాకిచ్చిన ట్రంప్



- రెక్స్ టిల్లర్‌సన్‌కు ఉద్వాసన • విదేశాంగ మంత్రిగా తొలగిస్తూ ఉత్తర్వులు • సీఐఏ డైరెక్టర్‌గా ఉన్న మైక్ పాంపియోకు విదేశాంగ శాఖ • గినా హాస్పెల్‌కు సీఐఏ బాధ్యతలు • కీలక మార్పులను ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

వివరాలు 6లో

అరాచకాన్ని సహించం

- సభలో రౌడీల్లా ప్రవర్తిస్తుంటే చూస్తూ ఊరుకునేది లేదు • సస్పెన్షన్ కఠిన నిర్ణయమే అయినా తప్పదు • నేను చచ్చిపోతానని తప్పుడు ప్రచారం చేశారు • మండలి చైర్మన్‌పై దాడికి దిగడం అప్రజాస్వామికం • కాంగ్రెస్ అరాచకాలకిది పరాకాష్ట • నాలుగేళ్లుగా అదుపులోనే శాంతి భద్రతలు • సమస్యలపై చర్చించే ధైర్యం లేకే వివాదాలు • కాంగ్రెస్ సభ్యుల తీరుపై సీఎం కేసీఆర్ అసహనం



రాష్ట్రం లో అరాచక శక్తులను సహించే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు స్పష్టం చేశారు. సోమవారంనాడు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో కాంగ్రెస్‌పార్టీసభ్యులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా హెడ్‌సెట్ విసిరే యదంతో మండలి చైర్మన్ కంటికి గాయం అయిన విషయంపై ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది.

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః అరాచక శక్తులను అణచివేయ డంలో వెనుకడుగువేసేది లేదన్నారు. ప్రజా ప్రతినిధుల ముసుగులో ఏదైనా చేస్తామంటే కుదరదన్నారు. ఏ అంశంపైనైనా చర్చించేం దుకు తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్య మంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. నిన్న అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం సందర్భంగా జరిగిన ఘటనను సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం 11మంది కాంగ్రెస్ సభ్యులను సస్పెండ్ చేయడంతో పాటు కోమటిరెడ్డి, సంపత్‌కుమార్ శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేసింది. ఈ సందర్భంగా శాసనసభలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. మండలి చైర్మన్ స్వామిగౌడ్‌పై దాడి దుర దృష్టకరం, బాధాకరమన్నారు. శాసనసభలో ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకర మని పేర్కొన్నారు. నిన్నటి ఘటన కాంగ్రెస్ సభ్యుల అరాచకాలకు పరాకాష్ట అని తెలి పారు. గత నాలుగు సంవత్సరాల నుంచి ప్రభుత్వంపై విష పూరిత ప్రచారం చేస్తున్నారు. తనపై వ్యక్తిగతంగా దాడి చేస్తూ.. దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. చీప్ పాలిటిక్స్‌కు కాంగ్రెస్ సభ్యులు పాల్పడుతున్నారు. నాలుగేళ్ల నుంచి శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయి. ప్రజలు సంతోషంగా ఉన్నారు. అరాచక శక్తులను ప్రోత్సహించం. రాజకీయ నాయకుల ముసుగులో ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తే ఊరుకోం. ప్రభుత్వం ప్రతి అంశంపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని పలుసార్లు చెప్పాం. ఎన్ని రోజులైనా చర్చ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పినప్పటికీ.. కాంగ్రెస్ నేతలు గొడవ చేయడం సబబు కాదన్నారు. సభా హక్కులకు భంగం కలిగించొద్దని సీఎం సూచించారు. కాంగ్రెస్ నేతలే నాటకాలు ఆడుతున్నారు. తమకు నాటకం ఆడాల్సిన అవసరం లేదన్నారు. ఈ సభలో కూర్చుంటే వచ్చది ఏమీ లేదు. ఎలాగైన బయటకు వెళ్లాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ సభ్యులు.. గవర్నర్ ప్రసంగం సమయంలో దాడి చేశారు. ముందస్తు ప్లాన్ ప్రకారమే దాడి చేసినట్లు తమకు సమాచారం ఉందని సీఎం చెప్పారు. రాజకీయాల్లో ఇంత అసహనం పనికి రాదన్నారు. శాసనసభను హుందాగా నడిపించుకోవాల్సిన

మిగతా 6లో

22 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలకు

హైకోర్టు నోటీసులు

- అనర్హత వేటు వేయాలంటూ దాఖలైన పిటిషన్ • ఎమ్మెల్యేలకు నోటీసులు పంపుతూ విచారణ రెండు వారాల పాటు వాయిదా • ఫిరాయింపులపై కదలిక • వ్యాజ్యం దాఖలు చేసిన మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు • తీర్పు ఏదైనా రెండు రాష్ట్రాలకూ వర్తింపు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు ప్రశ్నించింది. ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ మారిన 22 మంది ఎమ్మెల్యేల వివరణ కోరుతూ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కొంత కాలంగా తెలుగు రాష్ట్రాల్లో జోరుగా పార్టీ ఫిరాయింపులు జరుగుతోన్న విషయం తెలిసిందే. అయితే వీరిపై అనర్హత వేటు వేయాలని పిటిషన్ దాఖలైంది. దీన్ని స్వీకరించిన హైకోర్టు ధర్మాసనం ఎమ్మెల్యేలకు మంగళవారం నోటీసులు పంపించింది. అనంతరం తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ధర్మాసనం పేర్కొంది. కాగా పార్టీ ఫిరాయింపులపై గట్టి చట్టాలు రూపొందించాలన్న వాదనలు అప్పుడప్పుడూ వినిపిస్తూనే ఉన్నాయి. అయితే ఇలాంటివేవీ చట్టసభల్లో చర్చలకు నిలబడ్డం లేవు. కాగా హైకోర్టు తాజా నోటీసులతో ఫిరాయింపులపై చిన్న కదలిక వచ్చిందనుకోవచ్చు.

వైసీపీ నేత పిటీషన్‌తో

ఇదిలావుంటే ఫిరాయింపు నిరోధక చట్టాన్ని అవహేళన చేస్తూ టీడీపీలో చేరిన 22మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ ప్రకాశం జిల్లా గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై ధర్మాసనం

మిగతా 6లో

సోనియా విందుకు తరలి వచ్చిన నేతలు



6లో

మావోయిస్టుల ప్రతీకార దాడి

9 మంది కమాండోలు మృతి

బుల్లెట్‌ప్రూఫ్ వాహనాన్ని భారీ బాంబులతో పేల్చేసిన మావోలు

- మరో ఆరుగురికి తీవ్ర గాయాలు • సుకుమా జిల్లాలో ఘటన • పాలోడి అటవీ ప్రాంతంలో ఎదురు కాల్పులు • దాడిలో 100 మంది మావోయిస్టులు పాల్గొన్నట్లు సమాచారం • చనిపోయిన వారి శవాలు భద్రాచలం ఆసుపత్రికి తరలింపు

చత్తీస్‌గడ్ అటవీ ప్రాంతం మరొకసారి రక్తసిక్తమైంది. మంగళవారం తెల్లవారుజామున మావోలు జరిపిన ఎటాక్‌లో 9 మంది కోబ్రాకమెండోలు మరణించారు. మరో ఆరుగురు గాయపడ్డారు. వీరిని హుటాహుటిన చత్తీస్‌ఘడ్ రాజదాని రాయపూర్‌కు హెలికాప్టర్ ద్వారా తరలించారు. ముందుగా మందు పాతరతో వారు ప్రయాణిస్తున్న వాహనాన్ని పేల్చివేశారు. అనుంతరం 100 మంది పేలిన వాహనం చుట్టుముట్టి కాల్పులు జరిపారు.దీంతో సుకుమా జిల్లాలోని గొల్లపల్లి కిష్టారం ప్రాంతంలో యుద్ధ వాతావరణం నెలకొన్నది.





(భద్రాచలం నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : మావోలకు పోలీసులకు జరుగుతున్న పోరులో ఇరువర్గాలకు ప్రాణం నష్టం జరుగుతునే ఉంది. 10 రోజుల క్రితం చర్ల సమీపంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 10 మంది మావోలు మరణించగా దానికి ప్రతీకార చర్యగా మంగళవారం తెల్లవారుజామున జరిగిన ఎదురు కాల్పుల్లో 9 మంది పోలీసు కోబ్రాలు మృతిచెందారు. మరో ఆరుగురు కోబ్రాలు గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. చనిపోయిన కోబ్రా పోలీసుల్లో ఆర్.కె తోమర్ ఎఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మన్, కానిస్టేబుళ్ళు, అజయ్‌కేఆర్ యాదవ్, మనోరంజన్ లంకా, జితేంద్రసింగ్, షోబిత్ శర్మ, మనోజ్‌సింగ్,

మిగతా 6లో

అంతా ఇంతే!



ఎలాగో సస్పెండ్ అయ్యాం మరో యాత్రకు బయలుదేరుదాం!

రుణమాఫీపై బాబు మోసం

- 111వ రోజు పాదయాత్రలో వైఎస్ జగన్ • ఈతేరు శివారు నుంచి వైఎస్ జగన్ పాదయాత్ర • గుంటూరు జిల్లాలో విజయవంతంగా ప్రజా సంకల్ప యాత్ర • మొత్తం 1496.5 కిలో మీటర్ల పాదయాత్ర పూర్తి • చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు • నేడు ములుకుదురు చేరుకొని పార్టీ జెండా ఆవిష్కరణ • అనంతరం పొన్నూరు బహిరంగ సభలో ప్రసంగం



గుంటూరు : ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడుతూ, ప్రభుత్వ అసమర్థతను ఎండగడుతూ ప్రతిపక్షనేత, వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర గుంటూరు జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోంది. జననేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మంగళవారం తన 111వ రోజు ప్రజా సంకల్ప యాత్రను ముగించారు. 12.3 కిలోమీటర్లు నడిచిన ఆయన మొత్తం 1496.5 కిలోమీటర్ల పాదయాత్రను పూర్తి చేసుకున్నారు. బాపట్ల మూర్తి రక్షణ నగరం, కొండుబొట్లవారిపాలెం క్రాస్ రొడ్డు, అప్పికట్ల, పూండ్ల క్రాస్ రోడ్డ మీదుగా ఈతేరు వరకు పాదయాత్ర కొనసాగింది. చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతూ, ప్రజల కష్టనష్టాలను వింటూ వారితో మమేకం అవుతూ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రను కొనసాగిస్తున్నారు. అలాగే వివిధ నియోజకవర్గాల్లో తన పార్టీ ఇన్ చార్జిలను, అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేస్తూ ముందుకు సాగుతూ ఉన్నారాయన. రుణమాఫీ చేస్తానని చంద్రబాబు మోసం చేశారని, తమ పార్టీ అధికారంలోకి

మిగతా 6లో

సభలో టెర్రరిస్టుల్లా వ్యవహరించిన కాంగ్రెస్ సభ్యులు : మంత్రి జగదీష్‌రెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ శాసనసభ్యుల వ్యవహారాలశైలిని రాష్ట్ర విద్యుత్, సాంఘికసంక్షేమశాఖ మంత్రి జగదీశ్ రెడ్డి తీవ్రంగా ఆక్షేపించారు. సోమవారం శాసనసభలో కాంగ్రెస్ నేతలు దుర్మార్గంగా ప్రవర్తించారని ఆయన మండిపడ్డారు. ఈ దుర్మార్గమైన ముఠాకు జానారెడ్డి నాయకుడిగా ఉన్నారని ఆరోపించారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రి జగదీశ్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ నేతల తీరు టెర్రరిస్టులను తలపిస్తుందన్నారు. కాంగ్రెస్ నాయకుల తీరు సరైంది కాదన్న ఆయన, స్పీకర్ తన అధికారాల మేరకే కాంగ్రెస్ సభ్యులను సభ నుంచి సస్పెండ్ చేశారన్నారు. ముఠాకు నాయకుడిగా వ్యవహరించిన జానారెడ్డి ఇవాళ తననెందుకు సస్పెండ్ చేశారని అమాయకంగా ప్రశ్నిస్తున్నారని ధ్వజమెత్తారు. జానారెడ్డి నాయకత్వంలోనే కుట్ర చేసి దాడికి పాల్పడ్డారని జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. సభలో దాడుల వల్ల రాష్ట్ర ప్రతిష్టకు భంగం కలుగుతదని జానారెడ్డి తన తోటి సభ్యులకు చెప్పి, అడ్డుకోలేకపోయారన్నారు. ప్రతి సందర్భంలోనూ గవర్నర్‌తో పాటు స్పీకర్, చైర్మన్‌పై దాడి చేసేందుకు కాంగ్రెస్ సభ్యులు ప్రయత్నించారన్నారు. స్వామిగౌడ్‌పై దాడి చేసిన అనంతరం కొంతమంది సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో షేక్‌హ్యాండ్ చేయడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. దాడి తర్వాత కాంగ్రెస్ సభ్యులు నవ్వుతున్నారు, టెర్రరిస్టుల మాదిరి కాంగ్రెస్ సభ్యులు ప్రవర్తించారని మంత్రి జగదీశ్ రెడ్డి దుయ్యబట్టారు.



పట్టణాల అభివృద్ధికి మరిన్ని నిధులు

- టియూయఫ్ఐడిసి నుంచి పట్టణాలకు నిధులు
- ప్రస్తుతం అందుతున్న నిధులకు ఇవి అదనం
- 45 శాతానికి పైగా పట్టణాల్లోనే తెలంగాణ జనాభా
- జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు ఒక్కో పట్టణాన్ని దత్తత తీసుకోవాలి
- తెలంగాణలో ఉన్న ప్రతి పట్టణానికి ఒక ఫేస్‌లిఫ్ట్ ఉండేలా అధికారులు పనిచేయాలి
- మంత్రి కెటి రామారావు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: పట్టణాల పురోభివృద్ధికి టియూయఫ్ ఐడిసి (తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పోరేషన్) ద్వారా మరిన్ని నిధులు ఇవ్వనున్నట్లు పురపాలక, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కెటి రామారావు తెలిపారు. మంగళవారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమీషనర్లతో మంత్రి వీడియోకాన్ఫరెన్సు నిర్వహించారు. పట్టణాల్లో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాల కొరకు టియూయఫ్ఐడిసి(తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పోరేషన్) ద్వారా నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని పట్టణాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, ఇప్పటికే పట్టణాలకు ప్రభుత్వం వైపు నుంచి కూడా ప్రత్యేక నిధులు ఇస్తుందన్నారు. తెలంగాణలో సుమారు 39 శాతం జనాభా పట్టణ ప్రాంతాల్లో ఉన్నదని, త్వరలో ఏర్పడనున్న నూతన పురపాలికలతో ఈ శాతం మరింతగా పెరుగుతుందన్నారు. పట్టణాలను పక్కా ప్రణాళికలతో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజల అవసరాల మేరకే పట్టణాల్లోని మౌళిక వసతులు మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. నూతనంగా ఏర్పడిన కొత్త జిల్లా కేంద్రాలు, ఇతర పట్టణాలను ప్రణాళిక బద్దంగా పక్కా రోడ్డు మ్యాపుతో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్లకు తెలిపారు. పట్టణాలను టియూయఫ్ ఐడిసి ద్వారా ఇస్తున్న నిధులను నిర్ణీత గడువులోగా పూర్తి అయ్యేలా పనులు పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. పట్టణంలో చేపట్టాల్సిన పనుల విషయంలో సిద్దిపేట పట్టణాన్ని ఒక రోల్ మాడల్ గా తీసుకోవాలన్నారు. పట్టణంలోని జంక్షన్ టూ జంక్షన్ రోడ్ల అభివృద్ధి, మోడల్ మార్కెట్లు, ఫుట్ పాత్‌లు, బస్ బేలు, మురికి కాలువల అభివృద్ధి, శ్మశాన వాటికలు, పార్కుల అభివృద్ధి మొదలయిన కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఈ పనులు పూర్తి చేస్తే పట్టణాల్లో గుణాత్మక మార్పు వస్తుందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు ఒక్కో పట్టణాన్ని దత్తత తీసుకోవాలని సూచించారు. జిల్లాస్థాయిలో కలెక్టర్లు పట్టణాల అభివృద్ధి పనుల బాధ్యతలను తీసుకుంటే అభివృద్ధి పనులు మరింత వేగంగా జరిగే అవకాశం ఉంటుందన్నారు. తెలంగాణలో ఉన్న ప్రతి పట్టణానికి ఒక ఫేస్ లిఫ్ట్ ఉండేలా అధికారులు పనిచేయాలన్నారు. ఇప్పటికే ప్రతి పట్టణంలో మిషన్ భగీరథ కార్యక్రమంలో పనులు ప్రారంభం అయ్యాయన్నారు. ప్రస్తుతం ఇస్తున్న టియూయఫ్ ఐడిసి నిధులు పురపాలికలకు అర్థిక సంఘంనిధులు వివిధ మార్గాల్లో వచ్చే నిధులకు అదనంగా ఉంటాయని మంత్రి తెలిపారు. టియూయఫ్ ఐడిసి పనులను పర్యవేక్షించే పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ శాఖ ఈ మొత్తం పనులను పర్యవేక్షిస్తుందన్నారు. ఈ నిధులతో ఏవి పనులు చేపట్టనున్నారో సాధ్యమైనంత త్వరగా గుర్తించి, మార్చినెలాఖరు నాటికి చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వివరాలను కలెక్టర్లు అందించాలన్నారు. ప్రతి పనికి గడువు(టైం లైన్లు) పెట్టుకోవాలన్నారు. కలెక్టర్లు, జాయింట్ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి వారం ఈ పనుల పురోగతిపైన సమీక్ష సమావేశం ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి అరవింద్ కూమార్, టియూయఫ్ ఐడి చైర్మన్ విప్లవ్ కూమార్, ఇతర మున్సిపల్ శాఖాధికారులు పాల్గొన్నారు.

కర్నాటకతో పాటు తెలంగాణలో ఉప ఎన్నికలు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: పక్క రాష్ట్రం కర్ణాటకలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. ఇప్పటికే అధికార, విపక్ష పార్టీలు సభలు, సమావేశాలతో ప్రచారాన్ని ఉధృతం చేశారు. అయితే ఆ ఎన్నికలతో పాటు తెలంగాణలో కూడా రెండు చోట్ల ఎన్నికలు జరగనున్నాయి. రాష్ట్ర శాసనసభ వ్యవహారాల మంత్రి తన్నీరు హరీష్‌రావు ఈ విషయంపై ఓ స్పష్టతనిచ్చారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసన సభ ప్రారంభమైన తొలిరోజే అధికార, విపక్ష పార్టీల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. దీన్ని హరీష్ తీవ్రంగా ఖండించారు. అయితే మంగళవారం మీడియాతో చిట్‌చాట్‌లో నిర్వహించారు హరీష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికల ప్రకటన చేశారు. నల్గొండ, అలంపూర్ అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు వస్తాయని ఆయన తేల్చి చెప్పారు. ఈ విషయమై రెండు స్థానాలు ఖాళీ అయ్యాయని ఈసీకి లేఖ పంపామని కూడా తెలిపారు. ఈ రెండు నియోజకవర్గాల అసెంబ్లీ నుంచి సస్పెండైన కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌కుమార్‌లవనే విషయం తెలిసిందే. సంపత్, వెంకటరెడ్డి సభ్యత్వాల రద్దుపై వెనక్కిదగ్గేదిలేదని హరీశ్ తేల్చిచెప్పారు. అయితే వారిద్దరూ రాజీనామా గురించి స్పందించకపోయినప్పటికీ హరీష్‌రావు ఉప ఎన్నికల ప్రకటన చేయడం ఆసక్తికరంగా మారింది.

తప్పుకు సిగ్గుపడకుండా సమర్థించుకోవడం హేయం: అక్బరుద్దీన్



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: సభలో నిన్న కాంగ్రెస్ సభ్యులు హద్దు మీరారని ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ అన్నారు. మంగళవారం సభలో మాట్లాడుతూ నిరసన హింసాత్మకంగా ఉండొదన్నారు. నిన్నటి ఘటన రౌడీయిజానికి ప్రతీక అని అక్బరుద్దీన్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ సభ్యులపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను సమర్థిస్తున్నామన్నారు. చేసిన తప్పుకు సిగ్గుపడకుండా కాంగ్రెస్ నేతలు దాడిని సమర్థించుకోవడం హేయమని మండిపడ్డారు. గవర్నర్‌పై దాడి చేద్దామనుకున్నామని ప్రకటించుకోవడం దారుణమన్నారు. జానారెడ్డిపై సస్పెన్షన్‌ను పునరాలోచించుకోవాలని ఈ సందర్భంగా అక్బరుద్దీన్ సూచించారు

సమాధానం చెప్పలేకే సభ నుంచి సస్పెన్షన్ చేశారు

- ఎమ్మెల్యేల 48 గంటల నిరాహారదీక్షను ప్రారంభించిన ఉత్తమ్
- దీక్షకు దిగిన కోమటిరెడ్డి, సంపత్‌కుమార్
- సంఘీభావాన్ని తెలిపిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమయ్యారని టీ–పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్‌పార్టీ ప్రశ్నస్తే చెప్పడానికి జవాబు లేని పరిస్థితుల్లోనే అసెంబ్లీ సమావేశాలను నుంచి ప్రధాన ప్రతిపక్ష పార్టీని లేకుండా చేశారని మండిపడ్డారు. సభలో ప్రధాన ప్రతిపక్షం నాటకాలు ఆడవచ్చుననే ఉద్దేశ్యంతోనే అకారణంగా ప్రధాన ప్రతిపక్ష పార్టీని సమావేశాలు పూర్తయ్యే వరకు, ఇద్దరు ఎమ్మెల్యేల సభ్యత్వాలు రద్దు చేశారని అన్నారు. ఇక ప్రజలకు, ముఖ్యమంత్రి కేసీఆర్ మధ్య పోరాటం మొదలయిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం గాంధీభవన్ ఎమ్మెల్యేలు కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సంపత్ కుమార్లు 48 గంటల నిరాహార దీక్షలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి వారికి పూల మాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోనే మొదటి సారిగా ప్రధాన ప్రతిపక్ష ఎమ్మెల్యేలందర్ని సస్పెండ్ చేయడం ప్రధాన ప్రతిపక్షం లేకుండా సమావేశాలు జరుపుకోవాలని చూడడం దారుణమన్నారు. ఎలాంటి విచారణ లేకుండా ఇద్దరు ఎమ్మెల్యేల సభ్యత్వాలను రద్దు చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని మండిపడ్డారు. తాము ప్రజల గొంతుకగా ప్రధాన సమస్యలను శాసనసభలో మాట్లడేందుకు ప్రయత్నిస్తే తమను అడ్డుకొని మమ్మల్ని మార్షల్స్ చేత నెట్టివేయించారన్నారు. ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను తీవ్రంగా అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలి చైర్మన్ స్వామిగౌడ్ మీద దాడి జరిగిందని ఒక పెద్ద డ్రామాకు తెరలేపారన్నారు. స్వామిగౌడ్ అంటే ఒక ఉద్యమకారునిగా తమకు గౌరవం ఉందన్న ఆయన, స్వామిగౌడ్‌పై దాడి జరిగిందనే మాట నాటకమన్నారు. అదే నిజమైతే ఆయనకు దాడి జరిగిన విజువల్స్ ఎందుకు విడుదల చేయలేదని ఉత్తమ్ ప్రశ్నించారు. సీఎల్పీ నాయకులు జానారెడ్డి మాట్లాడుతూ ప్రజలను నమ్మించి టిఆర్ ఎస్ మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రజా సమస్యలపై నిలదీస్తుందనే అప్రజాస్వామికంగా సస్పెండ్లు చేసిందని ఆయన విమర్శించారు. అధికార పార్టీకి కనువిప్పు కలిగేలా ప్రజలు టిఆర్ ఎస్ పాలనకు చరమగీతం పాడాలని రాష్ట్రంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రభుత్వ చర్యలపై నిరసన వ్యక్తం చేయాలన్నారు. టిపిసిసి కార్య నిర్వహాక అధ్యక్షులు భట్టి విక్రమార్క మాట్లడుతూ దేశ చరిత్రలో ఇలాంటి సంఘటనలు ఎప్పడు జరగలేదని, నియంత పాలన సాగుతోంది, ప్రజాస్వామ్యం హత్యకు గురయిందని అన్నారు. ప్రజాస్వామ స్ఫూర్తి కొరబడిందని, రాష్ట్రం పూర్తిగా పోలీసు రాజ్యంగా మార్చేశారని, కార్యకర్తలను అరెస్టులు చేస్తూ భయందోళనలకు గురవుతున్నారని ఆయన విమర్శించారు. మండలి విపక్ష నేత షబ్బీర్ అలీ మాట్లాడుతూ కేసిఆర్ లాంటి నియంతలను ప్రజలు చాల మందిని చూశారని, పార్లమెంట్‌లో టిఆర్ ఎస్ వాళ్ళు నిరసనలు, ధర్నాలు చేయవచ్చుకానీ తెలంగాణలో ప్రజా ప్రతినిధులు చేయవద్దా, ఇదేమి పాలన అని ఆయన ప్రశ్నించారు. రద్దు చేసిన సభ్యత్వాలను ప్రబుత్వం వెంటనే వెనక్కి తీసుకొని సమావేశాలలో ప్రజా సమస్యలపైన చర్చ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంకా సమావేశంలో ఎమ్మెల్యేలు కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సంపత్ కుమార్, డి.కె అరుణ, రేవంత్ రెడ్డి, మాజీ పిసిసి అధ్యక్షులు వి.హనుమంతరావు, మాజీ మంత్రి దానం నాగేందర్, మర్రి శశిధర్ రెడ్డి, ఎమ్మెల్యేలు వంశీచందర్ రెడ్డి, చిన్నారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, పద్మావతిరెడ్డి, ఎమ్మెల్సీలు ఆకుల లలిత, దామోదర్ రెడ్డి, మల్లు రవి, పొన్నం ప్రభాకర్ తదితరుల పాల్గొన్నారు.

ఎంపీ కవితకు మోడీ తెలుగులో శుభాకాంక్షలు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : ఎంపీ కల్వకుంట్ల కవిత పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుభాకాంక్షలు తెలిపారు. అయితే ఆంగ్లంలో కాకుండా తెలుగులో ప్రధాని మోదీ జన్మదిన శుభాకాంక్షలు తెలపడం విశేషం. శ్రీమతి కల్వకుంట్ల కవిత, మీ జన్మదినం సందర్భంగా నా హృదయపూర్వక శుభాకాంక్షలు స్వీకరించండి. దేశ ప్రజలకు మీరు సేవలందించేందుకు వీలుగా కావలసిన ఆరోగ్యకర, ఆనందమయ జీవితాన్ని ప్రసాదించాలని భగవంతుడిని కోరుతున్నాను. శుభాభినందనలతో నరేం ద్రమోదీ అని రాసిన లేఖను ప్రధానమంత్రి కార్యాలయం ఎంపీ కవితకు పంపింది. ఈ లేఖపై ప్రధాని మోదీ సంతకం కూడా చేశారు. ప్రధాని మోదీ గతంలోనూ కొందరు ప్రపంచ నేతలకు వారి వారి మాతృభాషలో శుభా కాంక్షలు చెప్పిన విషయం తెలిసిందే. గతేడాది చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పుట్టినరోజు సందర్భంగా మోదీ చైనా సోషల్‌మీడియా వెబ్‌సైట్ వైబోలో మాండరీన్ భాషలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీవారి సేవలో రాజస్థాన్ సిఎం వసుంధరా రాజే



తిరుమల,సూర్యప్రతినిధి: తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామిని రాజస్థాన్ ముఖ్యమంత్రి వసుంధరా రాజే దర్శించుకున్నారు. మంగళవారం వేకువజామున వైకుంఠం క్యూ కాంప్లెక్స్ గుండా ఆలయానికి చేరుకున్న అమె స్వామివారికి నిర్వహించిన అర్చన సేవలో పాల్గొన్నారు. సన్నిధిలోని మూలవిరాట్‌ను దర్శించుకుని రంగనాయకుల మండపానికి చేరుకున్న ఆమెకు ఆలయ పండితులు వేదాశీర్వచనం పలికి శేషవస్త్రంతో సత్కరించారు. స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్‌తో ప్రత్యేకంగా మాట్లాడిన వసుంధరా భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యేల సభ్యత్వ రద్దు, సస్పెన్షన్ సరికాదు

ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి ఆర్సీ కుంతియా



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దు, సస్పెండ్‌ను ఏఐసీసీ తరపున ఖండిస్తున్నానని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి ఆర్సీ కుంతియా చెప్పారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్ సభ్యత్వం రద్దు అప్రజాస్వామికమని అన్నారు. కాంగ్రెస్ హయాంలో, ప్రస్తుత రాష్ట్ర శాసనసభావ్యవహారాలశాఖ మంత్రి హరీష్‌రావు వ్యవహరించిన తీరు గుర్తులేదా? అని ప్రశ్నించారు. పార్లమెంటులో టీఆర్ఎస్ ఎంపీలు వెల్‌లోకి వెళ్తున్నప్పుడు, అసెంబ్లీలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నిరసన తెలిపితే తప్పా? అని కుంతియా నిలదీశారు. కాంగ్రెస్ నాయకులు సభలో నిరసన వ్యక్తం చేయడం ద్వారా, ఎలాంటి తప్పుచేయలేదని కుంతియా పేర్కొన్నారు. స్వామిగౌడ్‌పై కోమటిరెడ్డి వెంకటరెడ్డి దాడి చేశారనడం అవాస్తవమన్నారు. సభలో గందరగోళనం జరిగిన ఫుటేజిని బయటపెట్టాలని డిమాండ్ చేశారు.. ప్రభుత్వ చర్యను ప్రజాస్వామ్యయుత పార్టీలన్నీ ఖండించాలన్నారు. టీఆర్ఎస్ నేతలు తమను తాము ప్రజాస్వామ్యవాదులనుకోవడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. ఎమ్మెల్యేలను సస్పెండ్ చేసినంత మాత్రాన తమ ఆందోళనలు ఆగవని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

టీఆర్ఎస్ ఎంపీలను సస్పెండ్ చేశారా?

తెలంగాణ ప్రభుత్వానికి మల్లు రవి ప్రశ్న



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ప్రజాస్వామ్యాన్ని తెలంగాణ ప్రభుత్వం కూని చేసిందని టీపీసీసీ నేత మల్లు రవి విమర్శించారు. శాసన సభలో ప్రతిపక్ష సభ్యుల గొంతు అణిచివేస్తున్నారని, ఈ రోజు బ్లాక్ డే అని ఆయన అన్నారు. మంగళవారం గాంధీ భవన్‌లో జరిగిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ బస్సు యాత్ర విజయవంతం కావడంతో సమస్యలపై అసెంబ్లీలో నిలదీస్తారనే భయంతో టీఆర్ఎస్ నేతలు ఈ నాటకాన్ని సృష్టించారని ఎద్దేవా చేశారు. టీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్‌లో గొడవ చేస్తున్నా అక్కడ సభను వాయిదా వేశారే తప్ప ఇక్కడిలా సస్పెండ్ చేయలేదని తెలిపారు. కాంగ్రెస్ సభ్యుల సస్పెండ్‌తో టీఆర్ఎస్ పతనం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ చర్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రజా పరిరక్షణ దీక్ష చేపడుతున్నామని ఆయన స్పష్టం చేశారు. నిన్న అసెంబ్లీలో జరిగిన పరిణా మాలతో ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేల శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేసిన విషయం తెలిసిందే.

నాపై దాడి జరిగితే ప్రజా జీవితంపై తీవ్ర ప్రభావం

ఏపీ డీజీపీకి పవన్ కల్యాణ్ లేఖ

నేడు గుంటూరులో జనసేన పార్టీ ఆవిర్భావ మహాసభ



అమరావతి,సూర్యబ్యూరో: గతంలో భీమవరంలో ఫ్లెక్సీ చింపేసినందుకే నా అభిమానులు ధర్నా చేశారు. ఇటీవల అనంతపురం పర్యటనలో తొక్కిసలాట ఘటన దృష్ట్యా భ్రదత కోరుతున్నాను. భద్రతకు పోలీసులు నిస్సహాయత ప్రకటిస్తే ఏదైనా జరిగితే ప్రభుత్వానిదే బాధ్యతగుంటూరులోని నాగా ర్జునా యూనివర్సిటీ ఎదురుగా, 35 ఎకరాల విస్తీర్ణంలో బుధవారం జనసేన పార్టీ ఆవిర్భావ మహాసభ జరుగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఏపీ డీజీపీకి లేఖ రాశారు. జనసేన ఆవిర్భావ సభకు భద్రత అందిస్తున్నందుకు కృతజ్ఞతలని అన్నారు. అయితే, తనపై దాడి జరిగితే ప్రజా జీవితంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని, గతంలో భీమవరంలో ఫ్లెక్సీ చింపేసినందుకే అభిమానులు ధర్నా చేశారని అన్నారు. ఇటీవల అనంతపురం పర్యటనలో తొక్కిసలాట ఘటన దృష్ట్యా భ్రదత కోరుతున్నానని పేర్కొన్నారు. భద్రతకు పోలీసులు నిస్సహాయత ప్రకటిస్తే ఏదైనా జరిగితే ప్రభుత్వానిదే బాధ్యత అని ఆయన పేర్కొన్నారు

సమస్యలపై ఆందోళన చేస్తే సస్పెన్షన్ చేస్తారా?


కాంగ్రెస్ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రిగా కేసీఆర్, అబద్ధాల ప్రసంగాలు చదివే గవర్నర్‌కు ఇవే చిట్టచివరి అసెంబ్లీ సమావేశాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి అన్నారు. ఉభయ సభల్లో కాంగ్రెస్ సభ్యులపై చర్యలు గర్హనీయమన్న ఆయన, వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. మంగళవారం అసెంబ్లీ ప్రాంగణంలో రేవంత్ మీడియాతో గడిచిన మూడున్నరేళ్లలో నాలుగువేలకుపైచిలుకు మంది రైతులు చనిపోయారన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాట ధరలు లభించడం లేదని, రాష్ట్ర రైతాంగం ఇంతటి దారుణ పరిస్థితులను ఎదుర్కొంటుంటే, గవర్నర్ ప్రసంగంలో మాటమాత్రమైనా చెప్పరా? అని ప్రశ్నించారు. సమస్యలపై ఆందోళనకు దిగితే మా సభ్యులపై వేటేస్తారా? అని నిలదీశారు. సభలో నిరసన తెలిపే హక్కును కాదనడానికి మీరెవరన్నారు. గతంలో టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గవర్నర్‌పై దాడి చెసిన సంగతి గుర్తుకులేదా, పార్లమెంట్‌లో టీఆర్ఎస్ ఎంపీలు నిరసనలు చేస్తున్న సంగతి మర్చిపోయారా? అని రేవంత్ ప్రశ్నించారు. శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్‌పై అసలు దాడి జరగనేలేదని రేవంత్ అన్నారు. సీఎం డ్రామాలో భాగంగానే స్వామిగౌడ్ కంటికి దెబ్బతగిలిందని డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. స్వామిగౌడ్ కంటికి దెబ్బతగిలినట్లు నిరూపించే వీడియోఫుటేజ్‌ను బయటపెట్టాలన్నారు. అసెంబ్లీ వ్యవహారాలశాఖమంత్రి హరీశ్‌రావు కనుసైగతో లోపలికొచ్చిన మార్షల్స్, కాంగ్రెస్ సభ్యులపై దాడి చేశారన్నారు. స్వామిగౌడ్‌పై దాడి చేశారన్న నాటకమంతా కాంగ్రెస్‌ను, బీసీలను వ్యతిరేకం చేయాలన్న కేసీఆర్ పన్నాగంలో భాగమేనన్నారు. రాష్ట్ర ప్రజలు ఇదంతా గమనిస్తూనే ఉన్నారని రేవంత్ అన్నారు. నల్లగొండలో కేసీఆర్‌పై పోటీ చేస్తానన్నందుకే కోమటిరెడ్డిపై కక్ష పెంచుకున్నారని, సీఎం ఆదేశాల మేరకే ఆస్పత్రిలో చేరానని స్వామిగౌడే స్వయంగా చెప్పడం ఈ డ్రామాలో కీలక అంశం అని రేవంత్ పేర్కొన్నారు.

పవన్ కల్యాణ్ ఆదర్శనీయం

సినీ క్రిటిక్ కత్తి మహేశ్



హైదరాబాద్,సూర్యబ్యూరో: సినీ క్రిటిక్ కత్తి మహేశ్ మరోసారి ప్రముఖ నటుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై సంచలన ట్వీట్ చేశారు. ఎప్పుడూ పార్టీ గురించి, పవన్ అభిమానుల గురించి ట్వీట్ చేసే కత్తి తాజాగా జనసేనానినే టార్గెట్ చేశారు. గుంటూరు జిల్లాలో పవన్ కొత్త ఇంటికి భూమిపూజ చేసిన సంగతి తెలిసిందే. అయితే దీనిపై రెండజులుగా కత్తి దుమారం రేపే ట్వీట్లు చేస్తున్నారు. అయితే తాజాగా ఇరవై రెండు ఏళ్ల సినీప్రస్థానంలో సొంత ఇళ్ళు అమ్ముకోవడం. కారు వాయిదాలు కట్టుకోలేక అమ్మేయడాలే తెలిసిన పవన్ కళ్యాణ్. అతికొద్ది రాజకీయ ప్రయాణంలో ప్రపంచస్థాయి అతి కాస్ట్లీ అమరావతిలో సొంత ఇల్లు, సొంత ఆఫీసు కట్టుకునే స్థాయికి చేరడం ఆదర్శనీయం అని కత్తి ట్వీట్ చేశారు. అయితే మళ్లీ మళ్లీ పవన్‌పై వరుస ట్వీట్లు చేస్తుండంతో జనసేనాని అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ ఆగ్రహాన్నంతటినీ కత్తి ట్వీట్‌కు కామెంట్స్ రూపంలో తెలియజేస్తున్నారు. బుధవారం జరగనున్న జనసేన ఆవిర్భావ దినోత్సవంలో తనను విమర్శించిన వాళ్లందరికీ పవన్ కల్యాణ్ కౌంటర్లు ఇవ్వనున్నారని సమాచారం

రిజర్వేషన్ల అంశంపై వెనక్కి తగ్గేది లేదు



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ : రిజర్వేషన్లు పెంచుకునే అధికారాన్ని రాష్ట్రాలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ టీఆర్ఎస్ ఎంపీలు ఏడో రోజు పార్లమెంట్‌లో ఆందోళన కొనసాగించారు. పార్లమెంట్ ప్రాంగణంలో టీఆర్ఎస్ ఎంపీలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ రిజర్వేషన్ల అంశంపై కేంద్రప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీ జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ రిజర్వేషన్లపై ఆందోళనతో టీఆర్ఎస్‌కు ఎలాంటి లాభం చేకూరదంటూ కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ తమన బుజ్జగించే ప్రయత్నం చేశారని అన్నారు. న్యాయబద్ధమైన ఆందోళనపై వెనక్కి తగ్గేది లేదని తాము స్పష్టం చేశామని చెప్పారు. మహారాష్ట్రంలో 50కి పైగా రిజర్వేషన్లు పొందుతున్న అంశాన్ని కేంద్రానికి వివరించామని, అవసరమైతే తమను సస్పెండ్ చేయాలని చెప్పినట్లు వివరించారు.

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న టీఆర్ఎస్ సర్కార్

- మండలి విపక్షనేత షబ్బీర్ అలీ
- టీ-పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మల్లుభట్టి విక్రమార్క



హైదరాబాద్, మేజర్‌న్యూస్: శాసనసభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేయడమన్నది ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేయడమేనని మండలి విపక్షనేత షబ్బీర్‌అలీ అన్నారు. రద్దు చేసిన సభ్యత్వాలను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ లాంటి వాళ్లను చాలామందిని చూశామన్నారు. 2019 లో కేసీఆర్ ప్రభుత్వ ఓటమి ఖాయమని షబ్బీర్‌అలీ పేర్కొన్నారు. పార్లమెంట్ లో కేసీఆర్ కూతురు ఆందోళన చేయవచ్చు కానీ అసెంబ్లీ లో కాంగ్రెస్ సభ్యులు నిరసన చేయవద్దనడం ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. అసంబ్లీలో ప్రభుత్వాన్ని కాంగ్రెస్‌పార్టీ సభ్యులు నిలదీస్తారన్న భయంతోనే సస్పెండ్ చేశారన్నారు. కుటుంబంలో ఎప్పుటికే నల్గురు పదవులు అనుభవించేది చాలదన్నట్లుగా, ఇప్పుడు అదనంగా మరో కుటుంబ సభ్యుడిని రాజ్యసభగా నామినేట్ చేయడం సిగ్గుచేటన్నారు. శాసన సభ్యులుగామా గొంతు నొక్కే ప్రయత్నాన్ని ప్రభుత్వం చేస్తోందని టీ–పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మల్లుభట్టివిక్రమార్క అన్నారు. దేశ చరిత్రలో అకారణంగా ఇద్దరు సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేసిన ఘటన, 11 మంది ప్రధానప్రతిపక్ష సభ్యులను అకారణంగా సస్పెన్షన్ చేసిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రభుత్వమే ఖూనీ చేస్తోందన్నారు. నియంత పాలనను కాంగ్రెస్‌పార్టీ ఖండిస్తుందని మల్లుభట్టివిక్రమార్క అన్నారు. సభలో మెజార్టీ ఉందని ప్రతిపక్షాలను లేకుండా చేయడం ప్రజాస్వామ్యనికి గొడ్డలి పెట్టన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజాస్వామ్య స్ఫూర్తి లేదన్న ఆయన, నియంతృత్వ పోకడతో రాష్ట్రంలో పరిపాలనా కొనసాగుతుందన్నారు. పేద,బడుగు బలహీన వర్గాల,రైతు,నిరుద్యోగుల సమస్యల గురించి గవర్నర్ తన ప్రసంగంలో ఎక్కడ ప్రస్తావించలేదన్నారు. రాష్ట్రాన్ని పూర్తిగా పోలీస్ రాష్ట్రంగా మారుస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ కార్యకర్తలను అరెస్ట్ చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కు కాంగ్రెస్ కార్యకర్తలకు ఉన్నదన్నారు.

శ్రీవారికి వెండి బిందెల బహూకరణ



ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి ఓ దాత రెండు వెండి బిందెలను బహూకరించారు. తూర్పుగోదావరి జిల్లా కాకినాడకు చెందిన షణ్ముఖసాయి శ్రీనివాసరెడ్డి 2.316 కిలోల బరువున్న ఈ బిందెలను ఆలయ సూపరింటెండెంట్ వాసుకు అందజేశారు



బీసీలకు రూ.10వేల కోట్లు కేటాయించండి

రూ.20వేల కోట్లతో బీసీ సబ్‌ప్లాన్ ఏర్పాటుచేయండి

ఆర్థిక మంత్రి ఈటెలకు కృష్ణయ్య వినతి

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః 2018-19 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ బడ్జెట్‌లో బీసీలకు రూ.5వేల కోట్ల నుంచి రూ.10వేల కోట్లకు పెంచాలని, అలాగే బీసీ సబ్‌ప్లాన్‌ను రూ.20వేల కోట్లతో ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్యే ర్యాగ కృష్ణయ్య, ఉపాధ్యక్షుడు గుజ్జకృష్ణ నాయకత్వంలో ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. సీఎం కేసీఆర్ ఇటీవల బీసీ డిక్లరేషన్ సందర్భంగా అంగీకరించిన డిమాండ్లను నెరవేర్చేందుకు బడ్జెట్‌లో కేటాయింపులు జరుపాలని కోరారు. గత ఏడాది రూ.5వేల కోట్లు బీసీల అభివృద్ధికి కేటాయించారని, దాన్ని రూ.10వేలకు పెంచాలన్నారు. అలాగే బీసీ సబ్‌ప్లాన్‌కు రూ.20వేల కోట్లు కేటాయించి, అన్ని ప్రభుత్వ పథకాలలో ముఖ్యంగా వ్యవసాయ సబ్సిడీ, హార్టికల్చర్, స్వయం ఉపాధి, గ్రామీణాభివృద్ధి, పంచాయితీరాజ్, నీటిపారుదల, డబుల్ బెడ్‌రూం తదితర సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలలో బీసీలకు జనాభా ప్రకారం 52శాతం లబ్ధిదారులను ఎంపిక చేయాలని, ఇదే నిష్పత్తిలో బడ్జెట్ కేటాయించాలని కోరారు. బీసీ కార్పొరేషన్‌కు ఏటా రూ.2వేల కోట్లు, ఎంబీసీకి రూ.2వేల కోట్లు కేటాయించాలన్నారు. బీసీ కులవృత్తుల ఫెడరేషన్లకు జనాభా నిష్పత్తిలో కేటాయింపులు నెరపాలని మంత్రి ఈటెలను కోరారు. బీసీలకోసం ప్రతి నియోజకవర్గంలో 4 రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయాలని, 100బీసీ డిగ్రీ, 100జూనియర్ రెసిడెన్షియల్ కాలేజీలు మంజూరు చేయాలన్నారు. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు మొత్తం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలని కోరారు. బీసీ హాస్టళ్ల నిర్మాణానికి రూ.20వేల కోట్లు కేటాయించాలని కోరారు.

పార్టీ నిర్మాణం దిశగా అడుగులేవీ

- జనసేన గర్జన శాశ్వతమా...లేక తాత్కాలికమేనా?
- 2014 ఎన్నికలకు ముందూ పవన్ కళ్యాణ్ పార్టీ ఏర్పాటు-ఆ తరువాత మౌనం
- ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మళ్లీ ఇప్పుడు గర్జన
- కానీ పార్టీ క్షేత్రస్థాయి క్యాడర్ నిర్మాణం ఏదీ
- పార్టీ నిర్మాణం జరిగితే గోడమీద గోపీలు కూడా రెఢీ?



(ఏపీ-పొలిటికల్‌బ్యూరో) : వచ్చే సాధారణ ఎన్నికల్లో రంగంలోకి దిగుతామని ప్రకటించిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇంతవరకు పార్టీ నిర్మాణం పూర్తిస్థాయిలో చేయకపోవడంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. అసలు జనసేనాధిపతి వచ్చే ఎన్నికల నాటికి పార్టీని పూర్తిస్థాయిలో ఎన్నికలకు సిద్ధంచేస్తారా లేక మరికొంత సమయమంటూ ఏదో ఒక పార్టీకి జై కొడతారా అన్నది ప్రస్తుతం ఆనోట ఈ నోట వినిపిస్తున్న మాటలు. ఈ ఊహాగానాలకు తెరదించడమన్నది పవన్ కళ్యాణ్ చేతుల్లోనే ఉందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. మరోవైపు జనసేన పార్టీ నిర్మాణంపై పూర్తిస్థాయి స్పష్టత వస్తే అటువైపు జంప్ అయ్యేందుకు గోడమీద పిల్లులు కూడా సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. తెరపైకి ఇప్పటికిప్పుడు ఈ గోడమీద పిల్లులు కనిపించకపోయినా పవన్ కళ్యాణ్ పూర్తి స్పష్టత ఇస్తే జంపింగ్‌లు అన్నీ పార్టీల నుంచి కూడా ఉండొచ్చుని అన్ని పార్టీలలోని సీనియర్ నేతలు వ్యాఖ్యనిస్తున్నారు. కాకపోతే సాధారణ ఎన్నికలు మరో ఏడాది ఉన్న తరుణంలో పార్టీని బలోపేతం చేసుకొంటూ పోవాల్సిన ఈ సమయంలో పవన్ కళ్యాణ్ పూర్తిస్థాయిలో కమిటీల ప్రకటన చేయకపోవడంపై రాజకీయ వర్గాల్లో పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పార్టీని పూర్తిస్థాయిలో పోటీకి దించకుండా ఎవరికో ఒకరికి జై కొట్టి ట్రైగర్‌గా నిల్చుతారా లేక కమిటీల నిర్మాణం చేపట్టి కొత్త రాజకీయాలకు శ్రీకారం చుడతారా అన్నది ఆసక్తిగా మారుతోందని అన్ని రాజకీయ పార్టీలు పేర్కొంటున్నాయి.

పవన్ రాజకీయ బాట ఎటూ? : ఉమ్మడి రాష్ట్రంలో 2009 ఎన్నికలకు ముందు పిఆర్‌పి ఏర్పాటైనప్పుడు జిల్లా కమిటీలు, వివిధ స్థాయిలో పార్టీ కమిటీలు ఏర్పాటుచేసుకొని ఎన్నికల గోదాలోకి దిగింది. పిఆర్‌పిని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయనంతవరకు ఎన్నికలకు ముందు ఈ పార్టీలో పవన్ కళ్యాణ్ కూడా కీలక పాత్ర పోషించారు. పిఆర్‌పి యువజన విభాగం అధ్యక్షుడిగా ఆయన వ్యవహరించారు. పార్టీ అంటే క్షేత్రస్థాయినుంచి క్యాడర్‌ను నిర్మాణం చేసుకొంటూ పోవడమన్న విషయం పవన్ కళ్యాణ్‌కు తెలుసన్న వాదన రాజకీయ వర్గాల్లో సాగుతున్న చర్చ. అయినా ఇంతవరకు పార్టీ క్షేత్రస్థాయిలో విస్తరింపజేసేందుకు ఆయన కనీసం ఎలాంటి కసరత్తు చేయకపోవడంపైనే రాజకీయ ఉద్దండులు కొన్ని సందేహాలు వ్యక్తంచేస్తున్నారు. వచ్చే సాధారణ ఎన్నికలలో జనసేన పార్టీని పూర్తిస్థాయిలో ఎన్నికల గోదాలోకి పవన్ కళ్యాణ్ దించుతారా లేక కొన్ని సీట్లతో సరిపుచ్చుకొని ఏదో ఒక పార్టీతో జతకడతారా అన్న అభిప్రాయాన్ని కూడా వారు వ్యక్తంచేస్తున్నారు. కొత్తగా రాజకీయ ప్రవేశం చేసిన పార్టీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గ ఇన్‌ఛార్జిలను నియమించుకొని తద్వారా అభ్యర్థుల ఎంపికకు దిగుతుందని కొందరు రాజకీయ ఉద్దండులు పేర్కొంటున్నారు. కానీ పవన్ కళ్యాణ్ కనీసం తన రాజకీయ అజెండా ఎలా ఉంటుంది, పాత నాయకత్వాన్ని తన పార్టీలోకి తీసుకొంటారా లేక పూర్తిగా నవ, యువ నాయకత్వాన్ని తీసుకొంటారా అన్న అంశాలపై ఇంకా స్పష్టత ఇవ్వని విషయం తెలిసిందే. సమసమాజం నిర్మించే దిశగా పూర్తి స్థాయిలో కొత్త నాయకత్వం తీసుకొని రాజకీయాలు మార్చే దిశగా అజెండాను జనసేన పార్టీ ప్రకటిస్తే ఆ పార్టీతో జతకట్టేందుకు వామపక్ష పార్టీలు సంసిద్ధంగా ఉన్నాయని సమాచారం. కానీ పవన్ కళ్యాణ్ వ్యవహార శైలీయే వామపక్షాలను సైతం కొంత సంశయానికి గురిచేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే టిడిపి రేపిన ఆపరేషన్ ఆకర్ష్‌తో ఆ పార్టీలోనూ అంతర్గతంగా గ్రూపు రాజకీయాలకు ఆజ్యం పోస్తున్నాయి. మరోవైపు టిడిపిలో పోలేక వైసీపీలో పూర్తిస్థాయిలో ఉండలేక ఉన్న నేతలు ఉన్నారన్న వాదన ఉంది. అదే సందర్భంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్నా రాజకీయ భవిష్యత్తుపై ధీమాలోని నేతలు ఉన్నారన్న చర్చ కూడా ఉంది. ఈ తరుణంలో జనసేన పార్టీ రాజకీయ భవిష్యత్‌పై పవన్ కళ్యాణ్ పూర్తిస్థాయి స్పష్టత ఇస్తే ఆ పార్టీలోకి జంప్ అయ్యేందుకు కూడా కొందరు గోడమీది గోపీలు కాసుకొని కూర్చున్నట్లు సమాచారం. తెరపైకి వారు రాకపోయినా పవన్ కళ్యాణ్ స్పష్టత ఇస్తే మాత్రం గోడమీది గోపీలు బయటకు వస్తారన్న వాదన కూడా ఉంది. అయితే పవన్ కళ్యాణ్ తనకు తాను వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారా అన్నది కూడా చర్చాంశనీయంగా మారింది. రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలపై ప్రజలకు నమ్మకం పోయినప్పుడు కొత్త రాజకీయా పార్టీని ఆహ్వానిస్తారని రాజకీయ ఉద్దండుల వాదన. అలాంటి పరిస్థితి 2009లో లేనందువల్లే నాడు అత్యధిక జనాద్దరణ ఉన్న చిరంజీవి పిఆర్‌పి పార్టీని స్థాపించినా ఎన్నికల్లో రాణించలేక చివరకు కాంగ్రెస్‌లో కలిశారని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం కూడా ఏపీలో బలమైన అధికార పక్షంగా టిడిపి ప్రతిపక్షాలలో బలమైన పక్షంగా వైసీపీ ఉందని వారు పేర్కొంటున్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొనే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆచితూచి అడుగులేస్తున్నారని, పార్టీ నిర్మాణం దిశగా అడుగులు వేయడంలేదన్న వాదన కూడా వినిపిస్తోంది. పార్టీ నిర్మాణం పూర్తిస్థాయిలో చేపడితే మాత్రం ఎన్నికల గోదాలో అన్ని చోట్ల దిగేలా సన్నాహాలు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ పరిస్థితుల్లోనే పవన్ కళ్యాణ్ ఆచితూచి అడుగులు వేస్తున్నారని కొందరు పేర్కొంటున్నారు.

మోడీ కాళ్లు పట్టుకున్నారా, లేదా : ముద్రగడ



కిర్లంపూడి, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఓటుకు నోటు కేసు నుంచి బయటపడటానికే ప్రత్యేక హోదాను అమ్మేశారని కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం ఆరోపించారు. మంగళవారం చంద్రబాబును పలు అంశాలపై ప్రశ్నిస్తూ బహిరంగ లేఖ రాశారు. ఓటుకు నోటు కేసులో భయపడే హైదరాబాద్ నుంచి విజయవాడకి పారిపోయి వచ్చారు, హోదా అమ్మేస్తాను అరెస్టు నుంచి కాపాడాలని ప్రధాని నరేంద్ర మోదీ కాళ్లు పట్టుకున్న విషయం నిజం కాదా అని ప్రశ్నించారు. పోలవరం, అమరావతి ఖర్చులు చెప్పలేకే ప్రత్యేక హోదా పేరుతో రోడ్డెక్కితే ప్రజలు గుర్తించలేరనుకోవడం చంద్రబాబు మూర్ఖత్వమే అవుతుందని ముద్రగడ అభిప్రాయపడ్డారు. ప్రత్యేక హోదాపై చంద్రబాబు మొసలి కన్నీరు కారుస్తున్నారు తప్పా సాధించాలనే తాపత్రయం లేదని మండిపడ్డారు. ఈ నాలుగు సంవత్సరాల పాలనలో ఎప్పుడైనా నిజం మాట్లాడారా, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఎన్ని నెరవేర్చారని ఆయన ప్రశ్నించారు. మీపైగాని, ప్రభుత్వంపై గాని ప్రశ్నిస్తే దాడి చేయించడం, అక్రమ కేసులు పెట్టించడం సిగ్గు అనిపించటం లేదా అని లేఖలో నిలదీశారు.

ఏపీపై ఎందుకీ చిన్నచూపు : కేంద్రంపై మండిపడ్డ కేవీపీ



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ అంటే ఎప్పుడూ చిన్నచూపేనని, ఆంధ్ర ప్రజల సమస్యలను నెరవేర్చడంలో కేంద్రానికి ఎలాంటి చిత్తశుద్ధి లేదని కాంగ్రెస్ ఎంపీ సీనియర్ నేత కేవీపీ రామచంద్రరావు విమర్శించారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు వారాలుగా పోలవరంపై తాను అడిగిన నాలుగు ప్రశ్నలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సమాధానాలను చూస్తే ఎవరికైనా రక్తం మరిగిపోతుందన్నారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన మొత్తం ఖర్చు భరిస్తానని చెప్పి పీపీఏ ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వం ఇంతలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వంచించడానికి నడుముకట్టుకుందని వ్యాఖ్యానించారు. పీపీఏ కాదని అర్ధరాత్రి ప్రాజెక్టు నిర్వహణ అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయిం చుకున్నారని ఆరోపించారు. పోలవరం ఏపీ ప్రజల ప్రయోజనాల కోసమా కాంట్రాక్టర్ల కోసమా అని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. స్వప్రయోజనాల కోసం, సొంత లాభం కోసం కేంద్రం సహకరించదని చంద్రబాబు గ్రహించిన తర్వాతే క్యాబినెట్ నుంచి బయటకు వచ్చారని ఆయన విమర్శించారు. దుగ్గిరాజ పట్నం పోర్టుకు సంబంధించి ఊసే లేదని, కేంద్ర హోంశాఖ నిస్సంకోచంగా, నిర్లక్ష్యంగా, ఏపీకి రైల్వే జోన్ లేదని చెప్పటం హాస్యాస్పదమన్నారు. ఏపీ రాష్ట్రానికి న్యాయం జరిగేంత వరకు అవిశ్రాంతంగా పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

ఆ ఎమ్మెల్యేలకు నోటీసులు స్వాగతనీయం : బొత్స



విజయవాడ, మేజర్‌న్యూస్ : రాజకీయ లబ్ధి కోసం మంఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించారని వైసీపీ సీనియర్‌నేత బొత్స సత్యనారాయణ విమర్శించారు. పార్టీ మారిన 22 మంది ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు ఇవ్వడం స్వాగతిస్తున్నాం అని ఆయన పేర్కొన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఇది టీడీపీకి చెంపపెట్టు లాంటిదని, కోర్టు తీర్పు రాక ముందే వారితో రాజీనామా చేయించి రాజకీయ విలువలు కాపాడాలని చంద్రబాబుకు సూచించారు. ప్రత్యేక హోదాకై ప్రవేశపెట్టే అవిశ్వాస తీర్మానానికి టీడీపీకి చిత్తశుద్ధి ఉంటే వైసీపీకి మద్దతు ఇవ్వాలని హితవు పలికారు. అవిశ్వాసానికి అన్ని పార్టీల మద్దతు కూడగడతామని బొత్స పేర్కొన్నారు. రాజు తప్పు చేస్తే బంటును శిక్షించినట్టు గుంటూరులో జరిగిన సంఘటనకు సంబంధిత మంత్రిని తొలగించకుండా కింది స్థాయి ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం సమంజసం కాదని బొత్స అభిప్రాయపడ్డారు.

ప్రజాక్షేత్రంలో ఎండగడతాం

- టీఆర్ఎస్ సర్కార్‌ను గద్దెదించుతాం
- సీఎం కేసీఆర్ ఆడుతున్న డ్రామా
- స్వామిగౌడ్‌కు దెబ్బతగలలేదు
- దమ్ముంటే వీడియోలు బయటపెట్టాలి
- ప్రభుత్వాన్ని ఎండగడతామనే భయంతోనే సస్పెన్షన్
- ప్రభుత్వ తీరుపై ఉత్తమ్ ఫైర్
- రాష్ట్ర చరిత్రలో బ్లాక్ డే : జానారెడ్డి



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: అసెంబ్లీలో ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తోందని టీపీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. గతంలో హరీశ్‌రావు వ్యవహరించిన తీరు మరిచిపోయారా? అని నిలదీశారు. సభలో నిన్నటి ఘటన పెద్ద డ్రామా అని విమర్శించారు. కేసీఆర్ కనుసన్నల్లో నాటకాలాడుతున్నారని ప్రధాన ప్రతిపక్షాన్ని అసెంబ్లీ నుంచి గెంటేశారని ఆరోపించారు. మండలి చైర్మన్ స్వామిగౌడ్ కంటికి దెబ్బతగులకున్నా తగిలినట్లు నాటకం ఆడుతూ ప్రధాన ప్రతిపక్షాన్ని అసెంబ్లీ నుంచి గెంటివేశారని కాంగ్రెస్ ఎమ్మెల్యే, పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిప్పులు చెరిగారు. మంగళవారంనాడు కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యేలతో అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ అసెంబ్లీలో మండలి చైర్మన్ స్వామిగౌడ్‌పై కాంగ్రెస్ సభ్యులు దాడి చేశారని జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రతిపక్షాన్ని కావాలనే అసెంబ్లీ నుంచి గెంటేశారని ఆరోపించారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగంలో రైతుల ఆత్మహత్యలు, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులు తదితరాలు లేకపోవడంతో తాము నిరసన వ్యక్తం చేశామన్నారు. తాము పోడియం వద్దకు వెళ్లకుండా వందమంది మార్షల్ అడ్డుకున్నారన్నారు. కాగితాలు చింపి విసిరివేశామన్నారు.వాస్తవం ఇలా ఉంటే మండలి ఛైర్మన్ కంటికి గాయమైందన్న అపవాదును తమపై రుద్దేప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. గవర్నర్ కుడివైపున కూర్చున్న స్వామిగౌడ్‌కు దెబ్బ తగిలే ఆస్కారమే లేదన్నారు. గవర్నర్ ప్రసంగం చేస్తున్నప్పుడుకానీ...గవర్నర్‌కు వీడ్కోలు చెప్పేటప్పుడు స్వామిగౌడ్ కంటికి ఎలాంటి గాయం కనిపించలేదన్నారు. సీఎం చెప్పడంతోనే ఆసుపత్రికి వచ్చానని స్వామిగౌడ్ చెప్పిన విషయాన్ని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గుర్తుచేశారు. ప్రధాన ప్రతిపక్ష సభ్యులను ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా సస్పెన్షన్, అనర్హత వేటు వేయడాన్ని తాము ప్రజా క్షేత్రంలో ఎండగడతామన్నారు. శాసనసభలో స్పీకర్ కనీసం తమ వాదన వినకుండానే సస్పెన్షన్ వేటు వేయడం దారుణమన్నారు. గతంలో హరీశ్‌రావు శాసనసభలో ప్రవర్తించిన తీరు కేసీఆర్ మరిచిపోయారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యేల అనర్హతపై నాలుగేళ్లుగా నిర్ణయం తీసుకోని స్పీకర్ తమపై మాత్రం నిమిషాల్లోనే నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. ప్రజలు ఎన్నుకున్న తమను శాసనసభ నుంచి మార్షల్స్ తో బయటకు గెంటేయడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటన్నారు. పార్లమెంట్‌లో టీఆర్ఎస్ ఎంపీలు, సీఎం కూతురు ప్లకార్డులు స్పీకర్‌కు అడ్డం పెడుతున్నారని అక్కడ వాళ్లు చేస్తే నేరం కానిది...తాము చేస్తే నేరమా? అని ఉత్తమ్ ప్రశ్నించారు. గవర్నర్ ప్రసంగ సమయంలో స్పీకర్‌కు సభపై ఎలాంటి హక్కు ఉండదన్నారు. న్యాయపరంగా తాము ముందుకు వెళ్తామని, టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించేవరకు నిద్రపోమని ఉత్తమ్ తీవ్రస్వరంతో హెచ్చరించారు. న్యాయస్థానానికి వెళ్లి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయంపై విజయం సాధిస్తామని ఉత్తమ్ ధీమా వ్యక్తం చేశారు.

రాష్ట్ర చరిత్రలో బ్లాక్ డే : జానారెడ్డి : నిన్నటి ఘటనలో ఏ సంబంధం లేని తనపైనా స్పీకర్ వేటు వేయడం షాక్ గురిచేసిందని కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత జానారెడ్డి అన్నారు. తెలంగాణ సర్కారు తీరు రాజ్యాంగం, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉందని ఆక్షేపించారు. నిరసన వ్యక్తం చేసే హక్కుకూడా సభ్యులకు లేదా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం తీరుపట్ల ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. నిజంగా ఈ రోజు రాష్ట్రానికి బ్లాక్‌డే అని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కేయాలని చూస్తోందన్నారు. స్పీకర్ తమ వివరణ వినకుండానే నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. బడ్జెట్‌లో లోపాలను ఎత్తి చూపుతామన్న ఆందోళనతోనే ముందుగానే తమను సభ నుంచి గెంటేశారని ఆరోపించారు. చర్చ లేకుండానే బడ్జెట్‌ను ఆమోదింపజేసుకోవాలని ప్రభుత్వం యోచిస్తోందని విమర్శించారు. పార్లమెంటులో టీఆర్ఎస్ ఎంపీలు వారం రోజులుగా ఆందోళన చేస్తూ స్పీకర్ పోడియాన్ని చుట్టుముడుతున్నా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని.. తమపై మాత్రం చిన్న ఘటనను ఆసరాగా తీసుకుని వేటు వేయడం సరైన చర్య కాదన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా నేడు మండల కేంద్రాల్లో నిరసనలు, ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించినట్లు జానారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు డీకె అరుణ, గీతారెడ్డి, చిన్నారెడ్డి, భట్టివిక్రమార్క, వంశీచందర్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీలు షబ్బీర్‌అలీ, ఆకుల లలిత, దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సభ్యుల సస్పెన్షన్‌పై భగ్గుమన్న యూత్ కాంగ్రెస్ శ్రేణులు

- సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం
- సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్
- సభ్యత్వ రద్దు వెనక్కి తీసుకోవాలి
- యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్‌కుమార్‌యాదవ్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ సభ్యులను బడ్జెట్ సమావేశాల నుంచి పూర్తిగా సస్పెన్షన్ చేయడం, మరో ఇద్దరు సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేయడంతో యువజన కాంగ్రెస్ శ్రేణులు భగ్గుమన్నాయి. గాంధీభవన్ ఎదుట ఒక్కసారిగా రోడ్డుపైకి వందలాది మంది కార్యకర్తలు చేరుకుని ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా పోలీసులు వార్ని అదుపులోకి తీసుకుని, స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. సభలో నిరసన తెలిపే హక్కు శాసనసభ్యులకు ఉంటుందన్నారు. దానికే ఇద్దరు కాంగ్రెస్ సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేసి, మరో 11 మందిని సమావేశాల నుంచి సస్పెండ్ చేయడం ఏమిటనీ ప్రశ్నించారు. ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని అనిల్‌కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

కోమటిరెడ్డి, సంపత్‌లను అరెస్టు చేయాలి

ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: మండలి చైర్మన్ స్వామిగౌడ్‌పై దాడికి పాల్పడ్డ కాంగ్రెస్ శాసనసభ్యులు కోమటిరెడ్డి, సంపత్‌కుమార్‌లను అరెస్ట్ చేయాలని ప్రభుత్వ విప్ పల్లా, ఎమ్మెల్సీ రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగ సమయంలో సోమవారం శాసనసభలో జరిగిన సంఘటన పథకం ప్రకారమే జరిగిందని అన్నారు. సీఎల్పీనేత జానారెడ్డి, టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి సమక్షంలోనే ఈ పథకానికి అంకురార్పణ జరిగిందని ఆయన ఆరోపించారు. అయితే అది స్వామిగౌడ్‌పై జరిగే దాడి కాదని, గవర్నర్ లక్ష్యంగానే ఈదాడి చేశారని ఆయన ఆరోపించారు. గవర్నర్‌ను గురి చూసి కొట్టే బాధ్యతను కోమటిరెడ్డి, సంపత్‌కు అప్పజెప్పారని అన్నారు.

సంపాదకీయం

editpage@suryaa.com

“రాష్ట్రంలో గత 15 నెలలలో చోటు చేసుకున్న పరిణామాలను ఒక సారి పునరాలోకనం చేసుకుంటే... 2016 డిసెంబర్ 5న జయలలిత మరణించిన అనంతరం శశికళ ఎఐఎడిఎంకె ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. దినకరన్‌ను ఆమె ఉప ప్రధాన కార్యదర్శిగా నియమించారు. అయితే మాజీ ముఖ్యమంత్రి, ఎఐఎడిఎంకె నేత ఒ పన్నీర్‌సెల్వం తిరుగుబాటు జెండా లేవనెత్తడంతో పార్టీ చీలిపోయింది. ఎఐఎడిఎంకెలోని పన్నీర్‌సెల్వం, పళనిస్వామి వర్గాలు విలీనమైన అనంతరం శశికళ, దినకరన్ ద్వయాన్ని పార్టీ నుంచి బహిష్కరించారు. జయలలిత మరణం దృష్ట్యా ఖాళీ అయినర ఆర్‌కె నగర్ శాసనసభ స్థానానికి గత డిసెంబర్ 21న నిర్వహించిన ఉప ఎన్నికను జయ వారసత్వంపైన, ఎఐఎడిఎంకె భవిష్యత్తుపైన పోరాటంగా భావించారు. భారీ స్థాయిలో వోటర్లకు ముడుపులు చెల్లించారనే అరోపణల నడుమ దినకరన్ ఆ పోరులో నెగ్గారు. కాగా, ఆర్‌కె నగర్‌లో పరాజయం అధికార ఎఐఎడి ఎంకె కు అనర్థదాయకంగా మారింది. తమిళనాడు రాజకీయాలలో ఎఐఎ డిఎంకెను వెనుకకు నెట్టే ప్రక్రియ మొదలైంది. నాలుగు దశాబ్దాలకు పైగా రాష్ట్ర రాజకీయాలను శాసించిన ఎఐఎడిఎంకె- డిఎంకె పార్టీల ప్రభావం క్రమంగా అంతరిస్తుండడంతో జయ లేని లోటును భర్తీ చేయడానికి ఇదే తరుణ మని అనేక మంది భావించసాగారు.

తమిళనాడు ముఖ్యమంత్రి, పురట్చి తలైవి జయలలిత మరణం తరువాత తమిళనాడు రాజకీయాలు చాలా చిత్రాతి చిత్రమైన మలుపు తిరుగుతున్నాయి. రాష్ట్రంలో ఒక రకమైన రాజకీయ శూన్యత ఏర్పడిందన్నది వాస్తవం. ఆ శూన్యతను భర్తీ చేయడానికి అన్నట్లుగా మరొక రాజకీయ పార్టీ ఆవిర్భావానికి రంగం సిద్ధం అయింది. ఇప్పటికే ఉన్న పార్టీలకు తోడుగా ప్రముఖ సినీ నటుడు కమల్ హాసన్ ఫిబ్రవరి 21న ‘మక్కళ్ నీది మయ్యమ్’ పార్టీని ఏర్పాటు చేయగా మరొక ప్రముఖ నటుడు రజనీ కాంత్ కూడా పార్టీ స్థాపన సన్నాహాలలో ఉన్నారు. జయలలిత మరణానంతరం ఎఐఎడిఎంకె చీలిపోగా ఒక వర్గానికి సారథ్యం వహించిన ఆమె అనుంగు నెచ్చెలి వికె శశికళ అక్రమ ఆస్తుల కేసులో కోర్టు తీర్పు పర్యవసానంగా బెంగళూరు పరప్పణ అగ్రహార జైలులో ఖైదీగా జీవితం గడుపుతున్నారు. శశికళ తరపున చీలిక వర్గానికి నాయకత్వం వహించిన ఆమె సోదరి కుమారుడు టిటివి దినకరన్ తాజాగా ప్రత్యేక పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఎఐఎడిఎంకె ఎన్నికల చిహ్నంపై వివాదంలో కేంద్ర ఎన్నికల కమిషన్ తమిళనాడు ముఖ్యమంత్రి ఎడప్పాడి కె పళనిస్వామి సారథ్యంలోని పార్టీ వర్గానికి అనుకూలంగా తీర్పు వెలువరించడంతో దినకరన్‌కు చుక్కెదురైంది. జయలలిత ప్రాతినిధ్యం వహించిన చెన్నై ఆర్‌కె నగర్ శాసనసభ స్థానానికి నిర్వహించిన ఉప ఎన్నికలో దినకరన్ విజయం సాధించినప్పటికీ సంతృప్తి చెందలేదు. తనకు వ్యతిరేకంగా చేతులు కలిపిన పళనిస్వామి, ఉప ముఖ్యమంత్రి ఒ పన్నీర్‌సెల్వంలపై ఆగ్రహంతో ఊగిపోతున్న దినకరన్ వారికి బుద్ధి చెప్పాలనే ఉద్దేశంతో విడిగా పార్టీని ఏర్పాటు చేయాలని సంకల్పించారు. తమిళనాడు సుప్రసిద్ధ ఆలయ క్షేత్రం, రాష్ట్రానికి సాంస్కృతిక, రాజకీయ రాజధానిగా అనేక మంది పరిగణిస్తున్న మదురై నగరాన్ని దినకరన్ అందుకు వేదికగా నిర్ణయించారు. గురువారం ఉదయం 9 గంటలకు ఆ నగరంలో ఆయన తన కొత్త పార్టీ పేరును, గుర్తును ప్రకటించనున్నారు. ఎఐఎడిఎంకె పార్టీ మాజీ ఉప ప్రధాన కార్యదర్శి అయిన దినకరన్ ‘నమ్మకద్రోహుల సంకెళ్లలో నుంచి ఎఐఎడిఎంకెను విముక్తం చేయడమే’ తన పార్టీ లక్ష్యమని ఒక ప్రకటనలో తెలియజేశారు. కమల్ హాసన్ మాదిరిగా దినకరన్ కూడా తన రాజకీయ పార్టీ స్థాపనకు మదురై నగరాన్ని ఎంచుకోవడం విశేషం.

కమలంతో కటీఫ్ దిశగా దేశం?

రాష్ట్రంలో గత 15 నెలలలో చోటు చేసుకున్న పరిణామాలను ఒక సారి పునరాలోకనం చేసుకుంటే... 2016 డిసెంబర్ 5న జయలలిత మరణించిన అనంతరం శశికళ ఎఐఎడిఎంకె ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. దినకరన్‌ను ఆమె ఉప ప్రధాన కార్యదర్శిగా నియమించారు. అయితే మాజీ ముఖ్యమంత్రి, ఎఐఎడిఎంకె నేత ఒ పన్నీర్‌సెల్వం తిరుగుబాటు జెండా లేవనెత్తడంతో పార్టీ చీలిపోయింది. ఎఐఎడిఎంకెలోని పన్నీర్‌సెల్వం, పళనిస్వామి వర్గాలు విలీనమైన అనంతరం శశికళ, దినకరన్ ద్వయాన్ని పార్టీ నుంచి బహిష్కరించారు. జయలలిత మరణం దృష్ట్యా ఖాళీ అయినర ఆర్‌కె నగర్ శాసనసభ స్థానానికి గత డిసెంబర్ 21న నిర్వహించిన ఉప ఎన్నికను జయ వారసత్వంపైన, ఎఐఎడిఎంకె భవిష్యత్తుపైన పోరాటంగా భావించారు. భారీ స్థాయిలో వోటర్లకు ముడుపులు చెల్లించారనే అరోపణల నడుమ దినకరన్ ఆ పోరులో నెగ్గారు. కాగా, ఆర్‌కె నగర్‌లో పరాజయం అధికార ఎఐఎడి ఎంకె కు అనర్థదాయకంగా మారింది. తమిళనాడు రాజకీయాలలో ఎఐఎ డిఎంకెను వెనుకకు నెట్టే ప్రక్రియ మొదలైంది. నాలుగు దశాబ్దాలకు పైగా రాష్ట్ర రాజకీయాలను శాసించిన ఎఐఎడిఎంకె- డిఎంకె పార్టీల ప్రభావం క్రమంగా అంతరిస్తుండడంతో జయ లేని లోటును భర్తీ చేయడానికి ఇదే తరుణ మని అనేక మంది భావించసాగారు. అప్పుడప్పుడు ఏవో రాజకీయ వ్యాఖ్యలు చేస్తుండడమే తప్ప రాజకీయాలపై అంతగా ఆసక్తి చూపని సినీ దిగ్గజాలు రజనీ కాంత్, కమల్ హాసన్ తాము రాజ కీయ అరంగేట్రం చేయనున్నట్లు ప్రకటించారు. అశేష సంఖ్యలో అభి మానులు ఉన్న ఆ ఇద్దరిలో కమల్ హాసన్ ముందుగా కొత్త పార్టీని ఏర్పాటు చేసి క్రమంగా ప్రజాదరణను పెంచుకొనే ప్రయత్నంలో ఉన్నారు. తాను ఆయుధాన్ని మాత్ర మేనని, సమస్యలపై తనను ప్రజలు తమకు నచ్చిన తీరుగా వాడుకోవచ్చని కమల్ హాసన్ తన పార్టీ స్థాపన సభలో చెప్పారు. పూర్తి స్థాయి రాజ కీయాల్లోకి వచ్చిన నటుడు కమల్ హాసన్ తన సమకాలికుడు, రాజకీయాల్లోకి వచ్చే ప్రయత్నాలు చేస్తున్న రజనీకాంత్‌పై ఒక సందర్భంలో కీలక వ్యాఖ్యలు చేశారు. చాలా విషయాల్లో రజనీకాంత్ మౌనంగానే ఉంటున్నారని, ఆయన ఎందుకు స్పందించడం లేదో తెలియడం లేదని కమల్ అన్నారు. కావేరీ వివాదం సహా ఎన్నో అంశాల్లో తన అభి ప్రాయం ఏమిటన్నది ఆయన చెప్పడం లేదని కమల్ ఆరోపించారు. కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల మధ్య నదీ జలాల వివాదం వచ్చినప్పుడు కూడా రజనీ నిరసనల్లో పాల్గొనలేదని ఆయన చెప్పారు. కావేరీ మేనేజ్‌మెంట్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేసిన ఆయన రజనీ తన అభిప్రాయాన్ని వెల్లడించాలని కోరారు. తమిళులకు అనుకూలంగా వ్యవహరించవలసిన విషయాల్లో రజనీ ఎందుకు మౌనంగా ఉంటున్నారని కమల్ ప్రశ్నించారు. కాగా, రజనీ కాంత్ తన రాజకీయ రంగ ప్రవేశాన్ని ప్రస్తుతం వాయిదా వేసుకున్నారు. ఆయన ప్రతి ఏడాది వలే ఆధ్యాత్మిక యాత్రగా హిమాలయాలకు వెళ్లారు. ఆ విషయం ఆలా ఉంచితే కమల్ హాస న్, రజనీ కాంత్‌లకు ప్రముఖ పోటీదారుగా దినకరన్ రూపుదిద్దుకోనున్నారు. ఆయనకు పక్కా రాజకీయ యంత్రాంగం ఉండడం, ద్రవిడ రాజకీయాల ఆనుపానులు కరతలామలకం కావడం అందుకు కారణం. అంతే కాదు. దినకరన్‌కు కనీసం 22 మంది శాసనసభ్యుల మద్దతు ఉందని తెలుస్తోంది. తమిళనాడు శాసనసభ స్పీకర్ అనర్హులుగా ప్రకటించిన 18 మంది శాసనసభ్యులు కూడా వారిలో ఉన్నారు. ఆర్‌కె నగర్‌లో తాను సాధించిన విజయాన్ని తమిళనాడులోని ఇతర నియోజకవర్గాలలో దినకరన్ పునరావృతం చేయగలరా అన్నది వేచి చూడవలసి ఉంటుంది. ఆయన ఆ పనిలో విజయం సాధించిన పక్షంలో రాష్ట్రంలో ఒక బలమైన శక్తిగా ఆయన ఆవిర్భవించగలరు. అది ఎఐఎడిఎంకె పార్టీకి అశుభ వార్త అవుతుంది.

లౌకికభావజాలం పెంచేలా ‘తృతీయం’



సయ్యద్ నిసార్ అహ్మద్
సూర్య – పొలిటికల్ బ్యూరో – 780 101 9343

- బీజేపీ, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయం అయ్యేనా?
- థర్డ్ ఫ్రంట్‌లో భాగస్వామ్య పక్షాల బలమేమిటి?
- మైనారిటీ వర్గాలపై ఉదాసీనతే ఈ పరిస్థితికి కారణం
- తదుపరి ఎన్నికలలో ఓట్ల చీలికతో బిజెపికే లాభం
- ఓట్లే తృతీయ ఫ్రంటు లక్ష్యమైతే ఉనికి కష్టమే ?



జాతీయ స్థాయిలో థర్డ్ ఫ్రంట్ ఏర్పాటుకు కేసీఆర్ చర్యలు తీసుకొంటున్నారు అన్న వార్త బయట కు వచ్చిందో లేదో అప్పుడు అది జాతీయ స్థాయిలో పెద్ద అంశంగా ప్రచారం సాగుతోంది. దీనికి జాతీయ మీడియా కూడా అంతే ప్రాధాన్యత కల్పిస్తోంది. ఈ థర్డ్ ఫ్రంట్ సాధ్యం కాదు అంటూ కాంగ్రెస్, బీజేపీలు సహా పలువురు విమర్శలు కూడా గుప్పిస్తున్నారు. ఇది సాధ్యంకాదు అని చెప్పడానికి ఆ విమర్శకుల వద్ద గత అనుభవాల ఉదాహరణలు కూడా ఉన్నాయి. అది నిజమే. కానీ సంకల్పం బలమైంది అయితే సాధ్యం కానిది ఏదీ ఉండదు అన్నదే మనకు తెలుసు, కానీ మన సంకల్పంలోని విధానపరమైన ఆలోచన కూడా బలమైంది అయితే ప్రస్తుత పరిస్థితుల్లో థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు సాధ్యంకానిది కాదు. ఆ బలమైన ఆలోచన విధానం లౌకికత్వం ప్రాతిపాదికన అయితే థర్డ్ ఫ్రంట్ ఏర్పాటుకే కాదు వాటి భవిష్యత్తుకు తిరుగు ఉండదు. బీజేపీ, కాంగ్రెస్‌యేతర కూటమీలకు వ్యతిరేకంగా ఈ థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు సాగుతోంది అన్న ప్రచారం కూడా ఊపందుకొంటోంది. ఇంతవరకు బాగున్నా థర్డ్‌ఫ్రంట్ ఎవరికి ప్రత్యామ్నాయంగా ఏర్పడుతోంది అన్నది పరిశీలిస్తే కాంగ్రెస్, బీజేపీలకు అన్నది స్పష్టమైన అర్థం. ఈ రెండు పార్టీలకు భిన్నంగా థర్డ్ ఫ్రంట్‌ను ఈ దేశ ప్రజలు స్వాగతించాలంటే ఈ ఫ్రంట్ ఏర్పాటు కేవలం బీజేపీ, కాంగ్రెస్‌ను ఓడించడం, అధికారంలోకి రావడమే లక్ష్యంగా కొనసాగితే మాత్రం వీటి మనుగడ ఎక్కువ కాలం కొనసాగడం కష్టమే. కారణం లేకపోలేదు. గతంలోనూ థర్డ్ ఫ్రంట్‌కు ఏర్పాటు సాగాయి కానీ ఆ ప్రయత్నాలు అంతగా ఫలించలేదు. అంటే థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు అసలు అసాధ్యం కాదని, బీజేపీ, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయ కూటమి సాధ్యంకాదని ఇక్కడ చెప్పడం ఉద్దేశం కాదు. ఎందుకంటే ఈ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయంగా ఏ ఫ్రంట్ గానీ ఏ కూటమి గానీ తెరపైకి వచ్చినా దానికి ఓ విధానపరమైన ప్రాతిపాదిక ఉండాలి. అలావుంటే ఈ దేశ ప్రజలు కూడా ఆఫ్రంట్‌ను గానీ కూటమీని గానీ ఆహ్వానించే పరిస్థితి ఉంది. కేవలం ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌లను ఓడించడం, తాము గెలవడం, ఓట్లు సాధించడం కోసమే అయితే ఈ థర్డ్ ఫ్రంట్ కావచ్చు ఇంకో ప్రత్యామ్నాయ కూటమి కావచ్చు దానికి సుదీర్ఘ ఆయూషు ఉండదు. ఈ థర్డ్ కూటమి ఏ పంథాను, ఓ ఆలోచన విధానాన్ని అనుసరిస్తే విజయవంతమవుతుందో చెప్పడానికి లౌకికవాదం అన్న పునాది ఒక్కటి బలంగా ఉంది. ఈ లౌకికవాదాన్ని ఈ దేశంలోని పౌరులందరూ ప్రస్తుత పరిస్థితుల్లో గట్టిగా సమర్థించేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ వాదంను వణికిపుచ్చుకొని క్షేత్రస్థాయి జనంలోకి వెళ్లి ఈ లౌకికభావం జాలం పెంపొందించడమే కాకుండా ఈ వాదం ఎక్కడైనా ప్రమాదం లో పడితే అక్కడికి ఈ థర్డ్ ఫ్రంట్ భాగస్వామ్య పక్షాలన్నీ అక్కడికి వెళ్లి వాటిని పరిరక్షించాల్సిన ఆవశ్యత ఉంది.

ప్రజాస్వామ్య, లౌకికపునాదులపై ఏర్పడ్డ మన భారతదేశంలో రెండు ఏంపీ సీట్ల నుంచి బీజేపీ నేడు సొంతంగా కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుచేసేలా ఎదిగేందుకు పరోక్షంగా దోహదపడింది మాత్రం కాంగ్రెస్ పార్టీయే. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం లౌకికవాదం పరిరక్షణ, ప్రజాస్వామ్యబద్ధ పాలన పట్ల అనుసరించిన ఉదాసీన వైఖరి వల్లే నేడు బీజేపీ దేశంలో ఎదిగేందుకు కారణమైంది. లౌకికవాద పరిరక్షణ ముసుగు వేసుకొన్న కాంగ్రెస్ పార్టీ ఆ బాధ్యతను సరైన రీతిలో నిర్వర్తించకపోయినందువల్లే తమ అనుబంధ సంస్థల ద్వారా మత బీజాలు నాటడంలో బీజేపీ సఫలీకృతమై ఆపైనే అధికారంలోకి వచ్చేందుకు కమలం పార్టీకి దోహదపడింది. కేంద్రంలో కాంగ్రెస్ సర్కార్ ఉన్నప్పుడు ముజఫర్‌నగర్ అల్లర్లు జరిగాయి. ఒడిషాలో అల్లర్లు జరిగాయి, ఇలా దేశంలో కాంగ్రెస్ హయాంలో చాలా అల్లర్లు జరిగాయి. అల్లర్లన్నింటిలోనూ సమిధులు అయింది మాత్రం ముస్లింలే. ఇక్కడ లౌకిక పరిరక్షణ సరైన రీతిలో చేయకుండా కాంగ్రెస్ పార్టీ ఓటుబ్యాంకు దృష్టితో వ్యవహరించడంవల్ల పరమత అసహన బీజాలు పడేందుకు దోహదపడ్డాయి. కాంగ్రెస్ పార్టీ కేవలం ఓటు బ్యాంకు కోసం మాత్రమే లౌకికపరిరక్షణ ముసుగు ధరించిందని చెప్పాలి. ఎందుకంటే తన పాలనకాలంలో జరిగిన అల్లర్లను ఓ సారి పరిశీలిస్తే ఆ వాస్తవం తేటతేలమవుతోంది. కొందరు మతోన్మాదుల చర్యలను నియంత్రించే క్రమంలో ప్రజలను ఆ దిశగా చైతన్యం చేసి తాను చేపట్టే ఏ చర్య ఏ మతానికి వ్యతిరేకం కాదు కేవలం లౌకికపరిరక్షణకే అన్నది ప్రభుత్వం చాటిచెప్పాలి. కానీ కాంగ్రెస్ పార్టీ తన పాలనలో అలాంటి చర్యలకు పాల్పడలేదు. మతోన్మాదులను అణచడం అంటే ఓ మెజార్టీ వర్గం మతస్థులకు దూరమవుతామేమో అన్న ఓటు బ్యాంకు దృష్టి వల్ల కాంగ్రెస్ పార్టీ తన పాలనకాలంలో మతోన్మాద శక్తులను ఉదాసీనంగా తీసుకొంది. దాని ఫలితమే నేడు బీజేపీ ఈ దేశంలో రెండు సీట్ల నుంచి సొంతంగా ఈ దేశాన్ని పాలించే స్థాయికి ఎదగడానికి కారణమైంది. ఏడాది కిందట సోషల్ మీడియాలో ఓ వీడియో హల్‌చల్‌చేసింది. రాజస్థాన్‌లోని ఓ ప్రాంతంలో ముస్లిం వ్యాపార సముదాయాలు, నివాస ప్రాంతాలపై కాషాయికరణ శక్తులు దాడులు చేసేందుకు వస్తే అక్కడ స్థానికంగా ఉన్న సిక్కు, దళిత, ఆదివాసీ, ఇతర హిందూవర్గాలు అడ్డుకొని మతోన్మాద శక్తులను అడ్డుకొన్నాయి. తమ సోదర ముస్లింలను కాపాడుకోవడమే కాకుండా కాషాయికరణ శక్తులను తరిమితరిమికొట్టి లౌకికవాదాన్ని కాపాడాయి. దీనిని బట్టే లౌకికవాదం నేటికీ మన భారతీయుల్లో మెండుగా ఉంది. అందులో ఎలాంటి సందేహం అక్కర్లేదు. కానీ ఓటు బ్యాంకు దృష్టితో కాంగ్రెస్ పార్టీ మతోన్మాదుల పట్ల ఉదాసీనంగా వ్యవహరించడంవల్లే నేడు ఈ దేశంలో సోదరులుగా మెలుగుతున్న హిందూ, ముస్లిం, సిక్కు, క్రైస్తవ సోదరులపై మతంపేరుతో దాడులు జరిగి, ఈ దేశ ఐక్యతను, లౌకికవాదానికి సవాల్ విసిరే పరిస్థితులు ఏర్పడ్డాయి.

ముస్లిం, దళిత, ఇతర వర్గాలలోనే కాదు లౌకికవాదులు అని చెప్పుకొనే పార్టీలలోనూ బీజేపీ గురించి ఓ వింత చర్చ సాగుతుంది. బీజేపీ అధికారంలోకి వస్తే చాలు మత ఘర్షణలు పెరుగుతాయి అని. ఇది కొంత వాస్తవం కావచ్చు. బీజేపీ గురించి మనం చేసే విశ్లేషణలో కొంత అవగాహన లోపం కూడా ఉంది. ఎందుకంటే బీజేపీ అధికారంలోకి వచ్చి మత బీజాలు నాటడంలేదు. ముందు మత అజెండా పారించి, బాగా అమలుచేసి ఆ లబ్ధితోనే అధికారంలోకి వస్తోంది. ఆ తరువాత ఆ మత బీజాలు బలపడేందుకు మాత్రమే బీజేపీ అధికారంలోకి వచ్చాక చర్యలు తీసుకొంటోంది. **(మిగతా రేపు)**

చరిత్రలో ఈరోజు

మార్చి 14

1888: అత్యధిక సర్క్యులేషన్ కల మలయాళ వార్తాపత్రిక మలయాళ మనోరమ స్థాపన
1931: భారత దేశములో తొలి టాకీ చిత్రం ఆలం ఆరా విడుదల
2008: హైదరాబాదులోని శంషాబాదు అంతర్జాతీయ విమానాశ్రయానికి సోనియా గాంధీ చే ప్రారంభోత్సవం జరిగింది.
1842: కొక్కొండ వేంకటరత్నం పంతులు, కవి, నాటక రచయిత, జననం.
1879: ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ జననం.
1917: కె.వి.మహదేవన్, తెలుగు చలనచిత్ర సంగీత దర్శకుడు., జననం.
1930: నాయని కృష్ణకుమారి, ప్రముఖ తెలుగు రచయిత, జననం.
1937: జొన్నలగడ్డ గురప్పశెట్టి, కలంకారీ కళాకారుడు, జననం.

నాయని కృష్ణకుమారి


నాయని కృష్ణకుమారి 1930, మార్చి 14న జన్మించి, 2016, జనవరి 30న మరణించారు. ప్రముఖ తెలుగు రచయిత్రి. ఆమె ప్రముఖ కవి నాయని సుబ్బారావు కుమార్తె. ఆమె బి.యే. చదువుతున్న రోజులలో ఆంధ్రుల చరిత్ర క్లాసులో రాసుకున్న నోట్సు ఆధారంగా ఆంధ్రులకథ అన్న పుస్తకం రాసి ప్రచురించారు. అప్పటికి ఆమె వయసు 18 ఏళ్లు. ఆ పుస్తకం ఆనాడు స్కూళ్లలో పాఠ్యపుస్తకంగా తీసుకుంది ఆంధ్ర ప్రభుత్వం. తెలుగు జానపదసాహిత్యంలో పరిశోధన చేసి, పి.హెచ్.డి. పట్టా అందుకున్నారు. ఆమె సిద్ధాంత గ్రంథం, జానపదగేయగాథలు అన్న శీర్షికతో 1977లో ప్రచురించారు. ఆ తరువాత ఆమె తన దృష్టి అంతా జానపద సాహిత్యంమీదే కేంద్రీకరించడంతో తెలుగుసాహిత్యానికి జరిగిన మేలు అద్వితీయం.

కెవి మహదేవన్



కృష్ణన్‌కోయిల్ వెంకటాచలం భాగవతార్ మహదేవన్ (కె.వి. మహదేవన్ సుప్రసిద్ధ తెలుగు చలన చిత్ర సంగీత దర్శకుడు. మహదేవన్ 1917లో మార్చి 14న తమిళనాడులోని నాగర్‌కోయిల్‌లో జన్మించాడు. 1958లో ప్రతిభా సంస్థ నిర్మించిన దొంగలున్నారు జాగ్రత్త అనే సినిమాకు తొలిసారిగా తెలుగులో స్వరాలు అందించారు. 1962లో విడుదలైన మంచి మనసులు కేవలం పాటల వల్లే సినిమా హిట్టయింది. ముఖ్యంగా మావా...మావా పాట బాగా జనాద రణ పొందింది. అప్పటి నుంచి మహదేవన్‌ను మామ అని పిలవడం మొదలు పెట్టారు. 1963లో వచ్చిన మూగ మనసులు మామను తిరుగులేని స్థానానికి చేర్చాయి. సంపూర్ణ రామాయణము, తిరువిళయదాల్ వంటి పౌరాణిక చిత్రాలకు పేరుమోసిన మహదేవన్ శాస్త్రీయ సంగీతాన్ని, సినిమా సంగీతముతో మిళితం చేసే ఒరవడికి ఆద్యుడని భావిస్తారు.

ఆల్బర్ట్ ఐన్‌స్టీన్



ఆల్బర్ట్ ఐన్ స్టీన్ 14 మార్చి 1879న జన్మించి, 18 ఏప్రిల్ 1955న మరణించాడు. ఆయన జర్మనీకి చెందిన భౌతిక శాస్త్రవేత్త. ఆధునిక భౌతిక శాస్త్రానికి రెండు స్తంభాల్లో ఒకటైన జెనరల్ థియరీ ఆఫ్ రిలెటివిటీని అభివృద్ధి చేశారు. ఆయన తత్వశాస్త్రంలో కూడా ప్రభావం తమైన కృషి చేశారు. మాస్ ఎనర్జీ ఈక్వలెన్స్ ఫార్ములాను కనిపెట్టారు. ఇది ప్రపంచంలోనే అత్యంత ప్రముఖ ఫార్ములా. 1921లో భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి గెలుచుకున్నారు ఐన్ స్టీన్. క్వాంటం థియరీ పరిణామ క్రమం పరిణామ క్రమానికి ముఖ్యమైన ఫొటో ఎలెక్ట్రిక్ ఎఫెక్ట్‌లాను కనిపెట్టినందుకు ఈ బహుమతి అందుకున్నారు. ఆయన కెరీర్ మొదట్లో న్యూటన్ మెకానిక్స్ సంప్రదాయ మెకానిక్స్‌ను పునరుద్ధరించలేదని భావించేవారు. దీంతో స్పెషల్ రెలెటివిటి అభివృద్ధికి బాటలు పడ్డాయి. 1916లో సాధారణ సాపేక్షతపై పేపర్ ప్రచురించారు. స్టాటిస్టికల్ మెకానిక్స్, క్వాంటం థియరీల్లోని సమస్యలపై దృష్టి పెట్టారు. పార్టికల్ థియరీ, అణువుల చలనాలపై వ్యాఖ్యానం చేశారు ఆయన. ఆయన ఉష్ణ లక్షణాల గురించి చేసిన పరిశోధన కాంతి ఫోటాన్ సిద్ధాంతం కనుగొనడానికి ఉపయోగపడింది.

ఎదురు తిరుగుతున్న తెలంగాణ కాంగ్రెస్ ‘దూకుడు’

తాతా శ్యాంకుమార్, హైదరాబాద్

- శాసనసభలో రెచ్చిపోతున్న కాంగ్రెస్ సభ్యులు
- తొలి నుంచి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్న టిఆర్ఎస్
- వ్యక్తిగత ఆరోపణలతో పరస్పర దూషణ భూషణలు
- సిఎం కుటుంబంపై ప్రత్యేక దృష్టి పెట్టిన రేవంత్ రెడ్డి
- నువ్వా ? నేనా? అంటూ ఇరు పార్టీల సవాళ్లు



సింగడు అద్దంకికి పోనూ పోయాడు రానూ, వచ్చాడు అని సామెత. చెప్పి నది సరిగ్గా వినకుండా, అర్థం చేసుకోకుండా తనకు తోచినట్లు నడుచుకునే వాళ్లను ఇలా అంటారు. సోమవారం శాసనసభలో కాంగ్రెస్ నేత కోమటిరెడ్డి వెంటకరెడ్డి హెడ్‌సెడ్ విరిచేసి విసిరికొట్టడంతో శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్ కంటికి గాయం కావడం, దీనిపై విమర్శలు రేగుతుండడం తెలిసిందే. తెలంగాణలో పార్టీ శ్రేణులు దూకుడు పెంచి, అధికార టీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగట్టాలని కాంగ్రెస్ అధిష్టానం జారీ చేసిన నేపథ్యంలో ఈ సంఘటన జరి గింది. ఇదే కాకుండా పార్టీ నేతలు రేవంత్ రెడ్డి దగ్గర్నుంచి చిన్నాచితకా నేతల వరకు అందరూ పార్టీ ఆదేశాలను తమకు తోచినట్టు అర్థం చేసుకుంటూ దూకుడు బాగా పెంచుతున్నారు. అయితే ఇది దారీతెన్నూ లేకుండా సాగుతూ బూమరాంగ్‌గా మారిపోయి వారికే బొప్పికట్టిస్తోంది. దేశవ్యాప్తంగా కోలుకో లేని దెబ్బలు తింటున్న కాంగ్రెస్.. పూర్వవైభవం కోసం శాయశక్తులను ధారపో స్తోంది. పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ కూడా దూకుడు పెంచారు. ఇంకా కాస్త పట్టుకున్న ఉన్న రాష్ట్రాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఫలితంగా గుజరాత్ ఎన్నికల్లో హస్తం పార్టీ కాస్త పుంజుకుంది. అంతకు ముందు పంజాబ్ ఎన్నికల్లో, రాజస్థాన్ ఉపఎన్నికల్లో పట్టునిల బెట్టుకుంది. 2019 ఎన్నికల వరకు ఇదే జోరును కొనసాగించాలంటే.. ఆయా రాష్ట్రాల్లోని అధికార పార్టీల ను తీవ్రంగా ఎండగట్టాలని అధిష్టానం బోధిస్తోంది. అయితే టీకాంగ్రెస్ నేతల కు ఇది మరోలా అర్థమైంది!

ప్రతిపక్షం ప్రజాస్వామ్య వ్యవస్థ బలం. అధికార పార్టీని విమర్శించకూడదని ఎవరూ చెప్పరు. అయితే చేసే విమర్శలు, చేతలు ప్రజాస్వామికంగా ఉండాలి. వ్యక్తిగత అంశాల్లోకి వెళ్లినా అందుకు గట్టి ఆధారాలు ఉండాలి. ఏ పనిచేసినా వ్యక్తిగత రాగద్వేషాలకు సంబంధించినది కాకుండా ప్రజలకు సంబంధించినదై ఉండాలి. కానీ టీకాంగ్రెస్ ఈ విషయంలో దారి తప్పుతున్నట్లు కనిపిస్తోంది. తెలంగాణలో టీఆర్ఎస్ హవా ఇప్పటికీ బలంగానే వీస్తోంది. ఆపార్టీ నేతలు కాంగ్రెస్ విమర్శలకు దీటుగా బదులిస్తున్నారు. గత పాలకులు చేసింది శూన్యమని అంటున్నారు. ఈ దెబ్బలన్నీ కాంగ్రెస్‌కే నేరుగా తలుగుతున్నాయి. దీంతో హస్తం నేతలు.. నిర్మాణాత్మక విమర్శలకు బదులు.. అప్పటికి ఏదో ఒక అస్త్రం సంధించాలనే ధోరణిలో దురుసు తనం ప్రదర్శిస్తున్నారు. కేసీఆర్ ప్రకటించిన థర్డ్ ఫ్రంట్ గురించి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇందుకు నిదర్శ నలు. రెండు పెగ్గులేస్తే ఫ్రంటేదో బ్యాకేదో తెలి యదు.. మళ్లీ థర్డ్ ఫ్రంట్ గురించి మాట్లాడుతున్నారు.. కేసుల భయంతోనే ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. తెలంగాణలో భారీ భూకుంభోణాలకు పాల్పడుతున్నారు. అని రేవంత్ అన్నారు. కేటీఆర్ వ్యక్తిగత విషయాల్లోకి వెళ్లారు. కేటీఆర్ మామ పాకాల హరి నాథరావు నకిలీ ఎస్టీ సర్టిఫికెట్‌తో ఉద్యోగం తెచ్చుకున్నారని ఆరోపించారు. కేసీఆర్ సర్కారు గుడ్డలు ఊడదీస్తామని రెచ్చిపోయి మాట్లాడారు. కేసీఆర్ కాశేశ్వర రావులా కనిపిస్తున్నారన్న గవర్నర్ వ్యాఖ్యలను ఎద్దేవా చేస్తే కేసీఆర్ అంటే క.చ.రా అని అన్నారు. కేటీఆర్ బావమరింది డ్రగ్స్ దందా చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు అన్నారు. మంత్రి లక్ష్మారెడ్డిపై రేవంత్ ప్రయోగించిన అసభ్య, తీవ్ర పదజాలం గురించి ఇక్కడ చెప్పుకోకపోవడమే మంచిది.

ఇక వీహెచ్, ఉత్తమ్ కుమార్ వంటి నేతలు కూడా దురుసువ్యాఖ్యలు చేశారు. కేవలం టీఆర్ఎస్ నేతలనే కాకుండా ముగ్గులోకి గవర్నర్‌ను కూడా దింపారు. నరసింహన్ పైరవీ లు చేసు కుంటూ పదవి కాపాడుకుంటున్నాడని, ఆతడు కేసీఆర్ చేతిలో కీలు బొమ్మ అని, టీఆర్ఎస్‌లో చేరితే మేలని ఏకవచంలో తిట్టారు. ఈ తీవ్ర విమర్శ లు టీఆర్ఎస్ నేతలు కూడా ఘాటుగానే బదులిస్తున్నారు. దీంతో నువ్వెంత అంటే నువ్వెంత, నేను ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తా, నువ్వు అలా చేస్తావా అనే సవాళ్లు, ప్రతిసవాళ్ల దాకా వెళ్తోంది వ్యవహారం. విమర్శలు ప్రభుత్వ విధానాపైన కాకుండా వ్యక్తిగత అంశాల చుట్టూ తిరుగుతున్నాయి.అయితే సర్కారుపై ఇన్ని తీవ్ర విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ నేతలు వాటికి గట్టి ఆధారాలు చూపించడం లేదు. దీంతో వారి ఆరోపణల్లో విశ్వసనీయత లేదని, ఉన్నా చాలా తక్కువని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ ఆరోపణలుకు అధికార పక్షం దీటు గా బదలిస్తూ, కాంగ్రెస్ హయాం నాటి తప్పులను, తెలంగాణకు జరిగిన అన్యా యాల చిట్టా విప్పుతుండడాన్ని కాంగ్రెస్ నేతలు జీర్ణించుకోలేక దూకుడును దాడిగా మార్చేస్తున్నట్లు కనిపిస్తోంది.

మహా అన్నదాతల పాదయాత్ర స్ఫూర్తిదాయకం



మహారాష్ట్రలో అఖిల భారత కిసాన్ సభ నాయకత్వంలో ముప్పై వేలమంది రైతులు నాసిక్ నుండి ముంబై వరకు 180 కిలోమీటర్ల దూరం సాగించిన పాదయాత్ర చారిత్రాత్మకం. స్ఫూర్తి దాయకం.రైతాంగం,ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యల్ని ఆ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి ఎంచుకున్న మార్గమే కాకుండా,దాన్ని అమలు చేసిన తీరు కూడా అత్యంత ప్రశంసనీ యం.కాళ్లకు చెప్పులు కూడా లేని పేద రైతులు,ఆదివాసీలు అత్యంత క్రమ శిక్షణతో పౌరులెవ్వరికీ ఏమాత్రం ఇబ్బంది కలగని రీతిలో అంత దూరమూ నడవడం ఒక ఎత్తైతే,మహానగర జనజీవనం తమ వల్ల అసౌకర్యానికి లోనుకాకూడదని అర్ధరాత్రి దాటిన పిమ్మట యాత్ర కొనసాగించడమన్నది వారి సున్నితత్వాన్ని మచ్చుతునక.

పౌర సమాజం కూడా తన వంతుగా వారికి మద్దతు పలకడం ఒక మంచి పరిణామం.ప్రభుత్వం వారి డిమాండ్లన్నింటినీ ఆమోదిస్తున్నట్టు ప్రకటించడం బాగున్నా,ఎంతవరకూ అమలు జరుగుతాయో చూడాల్సిందే.రైతాంగం కానీ ఆదివాసీలు కానీ అడుగుతున్నవి గొంతెమ్మ కోర్కెలేమీ కాదు. న్యాయమైన కనీసవు చేయూతలు. స్వామినాథన్ కమిటీ సూచనల్ని అమలు చేయ మన్నా, అటవీ హక్కుల్ని చట్టప్రకారం అమలు చెయ్యమన్నా అవి ప్రభుత్వాలు అడగకుండానే అమలు పర్చాల్సిన విష యాలు.వాటికోసం రోడ్డెక్కాల్సిన దుస్థితి అన్నదాతకు కలగడం శోచనీయం.

లక్షలాది రైతులు ఆత్మహత్యలకు పాల్పడిన పిమ్మట,కోట్లాది రైతు కుటుంబాలు చితికిపోయిన తర్వాత,వ్యవసాయరంగం కుదేలైపోతున్న తరుణంలో కూడా ప్రాథమిక స్థాయి సాయం కూడా పొందలేకపోవడం, ఏరకంగా చూసినా తీరని అన్యాయం. అయితే మహారాష్ట్ర రైతాంగం ఉద్యమాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వా లూ, కేంద్రం గమనంలోకి తీసుకోవాలి.వారు లేవనెత్తిన సమస్యలు దేశ వ్యాప్తంగా అందరివీ.కనుక ఎక్కడికక్కడ ఆ తరహా ఉద్యమాలు జరిగేవరకూ ఎదురుచూడకుండా దేశంలో వ్యవసాయ రంగం దుస్థితిని దూరంచేసే చర్యలు చేపట్టాలి.రుణమాఫీలు,మద్దతు ధరలు,అటవీ హక్కులు కేవలం హామీలు గా మిగల రాదు.

–డా.డి.వి.జి.శంకరరావు, మాజీ ఎంపీ, పార్వతీపురం.

మీ లేఖలు, వ్యాసాలు పంపవలసిన చిరునామా
Editor, Surya, Surya Soudha, Plot.No.185, MCH no. 258/1/185, Siddi vinayk nagar, Opp:Hi-Tech City, Hyd-57
Mail: e d i t p a g e



బరువు తగ్గాలంటే సీబీఐ కస్టడీలో ఉంటే చాలు: కార్తీ చిదంబరం సెటైర్లు


న్యూఢిల్లీ: ఓ అవినీతి కేసులో ప్రస్తుతం జుడీషియల్ కస్టడీలో ఉన్న కేంద్ర మాజీ ఆర్థికమంత్రి పి.చిదంబరం తనయుడు కార్తీ చిదంబరం సాక్షాత్తు కేంద్ర దర్యాప్తు సంస్థ 'సీబీఐపైనే సెటైర్లు వేశారు. బరువు తగ్గాలంటే జిమ్‌కి వెళ్లడం, కఠినమైన ఆహార నియమాలు పాటించడం అవసరం లేదని ఆయన అన్నారు. సీబీఐ కస్టడీలో ఉన్నా లేక ఆ సంస్థ క్యాంటీన్ తిండి తిన్నా ఆటోమేటిక్‌గా బరువు తగ్గిపోతారంటూ కార్తీ వ్యాఖ్యానించారు. ఐఎన్ఎక్స్ మీడియా కంపెనీ నుంచి ముడుపులు అందుకున్న కేసులో 12 రోజుల పాటు సీబీఐ కస్టడీలో ఉన్న ఆయన ఈ మేరకు అనుభవపూర్వకంగా సెటైర్లు ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది. నాకు ఆకలి చచ్చిపోయింది. చాలా తక్కువ ఆహారం తింటున్నాను. అందువల్ల చాలా వరకు బరువు తగ్గిపోయాను. ఒకరకంగా ఇది మంచిది కూడా. నా పాత బట్టలన్నీ వదులైపోయాయి. ఇప్పుడు నాకు కొత్త బట్టలు కావాలి. ఎవరైనా బరువు తగ్గాలంటే సీబీఐకి కాల్ చేయండి అని మీడియా సమక్షంలో నవ్వుతూ సీబీఐపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాగా, 48 ఏళ్ల కార్తీని ఈ రోజు ఢిల్లీలోని తీహార్ జైలుకు తరలించారు. అక్కడ ఈ నెల 24 వరకు ఆయన ఉంటారు.

బిజినెస్

13-3-2018 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్		నిఫ్టీ	
ఆరంభం	33,818.22	ఆరంభం	10,369.50
గరిష్ఠం	34,067.24	గరిష్ఠం	10,474.75
కనిష్ఠం	33,731.63	కనిష్ఠం	10,377.90
ముగింపు	**33,856.78**	ముగింపు	**10,426.85**
మార్పు (పా)	-61.16	మార్పు (పా)	5.45
మార్పు (శా)	-0.18	మార్పు (శా)	0.05

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	10,883.81	+4.62	+0.04
S&P BSE SENSEX Next 50	33,334.35	+374.44	+1.14
S&P BSE 100	10,773.76	+22.58	+0.21
S&P BSE Bharat 22 Index	3,572.90	+18.68	+0.53

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
FCONSUMER	60.20	+9.70	+19.21
ANDHRABANK	39.45	+3.60	+10.04
PCJEWELLER	364.20	+25.80	+7.62
BANKINDIA	102.20	+7.10	+7.47
AVANTI	2450.40	+168.70	+7.39

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
TCS	2892.45	-159.40	-5.22
APOLLOHOSP	1097.60	-32.85	-2.91
PRESTIGE	296.85	-7.95	-2.61
CROMPTON	228.05	-5.75	-2.46
SYNGENE	565.25	-13.25	-2.29

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
TCS	2892.45	637.81	2197919
TATASTEEL	628.30	98.66	1575104
PNB	98.00	88.05	8904196
IOC	407.90	78.01	1913635
BANKINDIA	102.20	69.12	6642860

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	65.0784	యూరో	80.1636
యన్	60.9700	పౌండ్	89.8537

రిజర్వ్ బ్యాంకు సంచలన నిర్ణయం

ఎల్ఓయూ, ఎల్ఓసీల నిలిపివేత

● భారత బ్యాంకింగ్ రంగంలో వరుస కుంభకోణాలు ● కఠిన చర్యలకు పూనుకున్న కేంద్రం ● ట్రేడ్ ఫైనాన్సింగ్ నిబంధనలు కఠినం ● ముందస్తు రుణ అంగీకార పరిమితులు ఇక చెల్లవు ● లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్, లెటర్ ఆఫ్ కంఫర్ట్‌ల రద్దు ● తక్షణమే ఆదేశాలు అమలులోకి: ఆర్‌బీఐ




ముంబై: దేశీయ బ్యాంకింగ్ రంగం వరుస కుంభకోణాలతో కుదేలవడంతో భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ) ఆందోళన చెందుతోంది. ఈ నేపథ్యంలో వ్యాపార సంస్థలతో లావాదేవీలు సాగించే ప్రభుత్వ రంగ బ్యాంకు (పీఎస్బీ)ల్లో ప్రత్యేక ఆడిటింగ్‌కు శ్రీకారం చుట్టింది. ముఖ్యంగా ట్రేడ్ ఫైనాన్సింగ్ కార్యకలాపాలు నిర్వహించే బ్యాంకులు, అవి జారీ చేస్తున్న అండర్ టేకింగ్ లెటర్ (ఎల్వోయూ)లపైన ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆర్బీఐ నిర్ణయించుకున్నది. ట్రేడ్ ఫైనాన్స్‌పైనే ఆర్బీఐ దృష్టి పెట్టడానికి కారణం ఉంది. ఇటీవల కాలంలో ఉద్దేశపూర్వక పన్ను ఎగవేతదారుల తాకిడి అత్యధికంగా ట్రేడ్‌ఫైనాన్స్ విభాగానికే ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పటివరకూ జారీ చేసిన ఎల్వోయూల జాబితాతోపాటు, ముందస్తు రుణ అంగీకార పరిమితులు, మార్జిన్ కోసం ఉంచిన నగదు నిల్వలు, గ్యారంటీల వివరాలను అందజేయాలని దేశంలోని అన్ని బ్యాంకులను ఆర్బీఐ ఆదేశించింది. ఆథరైజ్డ్ డీలర్లకు అన్ని బ్యాంకుల లెటర్ ఆఫ్ అండర్ టేకింగ్స్, లెటర్ ఆఫ్ కంఫర్ట్‌ను రద్దు చేసింది. ఈ మేరకు మంగళవారం ప్రత్యేక ఆదేశాలు జారీ చేసింది. తక్షణమే తమ ఆదేశాలు అమల్లోకి వస్తాయని ఆర్‌బీఐ జారీ చేసిన ఒక సర్క్యులర్‌లో ప్రకటించింది. అయితే జూలై 1, 2015 నాటి బ్యాంకింగ్ నిబంధనలను లోబడి లెటర్ ఆఫ్ క్రెడిట్ జారీ కొనసాగుతుందని స్పష్టం చేసింది.

మరో షాకింగ్ న్యూస్: అతిపెద్ద బ్యాంకింగ్ స్కాంగా దేశవ్యాప్తంగా సంచలనం రేపిన పీఎన్‌బీ కుంభకోణంలో మరిన్ని షాగింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. రోజు రోజుకి వెలుగులోకి వస్తున్న మోసాల విలువ మరింత మరింత విస్తరిస్తోంది. తాజాగా పీఎన్‌బీ స్కాం కీలక నిందితుడుగా ఉన్న గీతాంజలి ప్రమోటర్ మెహుల్ చోక్సీ పై పంజాబ్ నేషనల్‌బ్యాంక్ సీబీఐ వద్ద మరో ఫిర్యాదును నమోదు చేసింది. అదనంగా మరో రూ.942 కోట్ల మోసాన్ని గుర్తించినట్టు తెలిపింది. దీంతో గీతాంజలి జెమ్స్ మొత్తం అక్రమాల విలువ 7 వేలకోట్లకు పై మాటే. కాగా మొదట్లో 12వేలకోట్లకు పైగా పీఎన్‌బీని డైమండ్ వ్యాపారి నీరవ్‌మోదీ , చోక్సీ ముంచేసినట్టుగా పీఎన్‌బీ ఫిర్యాదు చేసింది. ఆ తర్వాత బ్యాంకు అందించిన సమాచారం ప్రకారం ఈ కుంభకోణం విలువ 13వేలకోట్లను దాటింది. తాజా ఫిర్యాదుతో నీరవ్ మోదీ గేట్ స్కాం మొత్తం మోసం విలువ 20వేల కోట్ల రూపాయలను దాటేసింది.

రాజీ ఆఫర్‌ను తిరస్కరించిన పీఎన్‌బీ: పంజాబ్ నేషనల్ బ్యాంకు(పీఎన్‌బీ)లో వెలుగుచూసిన రూ.12,600కోట్ల కుంభకోణం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ విదేశాల్లో ఉంటున్నారు. అయితే ఈ కేసులో రాజీ చేసుకునేందుకు ప్రయత్నించిన నీరవ్‌మోదీకి పంజాబ్ నేషనల్ బ్యాంకు గట్టి వార్నింగ్ ఇచ్చింది. ఇందులో ఎలాంటి రాజీలు కుదరవని.. వెంటనే తమ దగ్గర తీసుకున్న డబ్బు మొత్తం కట్టాల్సిందేనని తేల్చి చెప్పింది.

ఆధార్ లింకింగ్‌కు తుది గడువు లేదు

● సుప్రీంకోర్టు కీలక ఆదేశం
● పిటిషన్లపై తుది తీర్పు ఇచ్చేంత వరకు మధ్యంతర తీర్పు చెల్లుబాటు
● అంతవరకు తత్కాల్ పాస్‌పోర్ట్ జారీకి కూడా ఆధార్‌ని కోరరాదు
● గత డిసెంబరు 15న ఆధార్ లింకింగ్ తుది గడువును ఈ నెలాఖరు వరకు పొడిగించిన సుప్రీంకోర్టు




న్యూఢిల్లీ: బ్యాంకు ఖాతాలు, మొబైల్ నెంబర్లతో 'ఆధార్' అనుసంధానానికి ఈ నెలాఖరుతో ముగియనున్న తుది గడువును సుప్రీంకోర్టు ఈ రోజు నిరవధికంగా పొడిగించింది. సబ్సిడీ ఇవ్వడానికి తప్ప మిగిలిన వాటికి ఆధార్‌ను తప్పనిసరిగా అనుసంధానం చేయాలని డిమాండ్ చేయొద్దని ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా నేతృత్వంలోని ఐదుగురు జడ్జిల రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ మధ్యంతర తీర్పు ఆధార్ రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై తుది తీర్పును వెలువరిచేంత వరకు అమల్లో ఉంటుందని బెంచ్ తెలిపింది. చివరికి తత్కాల్ పాస్‌పోర్టు జారీకి కూడా ప్రభుత్వం ఆధార్‌ను తప్పనిసరిగా కోరరాదు అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కాగా, ఐదుగురు జడ్జిల రాజ్యాంగ ధర్మాసనం ఈ నెల 7న ఆధార్ కేసులో తుది తీర్పును ఈ నెలాఖరు కల్లా ఇవ్వడం సాధ్యపడకపోవచ్చని పేర్కొన్న సంగతి విదితమే. తప్పనిసరి ఆధార్ అనుసంధానంపై తామిచ్చే తీర్పు బ్యాంకులు, స్టాక్ ఎక్స్ఛేంజిలు లాంటి ఆర్థిక సంస్థలపై ప్రభావం చూపే అవకాశముందని ధర్మాసనం అభిప్రాయపడింది. అందువల్ల తుది గడువును ఆఖరి క్షణంలో పొడిగిస్తే అందుకు అంగీకరించే విషయంలో భారీ సమస్య ఉత్పన్నమయ్యే ప్రమాదముందని న్యాయమూర్తులు ఏకే సిక్రి, ఏఎం ఖాన్‌విల్కర్, డీవై చంద్రచూడ్, అశోక్ భూషణ్‌లతో కూడిన ధర్మాసనం తొలుత అభిప్రాయపడింది. కాగా, గతేడాది డిసెంబరు 15న బ్యాంకు ఖాతాలు, మొబైల్ నెంబర్లతో ఆధార్ అనుసంధానానికి తుది గడువును సుప్రీంకోర్టు ఈ నెలాఖరు వరకు పొడిగించిన సంగతి తెలిసిందే. ఆధార్ మాండేటరీ, ఆధార్ గోప్యతపై పలు పిటీషన్లపై విచారించిన సుప్రీం మంగళవారం ఈ కీలక ఆదేశాలు జారీ చేసింది. అంతేకాదు బ్యాంకు ఖాతా, మొబైల్, తత్కాల్ పాస్‌పోర్ట్ లాంటి సేవలకు ప్రత్యేక ఐడెంటిఫికేషన్ నంబర్ ఆధార్ తప్పనిసరి కాదని స్పష్టం చేసింది. ప్రభుత్వ సాంఘిక పథకాలకు మాత్రమే ఆధార్ అవసరమవుతుందని పేర్కొంది.

మ్యాక్స్ బూపా నుంచి ఆరోగ్య బీమా పాలసీ

హైదరాబాద్: ఆరోగ్యం బాగాలేనప్పుడు వైద్యుడిని సంప్రదించడం, కొన్ని పరీక్షలు చేయించుకోవడం సహజమే. ఇలాంటప్పుడు అయ్యే ఖర్చులను కూడా వెనక్కి ఇచ్చే విధంగా వినూత్న ఆరోగ్య బీమా పాలసీని మ్యాక్స్ బూపా హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకొచ్చింది. దీనిపేరు గోయాక్టివ్. పాలసీదారులకు ఎప్పటికప్పుడు ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన సలహాలు ఇచ్చేందుకు హెల్త్ కోచ్ పేరుతో సరికొత్త సేవలను కూడా అందిస్తోంది. క్రమం తప్పకుండా నడిచే వారిని గుర్తించేందుకు ఒక యాప్‌ను రూపొందించి అందిస్తోంది. ఏడాదికి 10వేల పాయింట్లు దాటిన వారికి పాలసీ పునరుద్ధరణ సమయంలో రాయితీని అందిస్తోంది. పెరుగుతున్న వైద్య ఖర్చుల నేపథ్యంలో ఐ-ప్రొటెక్ట్ పేరుతో ఏటా 10శాతం చొప్పున పాలసీ మొత్తాన్ని పెంచుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. కుటుంబం అంతటికీ వర్తించేలా ఫ్లోటర్ పాలసీని, లేదా వ్యక్తిగతంగా తీసుకునే వీలుంది.

నూతన కలెక్షన్ ఆవిష్కరించిన మాంటె కార్లో



హైదరాబాద్: ప్రముఖ ఫ్యాషన్ బ్రాండ్ మాంటె కార్లొ తాజాగా స్ప్రింగ్ సమ్మర్-2018 పేరిట నూతన కలెక్షన్లను ఆవిష్కరించింది. వీటిని గ్లోబల్ స్టయిల్స్‌కు అనుగుణంగా రూపొందించినట్లు పేర్కొంది. పురుషులు, మహిళలు, యువత,చిన్నారులు మెచ్చేలా వీటిని తీర్చిదిద్దినట్లు తెలిపింది. ముఖ్యంగా టీషర్టులు, టాప్స్, టనిక్స్, జీన్స్, ట్రౌజర్స్, డ్రెస్సులు, ట్రాక్ సూట్స్ మొదలైనవాటిని అందుబాటులో ఉంచినట్లు పేర్కొంది. వీటి రూపకల్పనలో నాణ్యమైన వస్త్రాన్ని వినియోగించినట్లు తెలిపింది. ఈ వాతావరణానికి అనుకూలంగా వీటిని తీర్చిదిద్దినట్లు పేర్కొంది. ఈ సందర్భంగా మోంటె కార్లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మోనికా ఓస్వాల్ మాట్లాడుతూ మేము వినియోగదారుల అభిరుచులకు పెద్దపీటవేస్తూ దుస్తులను రూపొందిస్తామని తెలిపారు.

హీరో సూపర్ స్ప్లెండర్ విడుదల



న్యూఢిల్లీ: దేశీయ అగ్రగామి ద్విచక్ర వాహన తయారీ దిగ్గజం హీరో మోటోకార్ప్ విపణిలోకి సరికొత్త 2018 హీరో సూపర్ స్ప్లెండర్ బైకును లాంచ్ చేసింది. వీటితో పాటు పేషన్ ప్రో, పేషన్ ఎక్స్‌ప్రో వాహనాలను కూడా దేశవ్యాప్తంగా విడుదల చేసింది. ఈ వాహనాలు దేశీయ మార్కెట్‌లో 50శాతం వాటాను దక్కించుకున్నాయి. ఈ సందర్భంగా హీరో మోటోకార్ప్ సేల్స్ అండ్ కస్టమర్ కేర్ హెడ్ అశోక్ భాసిన్ మాట్లాడుతూ హీరో మోటోకార్ప్ మార్కెట్లో అగ్రగామిగా కొనసాగుతూ దేశీయంగా 50శాతం మార్కెట్‌ను సొంతంచేసుకుందన్నారు. అలాగే 100-110 సీసీ విభాగంలో 75 శాతం మార్కెట్ వాటా హీరో మోటోకార్ప్‌దేనని చెప్పారు. కాగా తాజాగా మార్కెట్‌లోకి విడుదల చేసిన వాహనాలకు వినియోగదారుల నుంచి మంచి స్పందన వస్తుందని నమ్ముతున్నామన్నారు.

ఎన్ఎండీసీకి పురస్కారం



హైదరాబాద్: దేశంలో అతిపెద్ద ఉక్కు ఉత్పత్తుల సంస్థ ఎన్ఎండీసీ తాజాగా పూణెలో జరిగిన12వ గ్లోబల్ కమ్యూనికేషన్ కాన్‌క్లేవ్‌లో ఆరు అవార్డులను అందుకుంది. ట్రాన్స్‌ఫార్మ్ ఆర్ పెరిష్ థీమ్ తో నిర్వహించిన ఈ అవార్డులను కార్పొరేట్ కమ్యూనికేషన్స్, మీడియా, అడ్వర్టైజింగ్, హ్యూమన్ రిలేషన్స్, సోషల్ మీడియా, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అగ్రికల్చర్, ఎనర్జీ మొదలైన విభాగాల్లోని విశిష్టతలకు అందజేశారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన 200 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ ఉత్తమ అవార్డు అందుకున్న సందర్భంగా ఎన్ఎండీసీ సిబ్బందికి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బిజేంద్ర కుమార్ అభినందనలు తెలిపారు.

సూపర్ హెచ్‌డీఆర్‌ను ఆవిష్కరించిన వివో

సెంజన్: ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల ఉత్పాదక సంస్థ వివో తాజాగా ఏ వన్ పవర్డ్ సూపర్ హెచ్‌డీఆర్‌ను చైనాలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆవిష్కరించింది. ఫొటోగ్రఫీలో ఇది ఉత్కృష్టంగా మారనుందని వివో తెలిపింది. దీనిలో ఆటో స్కాన్ డిటెక్షన్ నుంచి క్లియరర్ పొటోను తీయగల టెక్నాలజీ ఉంది. దీనితో పాటు అత్యుత్తమమైన రంగులు, మరిన్ని ఫీచర్లు, టోన్లను అనుసంధానించారు. హెచ్‌ఆర్‌డీ క్యాప్చర్‌లో మరిన్ని ఫ్రేమ్స్‌ను తీసుకునేందుకు అవకాశం ఉంది. మసక వెలుతురులోనూ అత్యుత్తమ ఫొటోలు వచ్చే టెక్నాలజీని దీనిలో వినియోగించారు. దీనిలోని ఇంటెలిజెంట్ ఐడెంటిఫికేషన్ కారణంగా తీసే ప్రతీ ఫొటోలోని ప్రతీ అంగుళం ఎంతో స్పష్టంగా ఉంటుందని వివో పేర్కొంది.

ఓడాఫోన్, టెక్నోల భాగస్వామ్యంతో స్మార్ట్‌ఫోన్

న్యూఢిల్లీ: దేశంలో అగ్రగామి టెలికమ్యూనికేషన్‌గా పేరొందిన ఓడాఫోన్ తాజాగా ప్రముఖ ప్రీమియం స్మార్ట్ ఫోన్ బ్రాండ్ టెక్నోతో భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుంది. దీనిలో భాగంగా వోడాఫోన్ ప్రతీ కేమోనీ సరిస్ 4జీ హ్యాండ్‌సెట్ కొనుగోలుపై రూ. 2,200 క్యాష్ బ్యాక్ ఇవ్వనున్నట్లు ప్రకటించింది. దీనితో పాటు ఓడాఫోన్ నుంచి మూడు నెలల పాటు ఉచితంగా వీడియో కంటెంట్‌ను అందుకునే అవకాశం కల్పిస్తోంది. కాగా వీడియోకాన్ క్యాష్ బ్యాక్ ఆఫర్ టెక్నోకు చెందిన ఐ సిరీస్ హ్యాండ్‌సెట్‌లపై లభ్యం కానుంది. వీటి ధర రూ. 6,900 మొదలుకొని 14,990 వరకూ ఉంటుందని సంస్థ తెలిపింది.

ఎస్‌బీఐ ఖాతాదారులకు ఊరట

న్యూఢిల్లీ: స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఖాతాదారులకు భారీ ఊరట లభించింది. ఖాతాల్లో కనీస బ్యాలన్స్ లేకపోతే విధించే చార్జీలను బ్యాంకు 75 శాతం వరకు తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. మెట్రో, అర్బన్ ప్రాంతాల్లోని బ్యాంకు శాఖల్లో ఈ చార్జీలు రూ.50గా ఉండగా, ఇకపై రూ.15గా అమలవుతుంది. దీనికి జీఎస్టీ అదనం. కనీస నిల్వలో 75 శాతానికి పైగా లేకపోతేనే ఈ చార్జీ వర్తిస్తుంది. ఒకవేళ 50 శాతానికంటే తక్కువగా ఉంటే అప్పుడు చార్జీ రూ.10 మాత్రమే. సెబీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లోని శాఖల్లో గరిష్టంగా (75 శాతానికి పైగా బ్యాలన్స్ లేని సందర్భంలో) ఉన్న రూ.40 చార్జీ రూ.12, రూ.10కి తగ్గించడం జరిగింది. ఈ చార్జీలకు జీఎస్టీ అదనం. అలాగే ఈ శాఖల్లో కనిష్ట చార్జీలు అంటే బ్యాలన్స్ లో కేవలం 50 శాతం అంతకంటే తక్కువ ఉన్న సందర్భాల్లో విధించే చార్జీలు రూ.7.50, రూ.5కు తగ్గాయి. సవరించిన చార్జీలు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ చార్జీల తగ్గింపుతో 25 కోట్ల కస్టమర్లకు ఉపశమనం కలగనుంది. ఏడాది క్రితమే సేవింగ్స్ ఖాతాల్లో కనీస బ్యాలన్స్ లను పెంచుతూ, వీటి నిర్వహణలో విఫలమైతే నెలవారీ జరిమానాలను బ్యాంకు నిర్ణయించిన విషయం విదితమే.

ఎక్స్‌బ్లేడ్ విక్రయాలు ప్రారంభం



హైదరాబాద్: హోండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తమ నూతన 160సీసీ స్పోర్టీ మోటార్‌సైకిల్ ఎక్స్‌బ్లేడ్ ధరను వెల్లడించింది. ఆటో ఎక్స్‌పోలో మొట్టమొదటిసారిగా ఆవిష్కరించిన ఆకర్షణీయమైన ఎక్స్‌బ్లేడ్‌ను సరసమైన రూ. 78,500కు అందిస్తున్నారు. ఈ సందర్భంగా హోండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ యద్వీందర్ సింగ్ గులేరియా మాట్లాడుతూ దూకుడైన, ఫ్యూచరిస్టిక్ నూతన ఎక్స్‌బ్లేడ్‌ను మిల్లీనియల్స్, జనరేషన్ జెడ్ కోసం డిజైన్ చేశాం. వాగ్దానం చేసినట్లుగా, మార్చి 2018లో ఈ వాహనాల డిస్పాచ్ ప్రారంభించాం. మరింత ఆకర్షణీయమైన శైలి, హోండా హెచ్ఈటీ 160సీసీ ఇంజిన్, అత్యున్నత సాంకేతికత మొదలైన వాటితో ఎక్స్‌బ్లేడ్ నూతన బెంచ్‌మార్క్‌ను ఈ విభాగంలో తొలిసారిగా అందుకుందన్నారు.

ముద్ర యోజనతో దక్షిణాదికి లబ్ధి

హైదరాబాద్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన ప్రధానమంత్రి ముద్ర యోజన(పీఎంఎంవై)తో దక్షిణభారత దేశానికి లబ్ధి చేకూరిందని స్కాచ్ గ్రూప్ తన నివేదికలో వెల్లడించింది. ఈ పథకం కింద పట్టణ ప్రాంతాలకు లాభం చేకూరిందని పేర్కొంది. వీటిలో బెల్గాం(కర్నాటక), బెంగళూరు(కర్నాటక),కోయంబత్తూరు(తమిళనాడు), కాంచీపురం(తమిళనాడు), కోల్‌కతా(పశ్చిమబెంగాల్), మైసూరు(కర్నాటక), నాగ్‌పూర్(మహారాష్ట్ర), పాట్నా(బీహార్) తంజావూర్(తమిళనాడు) మొదలైన పట్టణాలకు ముద్ర పథకం కింద అత్యధికంగా లబ్ధి చేకూరిందని తెలిపింది. స్కాచ్ గ్రూప్ చైర్మన్ సమీర్ కొచ్చార్ మాట్లాడుతూ ముద్ర పథకం కింద లబ్ధిపొందిన పట్టణాల్లో పాట్నా 9వ స్థానంలో నిలిచిందన్నారు. స్కాచ్ గ్రూప్ మైక్రోయూనిట్స్ నుంచి గణాంకాలు సేకరించి ఈ వివరాలను పొందుపరచింది.

విదేశాంగ మంత్రికి షాకిచ్చిన ట్రంప్

వాషింగ్టన్: అమెరికా విదేశాంగ శాఖ మంత్రి రెక్స్ టిల్లర్‌సన్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గట్టి షాక్ ఇచ్చారు. పదవి నుంచి తొలగించి, ఆయన స్థానంలో మైక్ పాంపీని నియమించిస్తున్నట్లు ప్రకటించారు. జాతీయ భద్రతా అంశాలకు సంబంధించి ఉత్తర కొరియాతో చర్చలు జరువుతున్న నేపథ్యంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారని వైట్‌హౌజ్ ప్రతినిధులు మంగళవారం తెలియజేశారు. ఇందులో భాగంగానే సెంట్రల్ ఇంటిలెజెన్స్ ఏజెన్సి(సీఐఏ) డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న మైక్ పాంపీని విదేశాంగ మంత్రిగా నియమించినట్లు ది వాషింగ్టన్ పోస్ట్ పత్రికకు ఇచ్చిన ప్రకటనలో పేర్కొన్నారు.

ఆ పదవికి మైక్ మాత్రమే అర్హులు: ట్రంప్: గత శుక్రవారమే రెక్స్ టిల్లర్‌సన్‌ను పదవి నుంచి వైదొలగాలని హెచ్చరించిన ట్రంప్ అన్నంతపని చేశారు. సీఐఏ డైరెక్టర్‌గా అపార అనుభమున్న మైక్ పాంపీని విదేశాంగ మంత్రి పదవి ఎంపిక చేసినందుకు గర్వపడుతున్నానని ట్రంప్ వ్యాఖ్యానించారు. హార్వర్డ్ లా స్కూల్‌లో ఆనర్స్ పట్టా పొంది, యూఎస్ ఆర్మీలో పనిచేసిన గొప్ప వ్యక్తి మైక్ అని కొనియాడారు.

ఆయన స్థానంలో గినా హాస్పెల్: సీఐఏ డైరెక్టర్ పదవికి ప్రస్తుత డిప్యూటీ డైరెక్టర్ గినా హాస్పెల్‌ను నామినేట్ చేయనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఇదేగనక నిజమైతే అమెరికా చరిత్రలో గూఢాచార సంస్థకు డైరెక్టర్‌గా ఎన్నికైన తొలి మహిళగా గినా హాస్పెల్ చరిత్ర సృష్టించనున్నారు. ముప్పై ఏళ్ల సర్వీసున్న తనకు త్వరలోనే ప్రమోషన్ రాబోతుందని, అందుకోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని గినా హాస్పెల్ అన్నారు. తనకు ఈ అవకాశం కల్పించినందుకు అధ్యక్షునికి ధన్యవాదాలు తెలిపారు.



నెల్లూరుకు అంతరవలయం

● డీపీఆర్‌కు సన్నాహాలు

● నుడా ఏర్పాటు తర్వాత మొదటి అడుగు

(నెల్లూరు సూర్య ప్రత్యేక ప్రతినిధి) : నెల్లూరు నగరానికి పట్టణీకరణ సొబగులు అద్దటానికి కసరత్తు మొదలైంది. నగర పరిధిని విస్తరించటానికి వీలుగా అంతరవలయ రహదారిని నిర్మించాలన్న ప్రతిపాదన ఎప్పటి నుంచో ఉంది. నుడా ఏర్పాటు తర్వాత నగర విస్తరణ ప్రణాళికలు ముమ్మరం అయ్యాయి. ఇందులో భాగంగా నగరం చుట్టూ అంతరవలయ రహదారి నిర్మించాలని ప్రతిపాదించారు. నగరంలో రద్దీ నియంత్రణ, నగర పరిధి విస్తరణకు ఆస్కారం ఉండటంతో అందుకు అనుగుణంగా ప్రణాళికలను నెల్లూరు పట్టణాభివ ద్ధి సంస్థ(నుడా) తయారు చేసింది. అంతరవలయ రహదారి నిర్మాణానికి సంబంధించి పూర్తి వివరాల నివేదిక(డీపీఆర్) తయారు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రూ.కోటి వరకు ఖర్చు అవుతుందని అంచనా. జిల్లాతో పాటు పొరుగునే ఉన్న చిత్తూరు జిల్లా పరిధిలోని మండలాలు కలుపుకుని మొత్తం 1,644.17 చ.కి.మీల పరిధి ఉంది. ఇందులో అయిదు మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థ కలిపి 156 గ్రామాలు నుడా పరిధిలో ఉన్నాయి. 21 మండలాల పరిధిలోని గ్రామాలు నుడాలో కలిపారు.

మొదటి ప్రణాళిక

నుడా ఏర్పాటైన తర్వాత చిన్నచిన్న పార్కుల అభివద్ధి చేస్తున్నారు. ప్రధానంగా నెల్లూరు నగరం చుట్టూ అంతరవలయ రహదారి ఏర్పాటుచేయాలన్న ప్రతిపాదనను తెరపైకి తీసుకువచ్చారు. ఇటీవల జన్మభూమి కార్యక్రమంలో పాల్గొనటానికి సీఎం జిల్లాకు వచ్చిన సమయంలో అంతరవలయ రహదారి గురించి ప్రస్తావించారు. దీంతో పనులను వెంటనే ప్రారంభించటానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీనికి కనీసం రూ.180 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా. నుడా ఖర్చు తగ్గించుకునే యత్నాలు రహదారి మొత్తం నుడా




నిధులను వెచ్చించి చేసే కంటే ప్రత్యామ్నాయంగా జాతీయరహదారుల శాఖను ఇందులో భాగస్వామ్యం చేయాలన్న ఆలోచనలో ఉన్నారు. దీనివల్ల నుడాపై సుమారు 70–80 కోట్ల ఆర్థిక భారం తగ్గుతుందన్నది ఆలోచన. ప్రసుతం జాతీయరహదారి 565 పనులు దాదాపు పూర్తయ్యాయి. ఇప్పటికే అందుబాటులో ఉన్న జాతీయరహదారి 16 జిల్లా నుంచే వెళ్తుంది. దీంతో విజయవాడవైపు నుంచి కడప వెళ్లాల్సిన వాహనాలు ప్రస్తుతం నగరంలోకి వచ్చి.. మళ్లీ బుచ్చి మీదుగా కడప వైపు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. నేరుగా విజయవాడవైపు, చెన్నై వైపు వెళ్లే వాహనాలు సైతం నగరంలోకి రాకుండా అంతరవలయ రహదారి ఏర్పాటు చేస్తే నగరంపై వాహనాల రద్దీ తగ్గే అవకాశం ఉంటుంది. సాలుచింతల నుంచి నార్తురాజుపాలెం వైపు వెళ్లే విధంగా రోడ్డు నిర్మాణం ఉంటే రెండు జాతీయరహదారులు అనుసంధానం కావటానికి ఆస్కారం ఉంది. దీంతో విజయవాడ, చెన్నై, కడప ప్రాంతాలకు వెళ్లే భారీ వాహనాలు నగరంలోకి రాకుండా నేరుగా జాతీయరహదారి నుంచే వెళ్లటానికి ఆస్కారం ఉంటుంది. దీనికోసం భూసేకరణ చేసి అప్పగిస్తే సరిపోతుంది. దీనికి రూ.70 కోట్ల వరకు ఖర్చు అవుతుంది. నగరానికి తూర్పువైపు ప్రాంతాలను కలపటానికి వెంకటాచలం నుంచి అంతరవలయ రహదారి నిర్మించాలన్న ఆలోచనలో ఉన్నారు. దీనికి కనీసం రూ.100 కోట్ల వరకు ఖర్చు అవుతుంది. అంతరవలయ రహదారి నిర్మాణానికి రైతుల నుంచి లాండ్ల పూలింగ విధానంలో భూములను సేకరించాలని ప్రతిపాదించారు. దీనిపై ప్రభుత్వ అనుమతి కోసం పంపారు. ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చేప్పటికి డీపీఆర్‌లు సిద్ధంగా ఉంటే భూసేకరణ పక్రియను ప్రారంభించాలన్న ఆలోచనలో ఉన్నారు.

నుడాకు ప్రభుత్వ నిధులు...

నుడాకు రూ.10 కోట్ల మొత్తాన్ని విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నుడాలో వివిధ అభివ ద్ధి కార్యక్రమాల కోసం రూ.100 కోట్ల మొత్తాన్ని ప్రభుత్వం గతంలో ప్రకటించినా అందులో రూ.40 కోట్లను మ్రామే విడుదల చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ప్రతి మూడు నెలలకు రూ.10 కోట్ల వంతున విడుదల చేయాల్సి ఉంది. ఇందులో భాగంగా 2017–18 ఆర్థిక సంవత్సరం చివరి మూడు నెలలకు రూ.10 కోట్ల మొత్తాన్ని నుడాలో అభివ ద్ధి పనులకు వినియోగించటానికి వీలుగా ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారం నుడా పాలనా వ్యవహారాల కోసం రూ.10 కోట్ల మొత్తాన్ని మార్చి నెలాఖరులోగా విడుదల చేయించుకోవాల్సి ఉంది. ఇలా వచ్చిన నిధులతో ఎలాంటి పనులను చేపట్టాలనే దానిపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు నుడా వీసీ ఢిల్లీరావు చెప్పారు. ఆయన మాట్లాడుతూ నగరీకరణను వేగవంతం చేయటానికి వివిధ ప్రాజెక్టులను నుడా తయారు చేస్తోందన్నారు. నిధుల అందుబాటు భూములు ఆధారంగా ప్రణాళికలను వేగవంతం చేస్తామన్నారు. వివిధ రాష్ట్రాల్లో పట్టణాభివద్ధి సంస్థలు చేపట్టిన వినూత్న పథకాల గురించి అధ్యయనం చేశామని, వాటి ఆధారంగా ఇక్కడ కూడా ప్రణాళికలకు రూపకల్పన చేయనున్నట్లు చెప్పారు.


షూటింగ్‌లో అస్వస్థతకు గురైన అమితాబ్

ముంబయి నుంచి జోధ్‌పూర్ చేరిన వైద్యులు



జోధ్‌పూర్ : బాలీవుడ్ దిగ్గజ నటుడు అమితాబ్ బచ్చన్ అస్వస్థతకు గురయ్యా రు. అమీర్ ఖాన్ హీరోగా విజయ్ కృష్ణ ఆచార్య దర్శకత్వంలో 'థగ్స్ ఆఫ్ హిందూ స్థాన్' సినిమాలో అమితాబ్ కీలక పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో జరుగుతోంది. షూటింగ్ సమయంలో ఆయన అస్వస్థతకు గుర య్యారు. దీంతో ఆయనను హుటాహుటిని జోధ్‌పూర్‌లోని ఆసుపత్రికి తరలిం చారు. ఆయనకు చికిత్స తందించేందుకు ముంబయి నుంచి ప్రత్యేక వైద్య బృందం జోధ్‌పూర్ చేరుకుంది. ప్రస్తుతం ఆయనకు చికిత్స జరుగుతోంది. దీనిపై మరింత సమాచారం అందాల్సి ఉంది.

విపక్షాలకు సోనియా గాంధీ విందు సమావేశం



న్యూఢిల్లీ : బిజెపికి వ్యతిరేకంగా విపక్షాలను ఏకతాటిపైకి తెచ్చేందుకు కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ మంగళవారం రాత్రి విపక్షాలకు విందు సమావేశం ఏర్పాటు చేశారు. డిఎంకె, తృణమూల్, ఆర్జేడి, ఎస్పీ, వామపక్షాలతో పాటు యూపీఏ భాగస్వామ్య పక్షాలను ఆహ్వానించారు. పిఎన్‌బి స్కాం, రైతుల సమస్యలు, రాఫెల్ యుద్ధ విమానాల ఒప్పందంలో అక్రమాలు తదితర అంశాలపై మోడీ ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు ఈ సమావేశంలో ఓ వ్యూహాన్ని ఖరారు చేసే అవకాశం ఉంది. కాగా ఈ విందులో ఎన్సీపీ అధ్యక్షుడు శరద్ పవార్, నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా, బీఎస్పీ నేత సతీశ్ మిశ్రా, ఎస్పీ నేత రాంగోపాల్, ఆర్జేడీ నేతలు అజిత్ సింహ, తేజస్వి యాదవ్, డీఎంకే నేత కనిమొళి, సీపీఎం నేత మహ్మద్ సలీం, సీపీఐ నేత డి.రాజా, అజ్మల్ (ఎఐయుడిఎఫ్), తృణమూల్ నేత సుదీప్ బందోపాధ్యాయ్, ఇతర పార్టీల నేతలు శరద్ యాదవ్, జితన్ రాం మాంజీ, బాబూలాల్ మరాండి, హేమంత్ సోరెన్ తో పాటు ఆయా పార్టీల నేతలు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, ప్రతిపక్ష నేతలు మల్లిఖార్జున ఖర్గే, ఆజాద్ కూడా హాజరయ్యారు. ఈ విందుకు 19 పార్టీల నేతలు హాజరయ్యారని కాంగ్రెస్ పార్టీ నేతలు వెల్లడించారు. యూపీఏ భాగస్వామ్య పక్షాల మధ్య స్నేహపూర్వక వాతావరణం, చర్చల కోసం విందు ఇచ్చినట్టు తెలిపారు.

కాశ్మీర్ రాజకీయ అంశం కాదని నోరు పారేసుకున్న మంత్రి ఊడిన పదవి

శ్రీనగర్ : జమ్ము కాశ్మీర్ రాజకీయ అంశం కాదన్నందుకు ఓ మంత్రి పదవి ఊడింది. ఢిల్లీలో ఈ నెల 9న నిర్వహించిన పీహెచ్‌డీ చాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశంలో పాల్గొన్న కాశ్మీర్ ఆర్థిక శాఖ మంత్రి డాక్టర్ హసీబ్ డ్రబు మాట్లాడుతూ, 'నాకు తెలిసినంత వరకు జమ్ముకశ్మీర్ రాజకీయ అంశం కాదు. కానీ, దీనిని గత 70 ఏళ్లుగా రాజకీయం చేస్తున్నారు' అని పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ముఖ్యమంత్రి మెహ బూబా ముఫ్తీ ఢిల్లీ నుంచి తిరిగి రాగానే గవర్నర్ ఎన్ఎన్ వోహ్రాకు లేఖ రాశారు. మంత్రివర్గం నుంచి ఆయనను తొలగిస్తున్నట్టు అందులో పేర్కొ న్నారు. స్పందించిన గవర్నర్ తిరిగి సీఎంకు లేఖ రాస్తూ ఆమె అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్నట్టు తెలిపారు. డ్రబు వ్యాఖ్యలపై అధికార పార్టీతో పాటు, ప్రతిపక్షాలు, వేర్పాటు వాద నేతలు, వాణిజ్య వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. దీనిపై వివరణ ఇవ్వాల్సిందిగా డ్రబును పీడీపీ ఉపాధ్యక్షుడు సర్తాజ్ మద్ని ఆదేశించారు. అనంతరం కేబినెట్ నుంచి ఆయనను తప్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

నిత్యమూ తప్పు అంటగట్టే భర్తతో ఉండలేనంటూ తనువు చాలించిన విప్రో ఉద్యోగిని



బెంగళూరు : నిత్యమూ వివాహేతర బంధం ఉందని అనుమానించి, హింసించే భర్తతో ఉండలేనని భావించిన ఓ యువతి బలవంతంగా తన ప్రాణాలు తీసుకుంది. మరిన్ని వివరాల్లోకి వెళితే, బెంగళూరు భువనేశ్వరి నగర్‌లో విజయ్ కిరణ్, తులసి అనే దంపతులు నివాసం ఉంటున్నారు. తులసి విప్రో కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. నిత్యమూ భార్య ప్రవర్తనను అనుమానించే విజయ్ ఆమెను వేధిస్తుండేవాడు. గతంలో పలు మార్లు వీరిద్దరి మధ్య గొడవలు జరిగాయి. ఆదివారం కూడా తులసి శీలాన్ని శంకించేలా మాట్లాడడంతో ఇద్దరి మధ్యా వాగ్వాదం జరిగింది. భర్త ప్రవర్తనతో తీవ్ర మనస్తాపం చెందిన ఆమె అదే రోజు రాత్రి తన గదిలోకి వెళ్లి ఫ్యాన్‌కు ఉరేసుకుంది. ఎంత సేపు పిలిచినా పలక్కపోవడంతో ఆమె భర్త విజయ్ తలుపులు బద్దలు కొట్టి ఆమెను కిందకు దించి ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆమె మృతి చెందినట్టు డాక్టర్లు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు విచారణ ప్రారంభించారు.

బాహుబలి రచయితతో ఆరెస్సెస్‌పై బీజేపీ సినిమా



న్యూఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా సంచ లనం సృష్టించిన రాజమౌళి అద్భుతం 'బాహుబలి' సినిమాకు కథను అందిం చిన విజయేంద్ర ప్రసాద్‌తో బీజేపీ ఓ సినిమా చేయనున్నట్టు సమాచారం. ఆరెస్సెస్‌పై నిర్మిస్తున్న ఈ సినిమాకు 100 కోట్ల రూపాయల వరకు బీజేపీ పెట్టుబడిగా పెట్టనున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) ఇప్పటి వరకు ఎదుర్కొన్న ఇబ్బందులు, సాధించిన విజయాలు, ఆరెస్సెస్ గొప్పతనాన్ని ఈ సినిమాలో చూపించనున్నారు. ఇందుకు సంబంధి ంచిన కథ కోసం విజయేంద్ర ప్రసాద్‌ను బీజేపీ ఇప్పటికే సంప్రదించినట్టు తెలుస్తోంది. అంగీకరించిన ఆయన కథా రచనను ఇప్పటికే మొదలుపెట్టినట్టు వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. ఈ సినిమాలో బాలీవుడ్‌కు చెందిన పలువురు అగ్ర తారలు నటించ నున్నట్టు తెలుస్తోంది. విజయేంద్ర ప్రసాద్ ప్రస్తుతం క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందిస్తున్న 'మణికర్ణిక' కోసం పని చేస్తున్నారు. రాణి లక్ష్మీబాయి జీవిత కథ ఆధారంగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో కంగనా రనౌత్ ముఖ్య పాత్ర పోషిస్తోంది.

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్‌కు అనూహ్య శిక్ష



మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేశారు. జానారెడ్డితోపాటు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, భట్టివిక్రమార్క, జీవన్‌రెడ్డి, గీతారెడ్డి, చిన్నారెడ్డి, డీకే అరుణ, పద్మావతి, టి.రామ్మోహన్‌రెడ్డి, డి.మాదవరెడ్డి, వంశీచంద్‌లపై సస్పెన్షన్‌వేటు వేశారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సంపత్‌కుమార్‌ల సభ్యత్వాలు రద్దు చేశారు. ఈ బడ్జెట్ సమావేశాలు ముగిసేవరకూ బహిష్కరణ ఉంటుందని స్పీకర్ ప్రకటించారు.

అనంతరం సస్పెండైన సభ్యులు సభను వీడాలని స్పీకర్ కోరారు. మండలి ఛైర్మన్‌పై జరిగిన దాడి చూసి తాను షాక్‌కు గురయ్యానని పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాల తెలంగాణ శాసనసభ చరిత్రలో ఈ ఘటన ఓ మచ్చగా నిలిచిపోతుందని అన్నారు. అంతకుముందు సభలో మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ నిన్నటి అరాచక చర్యను తీవ్రంగా ఖండించారు.

కాంగ్రెస్ సభ్యులపై వేటు ఏకపక్ష నిర్ణయం: సండ్ర

బీఏసీ సమావేశం మరోసారి నిర్వహించి కాంగ్రెస్ సభ్యులపై చర్యలు తీసుకుని ఉంటే బాగుండేదని టీడీపీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. అసెంబ్లీలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చర్యలను తమ పార్టీ సమర్థించడంలేదని.. కానీ ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం మాత్రం తగదన్నారు. సీనియర్ శాసనసభ్యుడు, ప్రతిపక్ష నేత జానారెడ్డిని కూడా సస్పెండ్ చేయడం సరైన చర్య కాదని అభిప్రాయపడ్డారు. సభలో తనకు మాట్లాడే అవకాశం కల్పించలేదని సండ్ర ఆక్షేపించారు. దీనిపై తాను స్పీకర్ వద్ద నిరసన తెలుపుతానన్నారు. ప్రజాస్వామ్యంతో ప్రభుత్వానికి ఎంత బాధ్యత ఉంటుందో ప్రతిపక్షాలకు అంతే బాధ్యత ఉంటుందని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ చర్యలకు నిరసనగా వాకౌట్ చేస్తున్నట్లు ప్రక టించారు.

పార్లమెంట్‌లో ఒక నీతి.. అసెంబ్లీలో ఒక నీతా?: కిషన్‌రెడ్డి

తెలంగాణ అసెంబ్లీ నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడం స్పీకర్ ఏకపక్ష నిర్ణయమని బీజేపీ నేత కిషన్‌రెడ్డి అన్నారు. స్పీకర్ నిర్ణయానికి అందరి అమోదం ఉందనడం పెద్ద తప్పుగా ఆయన అభివర్ణించారు. శాసనసభలో జరిగిన ఉదంతంపై అందరి అభిప్రాయాలు తీసుకొని నిర్ణయం తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డారు. సభా మర్యాదలు, గౌరవాలు అంటున్న టీఆర్ఎస్ నేతలకు ఎంపీ కవిత లోకసభలో స్పీకర్ మొహంపై ఫ్లకార్డులు పెట్టడం సరైందేనా అని ప్రశ్నించారు. టీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్‌లో ఒక నీతి, అసెంబ్లీలో మరొక నీతి ఆచరిస్తుందని మండిపడ్డారు. రాష్ట్ర శాసన సభ్యుల హక్కులకు భంగం కలిగితే సహించేది లేదని కిషన్ రెడ్డి హెచ్చరించారు.

ప్రతిపక్షనేత జానారెడ్డి కుర్చీలో నుంచి లేవకపోయినా సస్పెండ్ చేయడం సబబుకాదన్నారు. కాంగ్రెస్ సభ్యుల సస్పెన్షన్ అత్యంత హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు.ఇందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించి, సభనుంచి వెళ్లిపోయారు.

అరాచకాన్ని సహించం

బాధ్యత ప్రతి సభ్యునిపై ఉందని సీఎం కేసీఆర్ చెప్పారు. కాంగ్రెస్ సభ్యుల సస్పెన్షన్ కఠిన నిర్ణయమే... అయినా తప్పదని తెలిపారు. కాంగ్రెస్ సభ్యులు సభలో చేసిన రచ్చ అంతా టీవీల ద్వారా ప్రపంచమంతా చూసిందన్నారు. హెడ్‌సెట్ తగిలి మండలి ఛైర్మన్ కన్నుకు దెబ్బ తగిలితే ఆయన నాటకమాడుతున్నారంటూ కాంగ్రెస్ నేతలు ఆరోపణలు చేయడం సిగ్గచేటన్నారు

నేను అక్కడే చచ్చిపోతానని విష ప్రచారం చేశారు

తెలంగాణపై కాంగ్రెస్ పార్టీ కక్షపూరితంగా వ్యవహరిస్తోందని సీఎం కేసీఆర్ ఆరో పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన ఐదు రోజులకే కాంగ్రెస్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తూ తన దిష్టిబొమ్మలను దహనం చేశారని, ప్రధానిని కలవడానికి తాను వెళ్తే దుష్ప్రచారం చేశారని అసెంబ్లీలో కేసీఆర్ గుర్తు చేశారు. నాకు ఏదో జబ్బు వచ్చినట్టు.. అందుకే అమెరికాకు పోతున్నట్టు.. కేసీ ఆర్ అక్కడే చచ్చిపోతాడన్నట్టు నాలుగు సంవత్సరాలుగా నాపై విషపూరిత ప్రచా రం చేస్తున్నారు. ఇన్నేళ్లా?.. వినడానికే బాధనిపిస్తోంది అధ్యక్షా! అంటూ సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించారు.నాలుగేళ్ల నుంచి టీఆర్ఎస్ ప్రభుత్వం హయాం లో శాంతిభద్రలు బ్రహ్మాండంగా ఉన్నాయని, అన్ని వర్గాలకు రక్షణ ఉందని, దీన్ని చూసి ఓర్వలేక తాము అరచకాలు సస్పష్టిస్తామని విపక్షాలు అంటే సభలోపల కానీ, బయట కానీ తాము కఠిన నిర్ణయాలు



తీసుకుంటామని, అరాచక శక్తుల పీచమణ చడంలో తమ ప్రభుత్వం వెనకడుగు వెయ్యబోదని కేసీఆర్ హెచ్చరిం చారు.


జానారెడ్డి ఏం చేశారో మీకు తెలుసా? ...

శాసనసభలో సీఎం కేసీఆర్, బీజేపీ ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి మధ్య మాటల యుద్ధం చోటు చేసుకుంది. సభ నుంచి జానారెడ్డిని సస్పెండ్ చేయడం సరికాదు అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. జానారెడ్డిని సస్పెండ్ చేయడాన్ని ఖండిస్తున్నామని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కిషన్‌రెడ్డి వ్యాఖ్యలపై సీఎం కేసీఆర్ స్పందించారు. నిన్న జానారెడ్డి ఏం చేశారో మీకు తెలుసా? మా దగ్గర రిపోర్టులు లేవా? ఉట్టిగానే సస్పెండ్ చేస్తామా? జానారెడ్డిపై తమకు గౌరవం లేదా? అని కిషన్‌రెడ్డిని ఉద్దేశించి సీఎం ప్రశ్నల వర్షం కురిపించారు. నిన్న జరిగిన ఘటనను కిషన్‌రెడ్డి సమర్థించాలనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. తామంతా మౌనం పాటించాలా? అని అడిగారు. ప్రజా జీవితంలో ఇలాంటి ఘటనలు సిగ్గుచేటు అని పేర్కొన్నారు. జానారెడ్డిని అందరికంటే ఎక్కువగా గౌరవించింది తానేనని సీఎం స్పష్టం చేశారు. సిద్ధాంతాలను వీడి ఏకమవుతామంటే తాము చేసేదిమీ లేదన్నారు. 2/3 సభ్యుల ఆమోదంతో సభ నిర్ణయం తీసుకుందని సీఎం తెలిపారు.

సభ తీసుకున్న నిర్ణయాన్ని ప్రతి సభ్యుడు గౌరవించాలని కోరారు. అటువైపే ఉన్న ముగ్గురు సభ్యులు సభ నడిపిస్తామంటే ఎలా? అని ప్రశ్నించారు. ఇటువైపు ఉన్న 90 మంది సభ్యులు మాట్లాడకుండా ఉండాలా? అని సీఎం కేసీఆర్ అడిగారు. ఇంతటితో ఈ చర్చకు ఫుల్‌స్టాఫ్ పెట్టి సభా కార్యక్రమాలను కొనసాగించాలని స్పీకర్ మధుసూధనాచారిని సీఎం కోరారు.

చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించండి

తెలంగాణ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ ఐక్యవేదిక విజ్ఞప్తి



హైదరాబాద్: చట్టసభల్లో తమ సామాజిక వర్గానికి ప్రాతినిథ్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ ఐక్యవేదిక విజ్ఞప్తి చేసింది. బీసీ ల్లో తమ కులం బాగా వెనుకబడి ఉందని.. తమను చట్టసభకు పంపించడం ద్వారా సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా పైస్థాయికి తీసుకురావాలని కోరింది. ఈ మేరకు నాయీ బ్రాహ్మణ ఐక్యవేదిక అధ్య క్షుడు లింగం నాయీ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ఉన్న 12 లక్షల మంది నాయీ బ్రాహ్మణులు అన్ని రకాలుగా వెనుబడి ఉన్నారని తెలిపారు. ఇప్పటివరకు తమ కులానికి చెందిన వారెవరూ చట్టసభల్లో అడుగుపెటలేదని గుర్తు చేశారు. ఒక్కసారి కూడా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ కాలేదని వెల్లడించారు. ఇతర వెనుక బడిన కులాల కు అవకాశం కల్పించినట్టుగానే తమకు కూడా అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు(కేసీఆర్)కు విజ్ఞప్తి చేశారు. నాయీ బ్రాహ్మణులను శాసనమండలి, రాజ్యసభకు నామినేట్ చేసి న్యాయం చేయా లని లింగం నాయీ కోరారు. రాజకీయంగా తమ కులానికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని, నామినేటెడ్ పదవుల్లో నాయీబ్రాహ్మణులకు తగిన ప్రాతినిథ్యం కల్పించాలన్నారు.

మొదటి పేజీ తరువాయి

22 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలకు

హైకోర్టు నోటీసులు



మంగళవారం నాడు విచారణ చేపట్టింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలతో పాటు ఏపీ అసెంబ్లీ కార్యదర్శి, న్యాయశాఖ కార్యదర్శికి నోటీసులు జారీ చేసిన న్యాయస్థానం, తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. ఇదిలావుంటే పార్టీ ఫిరాయించి మంత్రి పదవులు పొందిన ఎన్.అమర్‌నాథ్ రెడ్డి, సుజయ కృష్ణ రంగారావు, చిదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, భూమా అఖిలప్రియలకు రాజ్యాంగం ప్రకారం ఆ పదవుల్లో కొనసాగే అర్హత ఎంతమాత్రం లేదని, అందువల్ల వారి మంత్రి పదవులను రద్దు చేయాలని కోరుతూ అన్నా వెంకట రాంబాబు తన ప్రజా ప్రయోజన వ్యాజ్యంలో పేర్కొన్నారు. ఫిరాయింపుదారులు ఎమ్మెల్యేలుగా కొనసాగేందుకు అర్హులు కారని, ఎమ్మెల్యేగా కొనసాగుతున్న ఒక్కొక్కరికి రోజుకు రూ.500 చొప్పున పెనాల్టీ విధించాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు. ఈ వ్యాజ్యం తేలేవరకూ మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా కొనసాగకుండా ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని అభ్యర్థించారు.

రుణమాఫీపై బాబు మోసం



వస్తే వడ్డీలేని రుణాలను రైతులకు ఇస్తామని జగన్ హామీ ఇచ్చారు. అలాగే ప్రతియేటా పెట్టుబడి మొత్తం కిందట ఖరీఫ్ ప్రారంభంలో 12,500 రూపా యల మొత్తాన్ని రైతులకు అందజేస్తామని జగన్ ప్రకటించారు. ప్రజాసంకల్ప యాత్ర 112వ రోజు షెడ్యూల్‌ను వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం మంగళవారం మీడియాకు విడుదల చేశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బుధవారం ఉదయం బాపట్ల నియోజకవర్గం ఈతేరు శివారు నుంచి పాదయాత్రను ప్రారంభిస్తారు. అక్కడ నుంచి చుందూర్‌పల్లి మీదుగా ములకుదురు చేరుకొని పార్టీ జెండాను ఆవిష్కరిస్తారు. అనంతరం మాచవరం క్రాస్ రోడ్డు మీదుగా చింతలవూడి చేరుకొని పార్టీ జెండాను ఎగురవేస్తారు.11 గంటలకు భోజన విరామం తీసుకుంటారు. అనంతరం మధ్యాహ్నం 2.45 గంటలకు పాదయాత్ర తిరిగి ప్రారంభమౌతుంది. అక్కడి నుంచి పొన్నూరు ఐస్లాండ్ సెంటర్ చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వైఎస్ జగన్ ప్రసంగిస్తారు. అనంతరం సాయంత్రం 5.30 గంటలకు పాదయాత్రను ముగిస్తారు.

9 మంది కమాండోలు మృతి

దర్మేంద్రసింగ్, హెచ్ఎస్ చంద్రలు ఉన్నట్లు చత్తీస్‌ఘడ్ పోలీసులు తెలిపారు. సుకుమా జిల్లా గొల్లపల్లి కిస్టారం పోలీసు స్టేషన్ పరిధిలో ఈ సంఘటన చోటుచేసుకుంది. మావోల సంచారం ఉన్నదన్న సమాచారంతో గాలింపు చర్యలు చేపట్టిన కోబ్రాల రాకను పసి గట్టిన మావోయిస్టులు ముందుగా మందుపాతర పేల్చారు. అనంతర జరిపిన కాల్పుల్లో కోబ్రాలు మృతిచెందటం చర్చనీయాంశమైది.ఇటీవల కాలంలో పోలీసులకు ఇంత ఎదురు దెబ్బతగల లేదు. పైగా మావోల వేరివేతకోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోబ్రాలును కోల్పువటం పోలీసు వర్గాల్లో కలవరం కల్గించింది. ఇటీవల జరిగిన సంఘటనకు ప్రతీకార చర్య ఉంటుందని బావించినప్పటికి ఇంత తొందరగా జరుగుతుందని ఊహించలేకపోయారు. సరిగ్గా పదిరోజుల క్రితం బీజాపూర్ జిల్లాలోని కాంకేర్‌పూజారిలో పోలీసులు జరిపిన ఎన్‌కౌంటర్‌లో 10 మంది మావోయిస్టు యాక్షన్ టీమ్ సభ్యులు మృతిచెందారు. దీనిపై మావోల అధికార ప్రతినిధి జగన్ పేరుతో ప్రతీకారం తీసుకుంటామని ఒక లేఖను కూడా విడుదల చేశారు. చనిపోయిన బాడీలతో పాటు గాయ పడిన వారిని చత్తీస్‌ఘడ్ రాజధాని రాయపూర్‌కు ప్రత్యేక హెలికాప్టర్‌లో తరలించారు. సంఘటన జరిగిన ప్రాంతానికి



పెద్ద ఎత్తున చేరుకున్న పోలీసులు బలగాలు గాలింపు చర్యలు చేపట్టాయి. అటవీప్రాంతాన్ని జల్లెడపడుతున్నాయి. ఇందుకోసం ఆధునాతన టెక్నాలజీని కూడా ఉపయోగిస్తున్నారు. మావోయిస్టుల కదలికలపై ఘట్టి నిఘా వేశారు.



ఎస్ఎస్‌సీ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలి

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : మార్చి 15 నుండి ఏప్రిల్ 2 వరకు జరిగే పదవతరగతి పబ్లిక్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి శ్రీమతి చైతన్య జైనీ సూచించారు. జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో జరిగిన ముఖ్య పర్యవేక్షకులు, డిపార్ట్‌మెంట్ అధికారులకు శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఈ కింది సూచనలు చేశారు. విద్యార్థులు మందురోజే పరీక్షా కేంద్రమునకు వెళ్లి రవాణా ఏర్పాట్లను చూసుకోవాలి. ప్రతి రోజు గంట ముందుగానే అనగా ఉదయం గం॥ 8.30 నిమిషాలకు పరీక్షా కేంద్రమునకు చేరుకోవాలి. ప్రతి రోజు హాల్ టికెట్టును తమ వెంట తీసుకురావాలి. స్వంత రైటింగ్ ప్యాడ్ తెచ్చుకో రావాలి. సెల్‌ఫోన్లు, పేజర్లు, ఎలక్ట్రానిక్ వస్తువు లను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించబడవు. పరీక్ష ప్రారంభమైన తర్వాత 5 నిమిషముల వరకే అనగా గం॥ 9.35 నిమిషముల వరకే విద్యార్థులను పరీక్షా కేంద్ర ము లోనికి అనుమతిస్తారు. గం॥ 9.35 నిమిషము ల తర్వాత ఎట్టి పరిస్థితిలోను పరీక్ష కేంద్రములోనికి అనుమతించరు. పరీక్ష ఉదయం గం॥ 9.30 నుండి మధ్యాహ్నం గం॥12.15 నిమిషముల వరకు జరుగుతుంది. ద్వితీయ భాష (హిందీ) ఉదయం గం॥ 9.30 ల నుండి గం॥ 2.45 నిమిషముల వరకు వుంటుంది. పరీక్షా సమయం పూర్తయ్యేవరకు ఎవరిని పరీక్షా కేంద్రమునుండి బయటకి అనుమతించరు. బార్ కోడింగ్ అమలులో వున్నందున ఓఎమ్మార్ షీట్ డ్యామేజ్ కాకుండా చూసుకోవాలి. ఓఎమ్మార్ షీట్‌పై ప్రధాన జవాబు పత్రం సంఖ్య మొత్తం అదనపు జవాబు పత్రముల సంఖ్య, రూం నెంబరు మాత్రమే వ్రాయాల్సివుంటుంది. ఇంటర్‌నెట్ నుండి డౌన్‌లోడ్ చేసిన హాల్ టికెట్లు కూడా అనుమతిస్తారు. విద్యార్థులకు ఏమైన అనుమానాలున్న యెడల జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయర్ 08684224568ను సంప్రదించాలి.

ఖమ్మంలో టిఆర్ఎస్ గాలి వీస్తుందా?


- సర్వేల్లో నిజమెంత?
- అభ్యర్థులకు నిద్రపట్టని వైనం
- ఖమ్మం జిల్లాలో టిఆర్ఎస్‌కు ఎన్ని సీట్లు?
- అభ్యర్థుల మార్పు అనివార్యమా?
- మంత్రి పార్లమెంట్‌కు వెళ్లటం ఖాయమేనా?
- ఎంపి ఎమ్మెల్యేగా పోటీ చేయనున్నారా?



ఖమ్మం, సూర్య ప్రతినిధి : ఎన్నికలు దగ్గరపడుతుండటంతో సర్వేల పేరుతో రోజుకు ఎదో ఒక వార్త హల్చల్ చేస్తుంది. మరో యేడాది అనేది రాజకీయ పార్టీలకు అతి తక్కువ సమయమే. అందుకే రానున్న ఎన్నికల కోసం ఇప్పటి నుంచి ఎత్తులు, పైఎత్తులు వేస్తున్నారు. వ్యూహాలు రచిస్తున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు రకరకాల పాట్లు పడుతున్నారు. అసలు సర్వేల్లో నిజమెంత? అయినప్పటికి అభ్యర్థులకు నిద్రపట్టడంలేదు. ఉమ్మడి జిల్లాలో టిఆర్‌యస్ ఎన్ని సీట్లు గెలుచుకుంటుంది? కొంత మంది అభ్యర్దులను మార్చే ఆవకాశం ఉందా? ఉంటే వారు ఏవరు? ఇద్దరు మార్పు తప్పదంటు న్నారు. ఆ ఇద్దరు ఏవరు? మంత్రి పార్లమెంట్‌కు పోటిచేయటం ఖాయమేనా? ఇది నిజమేనా? ఎంపి ఎమ్మెల్యేగా పోటిచేయనున్నారా. ఇందులో వాస్తవ మెంత? అనే సందేహాలు కలుగుతున్నాయి. తెలుగుదేశంకు చెందిన సత్తుపల్లి శాసనసభ్యుడు వెంకటవీరయ్య రెండు నెలల నుంచే సైకిల్ యాత్రలు చేపట్టగా, ఖమ్మంలో పువ్వాడ అజయ్ ఇంటింటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంతో కాలనీల్లో తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో టిఆర్ఎస్‌కు ఎదురుగాలి వీస్తుందనే ప్రచారం ఒకవైపు జరుగుతుండగా లేదు టిఆర్ఎస్ ఘనవిజయం సాధిస్తుందని మరికొన్ని సర్వేలు చెబుతున్నాయి. సర్వేలతో అభ్యర్దుల గుండెల్లో వణుకు పుట్టిస్తున్నాయి. అసలు సర్వేల్లో నిజమెంత అనే విషయంపై విస్తృత చర్చజరుగుతుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మాత్రం టిఆర్‌యస్ అనుకూల, వ్యతిరేక సర్వేల్లో టిఆర్‌యస్ గాలి వీస్తుందనే ప్రచారం జరుగుతుంది. అందుకు కారణం లేక పోలేదు. వాస్తవంగా కాంగ్రెస్‌కు సరైన నాయకత్వం లేదు. పైగా ఇంత వరకు ఎవరు పోటి చేస్తారనే దాంట్లో స్పష్టతలేదు. దీంతో సహజంగానే అన్నీ అనుకులంగాఉన్న అధికార టిఆర్‌యస్ పార్టీకి ఖమ్మంజిల్లా అనుకూలంగా ఉంటుందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇటీవల జరిగిన రెండు సర్వేలు టిఆర్‌యస్‌కు 48 కాంగ్రెస్‌కు 52 సీట్లు వస్తాయని చెప్పగా మరో సర్వే టిఆర్‌యస్‌కు 36 కాంగ్రెస్‌కు 53 సీట్లు వస్తున్నుట్లుగా చెబుతుందని సోషల్ మీడియాలో వచ్చిన వార్తలు ప్రభుత్వాన్ని కంగుతినిపిస్తున్నాయి. ప్రభుత్వ అనుకూల సర్వే, ప్రతికూల సర్వే పేరుతో, సర్వేల వార్తలు వైరల్ అవుతూ హల్చల్ చేస్తున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ తాను రెండు సర్వేలు చేయించగా ఒక దానిలో 103, మరో సర్వేలో 106 సీట్లు టిఆర్‌యస్‌కు వస్తాయని వచ్చిందని మీడియా సమావేశంలోంలోనే తెలిపారు. మరొక సర్వేలో ఇప్పుడున్న 119 నియోజకవర్గాల్లో ఉన్న ఎమ్మెల్యేల్లో కేవలం 40 మంది మాత్రమే తిరిగి గెలిచే ఆవకాశాలు ఉన్నట్లు చెబుతుంది. దీంతో సర్వేలు మరింత వేడెక్కాయి. ఎక్కడ చూసినా ఇదే చర్చ. రాజకీయా విశ్లేషణలు, గ్రామాల్లో రచ్చబండలపై చర్చలు విఫరితంగా జరుగుతున్నాయి. ఎవరు గెలుస్తారు? ఎవరు ఓడిపోతారు? అనే వాటిపై ప్రధానంగా చర్చలు కేంద్రికృతం అవుతున్నాయి. దీంతో ఫలితాలు ఏలా ఉన్నా ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్ది ఎమ్మెల్యేలు,ఎంపిలకు నిద్రప్టడంలేదు. గత నాలుగు సంవత్సరాలుగా సంవత్సరాలుగా ఎదో విధంగా నెట్టకొచ్చినా రానున్న కాలం గడ్డుకాలమనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఖమ్మం జిల్లాలో మాత్రం టిఆర్‌యస్‌కు సర్వేల్లో అనుకూలంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇది ఎంతవరకు నిజం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో టిఆర్‌యస్‌కు బలం పెరిగినప్పటికి మరి ఐదు సీట్లు గెలుస్తుందా? అనే సందేహాలు కలుగుతున్నాయి. 2014 ఎన్నికల్లో రాష్ట్రం అంతటా టిఆర్‌యస్ గాలి వీచినప్పటికి ఖమ్మంలో మాత్రం కాంగ్రెస్, వైకాపాలవైపు మొగ్గింది. టిఆర్‌యస్ ఒక్క కొత్తగూడెం సీటుతోనే సరిపెట్టుకుంది. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా టిఆర్‌యస్‌కు అనుకులంగా ఉంటుందని సర్వేలు హల్చల్ చేస్తుండటంతో టీఆర్‌యస్ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తుండగా, విపక్షాలు మాత్రం ఖమ్మం జిల్లాలో టిఆర్ఎస్‌కు భంగపాటు తప్పదని అంటున్నాయి. నిరుద్యోగ జేఏసి పేరుతో రెండు సర్వేలు జరగ్గా రెండింటిలోనూ టిఆర్‌యస్‌కు ఖమ్మంజిల్లాలో ఐదు అసెంబ్లీ సీట్లు వస్తాయని చెప్పగా , ప్రభుత్వం అనుకుల సర్వే మాత్రం ఉమ్మడి జిల్లాలోని 10 అసెంబ్లీలో కనీసం 8 స్థానాల్లో విజయఢంకా మోగిస్తామని చెబుతుంది. సర్వేల పేరుతో వస్తున్న రిపోర్టులు ప్రజాప్రతినిధులను మరింత కంగు తినిపిస్తున్నాయి. రాష్ట్రంలో అప్రతీహతంగా ఉరకలు వేస్తున్నట్లు కనబడుతున్న టిఆర్‌యస్‌కు 2019 ఎన్నికలు అగ్నిపరీక్షగా మారనున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనుకులంగా ఉన్నట్లు ఆ సర్వే సారాంశం. నిజంగా టిఆర్‌యస్‌కు అనుకులంగా ఉంటుందా? ఉంటే రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలకు ఇక్కడ ఉన్న తేడా ఏమిటి? ఎందుకు ఖమ్మం జిల్లా ప్రజలు టిఆర్‌యస్‌ను ఆదరిస్తారు. అనే చర్చలు కూడా జోరందుకున్నాయి. 2016లో ఒక సర్వే జరగగా బిజెపికి కొంత అనుకూలంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది మరిన్ని సర్వేసంస్థలు రంగంలోకి దిగాయి.కేసీఆర్ సర్వే, ఉస్మానీయా విద్యార్దులు నిర్వహించిన సర్వేతో పాటు ఇటీవల ఇక ఆన్‌లైన్ లైన్‌మీడియా సంస్థ కూడా సర్వే నిర్వహించింది. ప్రత్యేకించి ఉమ్మడి ఖమ్మంజిల్లాలో 10 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉండగా వాటిలో ,పాలేరు, ఖమ్మం, కొత్తూగూడెం, నియోజకవర్గాలో టిఆర్‌యస్ గెలుసుకునే ఆవకాశాలు ఉన్నట్లు సర్వేవెల్లడించినట్లు సమాచారం. గత ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ నుంచి వైయస్ఆర్ కాంగ్రెస్ అభ్యర్ధిగా పోటిచేసి గెలిచిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి టిఆర్‌యస్ తీర్ధం పుచ్చుకున్నారు. ఆయన వ్యవహరశైలి ప్రజలను ఆకట్టుకోగలిగేదే అయినప్పటికి పార్టీ మారారనే అపవాదు ఉంది. దాన్నినుంచి బయటపడేందుకు ఆయన సన్నద్ధమౌతున్నారు. ఆయన ఈ సారి ఖమ్మం పార్లమెంట్‌కు పోటిచేస్తారా? లేదా? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఆయన మాత్రం తాను టిఆర్‌యస్‌లో చేరిన సందర్భంగా తిరిగి ఖమ్మం పార్లమెంట్ నుంచే ఆవకాశం కల్పిస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ మాట ఇచ్చినట్లుగా చెబుతున్నారు. అయితే ఈసారి కేసీఆర్ మూడవ కూటమికి తానే నాయకత్వం వహిస్తానని చెప్పటంతో ఖమ్మం ఎంపిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావును పోటికి దించాలనే ఆలోచన కూడా చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఎంపి శ్రీనివాసరెడ్డిని కొత్తగూడెంలేదా పాలేరు నుంచి ఎమ్మెల్యేగా పోటిచేయించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. అయితే మంత్రి తుమ్మల దీనికి ఒప్పుకుంటారా? లేదా? అనే సందేహాలు కలుగుతున్నాయి. పాలేరు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నియోజకవర్గలో నిరంతరం పర్యటిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారు. తీవ్ర కరువు మండలంగా ఉన్న తిర్మలాయపాలెంకు భక్త రామదాసు ప్రాజెక్టు ద్వారా నీటిని తరలించిన అపరభగీరధుడుగా ప్రశంసలను అందుకున్నప్పటికి పాలేరు నుంచి ఏటువంటి కేటాయింపులు లేకుండానే నీటిని తరలించటంపై నియోజకవర్గంలోని మిగతా ప్రాంతం వారికి ఆగ్రహం తెప్పించే ఆంశంగా మారింది. సర్వే ఏలా ఉన్నా తుమ్మలపట్ల నియోజక వర్గంలో మిశ్రమ స్పందన వ్యక్తం అవుతుంది. అయితే ఆయన గెలుపుపై మాత్ర సర్వేలో సానుకూల అభిప్రాయాలే వచ్చినట్లు తెలుస్తుంది. వైరా ఎమ్మెల్యే బానోత్‌మదన్‌లాల్ మొదటి రెండు సంవత్సరాలు కొద్దిగా వెనకబడి ఉన్నా తన వ్యవహరశైలిని మార్చుకోవటంతో పాటు నిత్యం నియోజక వర్గంలో పర్యటిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. ఆయన ఈ సారికూడా గెలుస్తారనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి . ఖమ్మం నుంచి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్‌పై గెలుపొందిన పువ్వాడ అజయ్‌కుమార్ అనంతరం టిఆర్‌యస్‌లో చేరారు. ముఖ్యమంత్రి తనయుడు కేటీఆర్‌తో తనకున్న స్నేహంతో అధిక నిధులు తెవడమే కాకుండా నియోజకవర్గంలోని టిఆర్‌యస్‌పై మంచి పట్టుసాధించారు.ఖమ్మంకు ఐటిహబ్, నూతన బస్‌స్టేషన్ ,పోలీస్ కమీషనరేట్ లకారం టాంక్‌బండ్ ఏర్పాటు లాంటివి సాధించటంలో ఆయన కృషి ఉంది. అయితే పట్టణ ప్రజలు ఎప్పుడు ఎవరిని ఆదరిస్తారో తెలియని పరిస్థితి ఉంది. గతంలో మంచికంటి రాంకిషన్‌రావు, పువ్వాడ నాగేశ్వరరావులు మాత్రమే ఇక్కడ నుంచి రెండుసార్లు విజయం సాధించారు. ప్రస్తుతం డైనమిక్ గా దూసుకుపోతున్న అజయ్‌కుమార్‌కు ప్రధానంగా కార్పొరేషన్‌లో సమస్యలు చుట్టుముడుతున్నాయి. అధికార పార్టీకి చెందిన పాలకవర్గమే ఉన్నప్పటికి నగర పౌరులు మాత్రం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ నుంచి తిరిగి టిఆర్‌యస్ గెలుస్తుందని సర్వేచెబుతుంది. ఇల్లెందు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నకోరం కనకయ్య కాంగ్రెస్ నుంచి గెలిచి టిఆర్‌యస్ తీర్ధ పుచ్చుకున్నారు. ఆయనకు నియోజకవర్గంలో పరిస్థితులు ఆశాజనకంగా లేవనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అశ్వారావుపేట, పినపాక నియోజక వర్గాల నుంచి వైయస్ఆర్ కాంగ్రెస్ టిక్కెట్‌పై గెలిచిన తాటి వెంకటేశ్వర్లు, పాయం వెంకటేశ్వర్లు పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. ఇక్కడ కాంగ్రెస్‌కు ఆవకాశాలు ఉన్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ఇక భద్రాచలం నుంచి సిపియం ఎమ్మెల్యేగా ఉన్న సున్నం రాజయ్య ప్రజల్లో తనకంటూ ఒక ప్రత్యేకస్థానం సంపాదించుకున్నారు. అయితే ఈ నియోజకవర్గంతో పాటు అశ్వారావుపేట, పినపాక నియోజకవర్గాలలోని కొన్ని మండలాలు రాష్ట్రాల విభజనలో ఆంధ్రప్రదేశ్‌లో కలిశాయి. ఎస్టీ రిజర్వుడ్ నియోజకవర్గాలుగా ఉన్న ఈ మూడింటిపై అక్కడ రాజకీయాల ప్రభావం ఉంటుందనే అభిప్రాయాలున్నాయి. మధిర, సత్తుపల్లి, భద్రాచలం నియోజకవర్గాల్లో టిఆర్‌యస్ పోటిపెట్టే అభ్యర్దులను బట్టి గెలుపోటములు ఉంటాయి. 2019 ఎన్నికల కోసం ఇప్పటినుంచే సిద్ధమౌతున్న అభ్యర్థులకు ఈ సర్వేలు అగ్ని పరీక్షగా మారాయి.

రాష్ట్రాన్ని మళ్లీ విడగొట్టేందుకు బిజెపి యత్నం

మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజం



(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : రాష్ట్రాన్ని మళ్లీ విడగొట్టేందుకు భాజాపా ప్రయత్నిస్తోందంటూ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మండిపడ్డారు. భాజాపాకి అనుకూలంగా వ్యవహరిస్తూ వైకాపా రాష్ట్రానికి ద్రోహం చేస్తోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒక ఓటుకు రెండు రాష్ట్రాల సిద్ధాంతాన్ని బిజెపి మళ్లీ తెర మీదకు తెస్తోందని దుయ్యబట్టారు. తాము చెప్పినట్టు చేయకుంటే రాష్ట్రాన్ని విడదీస్తామన్నట్టుగా బిజెపి మాట్లాడుతోందన్నారు. మోదీపై విశ్వాసం, మోదీ ప్రభుత్వంపై అవిశ్వాసం ఇదీ వైసీపీ తీరు అని ఆయన ఎద్దేవా చేశారు. ఆర్థిక నేరగాళ్లకు ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ ఎలా ఇస్తారని సోమిరెడ్డి ప్రశ్నించారు. జగన్‌కు అపాయింట్‌మెంట్ ఇచ్చినట్టే నీరవ్ మోదీకి కూడా ప్రధాని అపాయింట్‌మెంట్ ఇస్తారా? అని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు ఉత్తర, దక్షిణ భారత దేశం అనడంలో తప్పులేదని అభిప్రాయపడ్డారు. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపొద్దని మాత్రమే తాము కోరుతున్నామన్నారు.

హక్కులను కాలరాస్తున్న కేంద్రం : కూన



అమరావతి సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలను గౌరవించాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని ప్రభుత్వ విప్ కూన రవికుమార్ అన్నారు. విభజన చట్టం అమలుపై శాసనసభలో చేపట్టిన లఘు చర్చ సందర్భం గా ఆయన మాట్లాడారు. ' పార్లమెంటు తలుపులు మూసేసి రాష్ట్రాన్ని విభజించారు. విభజన తర్వాత వురిటిబిడ్డగా ఉన్న ఏపీకి ఆదుకోవాలన్న లక్ష్యంతో సీఎం రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు. చంద్రబాబు 29సార్లు ఢిల్లీకి వెళ్లి 114 పేజీలతో విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. మా హక్కులు కాపాడండి, విభజన హామీలు నెరవేర్చండి అని కోరుతున్నా కేంద్రం పట్టించుకోవడం లేదు. జాతీయ రహదారులకు రూ.లక్ష కోట్లు ఇచ్చామని కేంద్రం చెబుతోంది. ఎక్కడిచ్చారు? ఎయిమ్స్ కురూ .1,850 కోట్లు అవసరమైతే రూ.54కోట్లు మ్రామే ఇచ్చారు. చట్టంలోని 18 అంశాలు, ప్రత్యేక హోదా, పరిశ్రమలకు రాయితీలు అమలు చేయాల్సిన బాధ్యత కేంద్రానిదే. ప్రత్యేక హోదాపై ప్రతిపక్ష నేత జగన్ ద్వంద్వ వైఖరి అవలంభిస్తున్నారు. మోదీపై విశ్వాసం ఉందని ఆ పార్టీ ఎంపీ చెబితే.. కేంద్రంపై అవిశ్వాస తీర్మానం పెడతామని ఆ జగన్ చెబుతున్నారు?దీన్ని ఎలా అర్థం చేసుకోవాలి' అని రవికుమార్ అన్నారు.

శ్రీవారి సేవలో రాజస్థాన్ ముఖ్యమంత్రి



(తిరుమల సూర్య ప్రత్యేక ప్రతినిధి) : తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామిని రాజస్థాన్ ముఖ్యమంత్రి వసుంధరా రాజే దర్శించుకున్నారు. మంగళవారం వేకువజామున వైకుంఠం క్యూ కాంప్లెక్స్ గుండా ఆలయానికి చేరుకున్న అమె స్వామివారికి నిర్వహించిన అర్చన సేవలో పాల్గొన్నారు. సన్నిధిలోని మూల విరాట్‌ను దర్శించుకుని రంగనాయకుల మండపానికి చేరుకున్న ఆమెకు ఆలయ పండితులు వేదాశీర్వచనం పలికి శేషవస్త్రంతో సత్కరించారు. స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్‌తో ప్రత్యేకంగా మాట్లాడిన వసుంధరా భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు.

వైభవంగా కోయిల్‌ఆళ్వార్ తిరుమంజనం...

తిరుమల శ్రీవారి ఆలయశుద్ధిలో భాగంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం మంగళవారం ఉదయం వైభవంగా జరిగింది. ఈ నెల 18న ఉగాది ఆస్థానం జరగనున్న నేపథ్యంలో తితిదే సిబ్బంది ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఉదయం 6 గంటలకు శ్రీవారి దర్శనం నిలిపివేసి ఆలయ అధికారులు, సిబ్బంది మహాయజ్ఞంలా శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టారు. ఉదయం 11 గంటలకు శాస్త్రోక్తంగా శ్రీవారికి పూజలు చేసి అనంతరం భక్తులకు దర్శనం కల్పించనున్నారు. తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, జేఈవో శ్రీనివాస రాజు, ఆలయ అర్చకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రోడ్ల విస్తరణ, ఆధునికీకరణ పనులకు ప్రణాళికలు సిద్ధం

రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కె. తారకరామారావు

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : జిల్లాలలో ప్రభుత్వ నిబంధనల మేరకు టియుఎఫ్ఐడి ద్వారా పట్టణలలోని రోడ్ల విస్తరణ, పార్కులు, మోడల్ మార్కెట్స్, ఆడిటోరియంలు ఏర్పాటుకు ప్లాన్లు సిద్ధం చేసి ప్రతిపాదనలు పంపాలని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కె. తారకరామారావు అన్నారు. బుధవారం హైద్రాబాద్ నుండి మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి అరవిదంద్‌కుమార్‌తో కలసి మీడి యో కాన్సరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతై జిల్లాలో 74 అర్బన్ లోకల్ బాడీలు వున్నాయని, 145 మున్సిపల్ లోకల్ బాటీలు కొత్తగా ఏర్పడుతున్నాయని అన్నారు. అన్ని జిల్లాల్లో 74 పట్టణాలు ప్రస్తుతం కలవని, ప్రణాళిక బద్ధంగారోడ్ల మ్యాప్ ప్రకారం విస్తరణ, అభివృద్ధి చేపట్టాలని అన్నారు. ఇప్పటికే మిషన్ భగిరథ ద్వారా అర్బన్‌లో స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం జరుగతుందని తెలపారు. అన్ని జిల్లాల కెక్టర్లకు టియుఎస్ఐడిపి ద్వారా నేరుగా పట్టణాల సందరీకరణ, ఆధునీకరణ పనులు చేపటుటకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రతి పట్టణంలో జంక్షన్ నుండి జంక్షన్ వరకు రోడ్ల విస్తరణ అలాగే పబ్లిక్ పార్కులు, మోడల్ మార్కెట్స్, ఆడిటోరియంలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను కోరారు. జిల్లాలో మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారులుగా జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, జిల్లా రెవెన్యూ అధికారులు వ్యవహరించవలసి వుంటుందని తెలిపారు. అలాగే మున్సిపాలిటీ పరిధితో 2 కిలో మీటర్ల లోపు ముఖ్యమైన ప్రదేశాలు వుంటే సందరీకరణ చేయుటకు ప్రతిపాదనలు పంపినట్లేతే ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరము జిల్లా కలెక్టర్ కె. సురేంద్రమోహన్ మాట్లాడుతూ జిల్లాలోని సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్ మూడు మున్సిపాలిటీలు కలవని, ఇప్పటికే ప్రభుత్వ నిబందనల ప్రకారం మున్సిపాలిటీ పరిధిలోని అన్ని పనులు చేపట్టడం జరుగుతుందని, ఇటీవల సూర్యాపేట నందు నాలాకు ప్రభుత్వం రూ. 82 కోట్లు కేటాయించి, సూర్యాపేట ప్రజలకు మురుగు నీరు నుండి శాశ్వతంగా ఉపశమనం కలుగుటకు నాలా ఆధునీకరణ, మురుగు నీటి శుద్దీకరణ పనులకు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ వివరించారు. సూర్యాపేట నందు ఉన్నటువంటి సద్దల చెరువును అభివృద్ధి పరిచి. మీనీ ట్యాంక్ బండిగా తీర్చిదిద్దామని వివరాంచారు. అలాగే జిల్లాలో మున్సిపాలిటీ పరిధిలో రోడ్ల విస్తరణ పనులు చేపట్టుట జరుతుందని కలెక్టర్ మంత్రికి



వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ డి.సంజీవరెడ్డి, సూర్యాపేట, కోదాడల ఆర్‌డివో యన్ మోహన్‌రావు, బిక్షునాయక్, మున్సిపల్ కమీషనర్లు శంకర్, అమరేందర్‌రెడ్డి, వేణు తదితరులు పాల్గొన్నారు.

పీలేరు నుంచి రాజధానికి రైలు సౌకర్యం



(పీలేరు సూర్య ప్రత్యేక ప్రతినిధి) : జిల్లాలోని పడమటి ప్రాంతవాసుల చిరకాల కోరిక తీరింది. పడమటి ప్రాంతాల నుంచి నవ్యాంధ్ర రాజధాని అయిన విజయవాడకు రైలు సౌకర్యం లేక ఇబ్బంది పడ్డ ప్రయాణికుల కోసం రైల్వేశాఖ మచిలిపట్నం-ధర్మవరం లింక్ ఎక్స్‌ప్రెస్ రైలు ఆదివారం నుంచి ప్రారంభించింది. ఇంత కాలం మచిలిపట్నం-తిరుపతి వరకు నడుస్తుండిన ఈ రైలు సర్వీసును ధర్మవరం వరకు పొడిగిస్తూ రైల్వే శాఖ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు మచిలిపట్నం-ధర్మవరం లింక్ ఎక్స్‌ప్రెస్ తొలిసారిగా సోమవారం ఉదయం పీలేరు రైల్వేస్టేషన్‌కు చేరుకుంది. తొలిసారిగా పీలేరులో ఆగిన రైలుకు పీలేరు మండల మహిళా సమాఖ్య సభ్యులు, 'వెలుగు' సిబ్బంది పూజలు నిర్వహించారు. ధర్మవరంలో మధ్యాహ్నం 1.15 గంటలకు ప్రారంభమయ్యే రైలు సాయంత్రం 4.25 గంటలకు పీలేరు, తిరుపతికి రాత్రి 7 గంటలకు, రాత్రి 1.55 గంటలకు విజయవాడ, ఉదయం 5.20 గంటలకు మచిలిపట్నం చేరుతుందని తెలిపారు. ఇకపై ఈ రైలు ప్రతిరోజూ నడుస్తుందని ఆయన తెలిపారు. హైదరాబాదుకు పీలేరు నుంచి ఆది, గురువారాల్లో సాయంత్రం 6 గంటలకు పద్మావతి ఎక్స్‌ప్రెస్, మంగళ, శనివారాల్లో సాయంత్రం 4.30 గంటలకు అమరావతి ఎక్స్‌ప్రెస్, సోమ, శుక్రవారాల్లో సాయంత్రం 4.30 గంటలకు సెవెన్‌హిల్స్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడుస్తున్నట్లు స్టేషన్ మాస్టర్ తెలిపారు. అలాగే కాచిగూడ-మధురై రైలు ప్రతి శనివారం సాయంత్రం 4.20 గంటలకు పీలేరు చేరుకుంటుందని ఆయన తెలిపారు. పీలేరుకు సోమవారం ఉదయం చేరుకున్న మచిలిపట్నం-ధర్మవరం లింక్ ఎక్స్‌ప్రెస్‌కు 'వెలుగు' ఏపీ వెంకట సిద్దులు, ఏపీఎం తిరుమల మధుసూధన్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నాగరత్న, కార్యదర్శి లక్ష్మి, సీసీలు రాఘవరెడ్డి, సురేంద్ర, బాబు, చంద్రశేఖర్ పూజలు జరిపారు.

టాస్క్‌ఫోర్స్ పని తీరును అభినందించిన పీసీసీఎఫ్

ఐజి కాంతారావు కృషితో పలు సంస్కరణలు




(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ మల్లికార్జునరావు మంగళవారం టాస్క్‌ఫోర్స్ కార్యాలయం సందర్శించారు. టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో కొత్తగా ఏర్పాటు చేసిన ప్రాథమిక చికిత్సా కేంద్రాన్ని ప్రారంభించారు. తర్వాత ఆయన సిబ్బందిని ఉద్దేసించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ తిరుపతిలోని టాస్క్ ఫోర్స్ ఐజి కాంతారావు ఎర్ర చందనం చెట్ల పరిరక్షణకు చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. ముఖ్యంగా తమిళనాడు లోని స్మగ్లర్లుకు అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకుని వస్తున్నారని తెలిపారు. అక్కడి వారిలో సంస్కరణలు తీసుకుని రావడం గొప్ప విషయమని అన్నారు. టాస్క్ ఫోర్స్ ను అర్ధవంతంగా నడపడం కాంతారావు గారి కే సాధ్యమని, ఆయన తరువాత వచ్చే వారు ఈ విధంగా చేయలేక పోవచ్చునని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎర్ర చందనం రాష్టానికి గర్వకారణం అని, దాని సంరక్షణ అవసరమని అన్నారని తెలిపారు. త్వరలోనే ఎర్ర చందనం స్మగ్లర్ల ఆస్తుల వివరాలు సేకరిస్తున్నామని, అవసరాన్ని బట్టి ఆస్తులు జప్తు చేయడం లాంటి చర్యలు చేపడతామని అన్నారు. ఇప్పటి వరకు 1500టన్నుల ఎర్ర చందనం విక్రయాలకు అనుమతి ఉందని మరో 2500 టన్నుల విక్రయాలకు కేంద్ర ప్రభుత్వ అనుమతి కోరామని తెలిపారు. కొత్త గోడవును ప్రారంభించి, గ్రేడింగ్ విధానాన్ని క్రమబద్ధీకరించ నున్నట్లు తెలిపారు. దీనికి ముందు ఐజి కాంతారావు టాస్క్ ఫోర్స్ చేపడుతున్న కార్యక్రమాలు వివరించారు. ఎస్పీ రవిశంకర్ మాట్లాడుతూ ఐజి కాంతారావు నేతృత్వంలో మంచి ఫలితాలు సాధిస్తున్నామన్నారు. అటవీశాఖ సహకరిస్తూ జాయింట్ ఆపరేషన్ లు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో అడిషినల్ పీసిసిఎఫ్ బి. కె సింగ్, ఈస్ట్ డివిజన్ డీఎఫ్వో జగనాథ్, టాస్క్ ఫోర్స్ డీఎస్పి లక్ష్మీనారాయణ, ఎసిఎఫ్ నాగార్జున రెడ్డి, సీఐ మధు, ఆర్ ఐ చెందు, మురళి, ఎస్ ఐ అశోక్, సోమశేఖర్‌లు పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతాల్లో వసతులు కరవు

కొల్లేరు, పాపికొండలు, బౌద్ధారామాల్లో పర్యాటకుల అవస్థలు

(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : యాత్ర స్థలాలను సందర్శించాలన్న ఆంకాక్షకు మౌలిక వసతుల లేమి కారణంగా విఘాతం కలుగుతోంది. దీనికితోడు పెద్దగా ప్రచారం లేకపోవడం, రవాణా సౌకర్యాలు లేకపోవడంతో ఉన్న పర్యాటక ప్రాంతాలు కూడా జనకళ లేకుండా పోతున్నాయి. కనీసం మంచినీరు, రవాణాసౌకర్యం వంటివి ఏర్పాటు చేస్తే వేసవిలో ఇక్కడ పర్యాటక శోభను చేకూర్చవచ్చు. జిల్లాలో ప్రధానమైన పర్యాటక ప్రాంతం కొల్లేరు. ఏలూరుకు సుమారు 20 కిలో మీటర్లు దూరంలో ఉండే ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి అధికారులు ప్రణాళికలు రూపొందించారు. దీనిలో భాగంగా ఏలూరు రూరల్ మండలం గుడివాకలంకలో విడిది క్షేత్రాలను నిర్మించారు. రూ.7 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ భవనాలు ప్రస్తుతం పెద్దగా ఉపయోగపడటం లేదు. దీనిని ఏపీ పర్యాటక సంస్థ నిర్వహించేది. తర్వాత దీని నిర్వహణ భారం పెరగడంతో ప్రైవేటు వ్యక్తులకు అప్పగించారు. అయితే ఇక్కడ అనుకున్నస్థాయి ప్రచారం లేకపోవడంతో ఎవరూ రావడం లేదు. వివిధ మార్గాల ద్వారా ఏలూరు చేరుకునే అవకాశం ఉండగా ఇక్కడ నుంచి కొల్లేరుకు వెళ్లడానికి అనువైన రవాణామార్గం లేకపోవడంతో సమస్యలు ఎదురవుతున్నాయి. వ్యక్తిగత అభిరుచి ఉన్నవారు సొంత వాహనాలు, లేక ఆటోల ద్వారా చేరుకుంటున్నారు. అక్కడ కూడా పెద్దగా వసతుల్లేక పోవడంతో కొద్దిసేపు మాత్రమే ఉండి వచ్చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రవాణా సౌకర్యం మెరుగుపరిచి పర్యాటకాన్ని




పెంచాల్సి ఉంది. గత ప్రణాళికకు మెరుగులు దిద్ది పర్యాటకులను రప్పించగలిగితే ప్రభుత్వానికి ఆదాయంతోపాటు ప్రజలకు ఆహ్లాదం పెరుగుతుంది. ప్రసిదిగాంచిన పాపికొండల పర్యాటక యాత్ర ప్రైవేటు వ్యక్తుల పరమై పోయింది. ఏపీ పర్యాటక సంస్థ ఇక్కడ వుర్తిగా ఆధిపత్యం ప్రదర్శించే అవకాశం ఉన్నప్పటికీ కేవలం ఒకటి రెండు బోట్లు తప్ప మిగిలినవన్నీ ప్రైవేటు వ్యక్తులకు సంబంధించినవే ఉన్నాయి. పోలవరం ప్రాజెక్టుకు వెళ్లే దారిలో బోట్లు నిలవడానికి మార్గంగా ఉంచగా ఇక్కడ కనీస సౌకర్యాలు లేకపోవడంతో పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో పాపికొం డలకు పోలవరం మీదగా వెళ్లాలనుకునే వారు కచ్చితంగా సొంత వాహనాలపై రావడం మినహా వేరేమార్గం లేకుండా పోతోంది. కనీసం విజయవాడ, కొవ్వూరు ప్రాంతాల నుంచి వేసవిలో ప్రత్యేక బస్సులు ఉదయం, సాయంత్రం పూట తిప్పితే కొంతవరకూ ఉపయోగం ఉంటుంది. ఏప్రిల్ నుంచి పోలవరం యాత్రను నిలువుదల చేస్తారనే వాదనలు వినిపిస్తున్నప్పటికీ ఇక్కడి నుంచి దూరం తగ్గుతున్న నేపథ్యంలో అధికశాతం మంది పోలవరం నుంచే వెళ్లడానికి సుముఖత వ్యక్తం చేస్తున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని పాపికొండలు యాత్రను ఇక్కడనుంచి ప్రారంభమయ్యేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను ఆలోచించాల్సిన అవసరం ఉంది. కామవరపుకోట మండలంలోని జీలకర్రగూడెం లోని బౌద్ధారామాల పరిస్థితి కూడా అదేతీరుగా ఉంది. ఏలూ రుకు కేవలం 30 కిలోమీటర్లు దూరంలో ఉండే ఈ ప్రాంతం క్రీస్తు పూర్వం 3వ శతాబ్దానికి చెందినది. ఇక్కడ బౌద్ధ ఆరామాలు, స్థూపాలు విశేషంగా ప్రజలను ఆకర్షిస్తుంటాయి.

ఇక్కడ బౌద్ధ విశ్వవిద్యాలయం నడిచినట్లుగా ఆనవాళ్లు ఉన్నాయి. పాలకొల్లులోని క్షీరారామం, భీమవరం లోని భీమేశ్వర ఆలయం పంచరామాలుగా ప్రసిద్ధి చెందాయి. దేశవ్యాప్తంగా ఖ్యాతిగాంచిన ఈ ప్రాంతాలను వివిధ రాష్ట్రాలు, వివిధ జిల్లాల వ్యక్తులు సందర్శి స్తున్నారు. ఇదే జిల్లాలో పోలవరం మండలం పట్టిసీమ ఆలయం కూడా ఉంది. మరోపక్క తూర్పులో ఉంటూ పశ్చిమను ఆనుకుని అంతర్వేది ఆలయం ఉంది. ఈ నాలుగు ఆలయాలకు ప్రత్యేకంగా ప్యాకేజీ పెట్టి ఒకేరోజు గాని, రెండు రోజులుగాని తిప్పి తీసుకురా గలిగితే అటు ఆర్టీసీకి ఆదాయంతోపాటు వివిధ వ్యాపార రంగాల వారికి కూడా ఉపాధి లభిస్తుంది. ఇలా జిల్లాలో ప్రముఖంగా ఉన్నవాటిని పర్యాట కంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కేంద్రం పథకాలకు పేరు మారుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

బిజెపి నేత ఆకుల సత్యనారాయణ



(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : కేంద్రం అమలుచేస్తున్న పథకాలన్నింటికీ పేరు మార్చి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని బిజెపి శాసన సభ్యుడు ఆకుల సత్యనారాయణ వ్యాఖ్యానించారు. చంద్రన్న భీమా పథకం దీనికో ఉదాహరణ అని అన్నారు. 2017-18 ఆదాయ-వ్యయ పట్టికపై శాసనసభలో జరిగిన చర్చలో భాగంగా ఆయన మాట్లాడారు. విభజన హామీల అమలుపై కేంద్రప్రభుత్వం ద్రోహం చేస్తోందని, మోసం చేస్తోందని టీడీపీ శాసనసభ్యులు వ్యాఖ్యానించడం సరికాదన్నారు. ఏ భాష వాడినా, ఏ రూపంలో ఇచ్చినా హోదాతో సమానంగా నిధులు కేటాయించి తీరుతామని, రాష్ట్రంలోని ఏ తెలుగువ్యక్తీ నష్టపోడని పేర్కొన్నారు. పీఏపీ ప్రాజెక్టుల విషయంలో, తరుగుదల, పెట్టుబడి రాయితీలకు సంబంధించి కేంద్రం సానుకూలంగా వ్యవహరించిన విషయాన్ని గుర్తుంచుకోవాలని స్పష్టంచేశారు. రైల్వేజోన్ విషయంలోనూ పత్రికల్లో తప్పుడు వార్తలు వచ్చాయని, విభజన కంటే ముందునుంచే ఈ డిమాండ్ ప్రజల్లో ఉందని గుర్తుచేశారు. ఏ అంశంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో వెళ్లాలని, చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. బడ్జెట్‌పై టీడీపీ సభ్యులు జీవీ ఆంజనేయులు, చిరంజీవులు, కిమిడి మణాళిని, ఎస్వీ మోహన్‌రెడ్డి ప్రసంగించారు.

మొన్నఢిల్లీలో ఆందోళన - నేడు పెనుకొండలో వితరణ

పెనుకొండ,మేజర్‌న్యూస్ : వైకాపా పెనుకొండ నియోజక వర్గం నాయకులు పొగాకు రామచంద్ర తన జీవన గమనంలో అందరికంటే విభిన్నంగా వ్యవహరిస్తారు. ఎవరు ఆపదలో ఉన్నా, ఎవరికి అతని సహాయం అవసరం ఉన్నా తక్షణం స్పందించే నైజం అతని సొంతం. మొన్నటి వరకు దేశ రాజధాని ఢిల్లీలో ఉండి ప్రత్యేకహోదా ఉద్య మంలో వైకాపా నాయకులతో కలసి ఆందోళనలు చేశారు. అంతేగాక తన సామాజికవర్గమైన వాల్మీకులకు ఎస్‌టిలలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని ఆమోదించాలని, దానికి చట్టబద్ధత కల్పించాలని వైకాపా యువజన విభాగం జిల్లాఅధ్యక్షులు వీరాంజనేయులుతో కలసి అక్కడే ఆందోళనలు చేశారు. తిరిగి స్వంత నియోజక వర్గానికి చేరుకున్న తక్షణం తనసహజ గుణమైన సేవా కార్యక్రమానికి మరోసారి చేయూత నిచ్చారు. పెనుకొండ లో జరిగిన విద్యా విజ్ఞాన ప్రదర్శనలో పాల్గొని ప్రతిభ చూపిన విద్యార్థులకు తన సొంత ఖర్చులతో బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రామచంద్ర విద్యార్థులకు స్ఫూర్తిని కలిగిస్తూ ప్రతివిద్యార్థి శాస్త్ర జ్ఞానాన్ని అలవరచు కొని భారతదేశ కీర్తిని ఇనుమడింప చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆంజనేయులు నాయక్ మాట్లా డుతూ ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్త కావాలని కోరారు. పాఠ శాల ప్రధానోపాధ్యాయులు జె. చంద్రశేఖర్ దాతను అభినం దిస్తూ వారిసేవలను కొనియాడారు. హింది పండిట్ వేణు గోపాలా చార్యులు, వై. రామాంజినేయులు, సోమశేఖర్ నాయుడు, పిఈటి నాగేంద్ర, ఎన్‌సిసి అధికారి శ్రీనివాసులు తదితర ఉపాధ్యాయినీ ఉపాధ్యా యులు పాల్గొని, మొదటి బహుమతి ధన్‌రాజ్ నాయక్, సోమునాయక్ లకు, ద్వితీయ బహుమతి యతీంద్ర, భరత్‌కుమార్, తృతీయ బహుమతి వంశీ కృష్ణనాయక్ లకు అంతే కాకుండా పాల్గొన్న ప్రతి విద్యార్థికీ సర్టిఫికెట్ తో పాటు మొత్తం 66 నమూనాలను, బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పొగాకు రామచంద్రను అధ్యాపకులు, గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు.



పోలవరంపై కేంద్రం పలు ప్రశ్నలు

- ఉన్నతాధికారులు ఢిల్లీ పయనం
- కేంద్ర జల సంఘం అధికారులతో భేటీ

(వెలగపూడి సూర్య ప్రధాన ప్రతినిధి) : పోలవరం ప్రాజెక్టులో భాగంగా భూసేకరణ, వునరావాసం ఎడమ, కుడి కాలువల పనులపై పలు ప్రశ్నలు సంధిస్తూ అంచనాలను కేంద్రం మళ్లీ వెనక్కు పంపింది. పార్లమెంట్‌లో సోమ వారం కేంద్ర జలవనరులశాఖ సహాయ మంత్రి సమాధానం ఇస్తూ ఈ అంశా లకు సంబంధించిన సవరించిన అంచనాలు వెనక్కు పంపినట్లు వెల్లడిం చారు. దీనిపై జల వనరులశాఖ అధికారులు మాట్లాడుతూ కేంద్ర జల సంఘం లేవ నెత్తిన ప్రశ్నలు సాధారణమైనవని, వాటికి సమాధానం చెప్పేందుకు అసరమైన పూర్తి స్థాయి రికార్డు తమ వద్ద ఉందని, వారికి వివరించి సంత ప్తిపరచగలమని చెబుతున్నారు. ఇందులో భాగంగానే జల వనరులశాఖ కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఇంజినీర్ ఇన్ చీఫ్ ఎం. వెంకటేశ్వరరావులు సోమవారం రాత్రి ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. మంగళవారం వీరు కేంద్ర జల సంఘం అధికారులతో భేటీ కానున్నారు. సవరించిన అంచనాలకు సంబంధించి వారి ప్రశ్నలకు సమా ధానం ఇచ్చేందుకు అవసరమైన సమాచారం, రికార్డులు తీసుకుని వీరు ఢిల్లీ వెళ్లారు. పోలవరంపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిన మొత్తంలో దాదావు రూ. 2500 కోట్ల వరకు తిరిగి రావాల్సి ఉంది. ఆ మొత్తం రాబట్టేందుకు కేంద్ర జలవనరులు, కేంద్ర ఆర్థికశాఖ అధికారులతోను భేటీ కానున్నారని సమా చారం. పోలవరం ప్రాజెక్టుకు 2014-15 ధరలతో రాష్ట్ర ప్రభుత్వం సవరిం చిన అంచనాలు అటు కేంద్రానికి, ఇటు రాష్ట్రానికి మధ్య తిరుగుతున్న విషయం విదితమే. కేంద్ర జల సంఘం ఇప్పటికే కొన్ని ప్రశ్నలు సంధించి వెనక్కు పంపగా వాటికి జవాబులతో అవసరమైన సమాధానాలతో రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే పంపింది. ఆ అంచనాలపై కేంద్ర అధికారులతో



చర్చించేందుకు జల వనరుల శాఖ అధికారులతో బృందాలను ఏర్పాటు చేసింది. వారు పోలవరం ప్రాజెక్టు అథారిటీకి గతంలోనే అనుమానాలు నివత్తి చేశారు. మళ్లీ ఇప్పుడు అంచనాలు వెనక్కి వచ్చాయి.

అంచనాలపై ఏమిటీ అభ్యంతరాలు


పోలవరం ప్రాజెక్టుకు 2005లోనే తొలుత టెండర్లు పిలిచారు. అప్పట్లో ఈపీసీ విధానంలో పోలవరం ప్రధాన డ్యాంతో పాటు ఎడమ, కుడి కాలువల పనులకు టెండర్లు ఆహ్వానించారు. ఈపీసీ విధానంలో పూర్తి స్థాయి సర్వే లేకుండానే కొన్ని అంచనాలతో ఆయా పనుల్లో ఏయే కట్టడాలు ఎంత మేర నిర్మించాల్సి ఉంటుంది. పని పరిమాణం ఎంత మేర ఉంటుందో కొంత సమా చారం ఆధారంగా లెక్కలు కట్టి టెండర్లు పిలిచారు. 2010లో కేంద్ర జల సంఘం నుంచి ప్రాథమిక స్థాయిలో పూర్తి స్థాయి ప్రాజెక్టు నివేదిక సమర్పించి అనుమతులు తెచ్చుకున్నారు. అప్పటికి పోలవరం జాతీయ ప్రాజెక్టు కాదు. ఇప్పుడు రూ.58,319 కోట్లతో సవరించిన అంచనాలకు, నాటి ప్రాథమిక డీపీఆర్‌కు మధ్య ఉన్న తేడాలను కేంద్ర జలసంఘం ప్రధానంగా ప్రస్తావిం చింది. ఎడమ, కుడి కాలువలో నాటి ఐబీఎం అంచనాలకు ఇప్పుడు వచ్చిన మార్పులకు మధ్య తేడాపైనా ప్రశ్నించినట్లు సమాచారం. పోలవరంలో నాటి ప్రాథమిక లెక్కల ప్రకారం 1,10,000 ఎకరాల భూ సేకరణ సరిపోతుందని లెక్కించారు. ప్రస్తుతం అది 1,60,000 ఎకరాలకు చేరింది. పూర్తి స్థాయి సర్వే తర్వాత భూసేకరణ పెరిగింది. ఇది ఎందుకు పెరిగిందనేది కేంద్ర జలసంఘం ప్రధాన ప్రశ్న. ఇందుకు కారణాలు విశ్లేషించాలని అడుగుతున్నారు. పూర్తి స్థాయి సర్వే తర్వాత అసలు లెక్కలు తేలాయనేది అధికారుల సమాధానంగా ఉంది. వునరావాసానికి రూ. 20 వేల కోట్లు వరకు ఖర్చువుతుందని లెక్కిం చారు. 2010 నాటితో పోలిస్తే ఈ స్థాయిలో ఎందుకు పెరిగిందనేది వారి ప్రశ్న. 2013 చట్టం తర్వాత వునరావాసం పక్కాగా ఉండాలనేది నిబంధన. ఈ మేరకు ఒక్కో నిర్వాసితుడిపై గతంలో రూ. 2 లక్షల నుంచి రూ.3 లక్షలు మాత్రమే ఖర్చయ్యేదని, ఇప్పుడు ఒక్కో నిర్వాసితుడుపై రూ.20 లక్షల వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని అధికారులు పేర్కొంటున్నారు. వ్యక్తిగత పరిహారం, ఇళ్లు, కాలనీల్లో మౌలిక వసతుల ఏర్పాటు ఇలా అన్నీ కలిపి అంత ఖర్చువుతోందని దాదావు లక్ష మంది నిర్వాసితులపై మొత్తం రూ.20 వేల కోట్ల వరకు వునరా వాసానికే ఖర్చు అవుతోందని చెబుతున్నారు. కేంద్రం చట్టంలో మార్పు చేయ డం వల్లే ఇలా అయిందని పేర్కొంటున్నారు. పోలవరం ఎడమ, కుడి కాలువల్లో పనులకు సంబంధించి తొలి ఐబీఎం (ఇంటర్నల్ బెంచ్ మార్కు) అంచనాలకు ఆ తర్వాత పని పరిమాణం ఎందుకు పెరిగిందనేది వారి ప్రశ్న. టెండర్లు పిలిచిన క్రమంలో ఈపీసీలో ఏ సర్వే లేకుండానే పని పరిమాణం పేర్కొ న్నామని, ఆ తర్వాత పూర్తి స్థాయిలో ఏయే కట్టడాలకు ఎంత పని పరిమా ణమో తేల్చినందున ప్రస్తుతం 60సి కింద పని తొలగించి వేరే గుత్తేదారులకు అప్పచెప్పిన క్రమంలో పరిమాణాలు పెరిగాయని చెబుతున్నారు.

ఏపీ రాజ్యసభ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవం



(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్ రాజ్యసభ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవం అయింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సతీమణి తన నామినేషన్‌ను ఉపసంహ రించుకున్న నేపథ్యంలో మిగతా ముగ్గురి ఎన్నిక ఏకగ్రీవం అయినట్లయింది. వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టీడీపీకి చెందిన సీఎం రమేష్, కనకమేడల రవీంద్ర కుమార్ రాజ్యసభకు ఎన్నికయ్యారు. దీనిపై అధికారిక ప్రకటన ఈ నెల (మార్చి) 15న వెల్లడించే అవకాశం ఉంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరవున రాజ్యసభ అభ్యర్థిగా నెల్లూరు జిల్లాకు చెందిన ప్రముఖ పారి శ్రామికవేత్త వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నామినేషన్ వేసిన విషయం తెలిసిందే. ఆయనకు అనుబంధంగా ఆయన సతీమణి ప్రశాంతిరెడ్డి కూడా నామినేషన్ దాఖలు చేశారు. మంగళవారం ప్రశాంతిరెడ్డి తన నామినేషన్‌ను ఉపసంహరిం చుకున్నారు. పలువురు ఆశావ హులు ఆయనను కలిసినా చివరకు సీఎం రమేశ్, వర్ల రామయ్య, బీద మస్తాన్ రావుల్లో ఇద్దరికి అవకాశం కల్పించ నున్నట్లు తొలుత లీకులిచ్చారు. కానీ, అనూహ్యంగా సీఎం రమేష్‌ను ఖరారు చేసి వర్లను తప్పించి రెండో అభ్యర్థిగా న్యాయవాది కనకమేడల రవీంద్రకుమార్ పేరును తెరపైకి తెచ్చి వారిద్దరితో నామినేషన్ వేయించారు.

రైల్వే జోన్ రాజకీయ నిర్ణయంతో సాధ్యమే



విజయవాడ, సూర్య బ్యూరో : విశాఖ రైల్వేజోన్ అధికారుల నివేదికలతో కాకుండా రాజకీయ నిర్ణయంతోనే సాధ్యమవుతుందని, ఆ పని బిజెపి చేస్తుందని ఆ పార్టీ ఎమ్మెల్సీ మాధవ్ అన్నారు. రైల్వే జోన్ సాధ్యం కాదని కేంద్ర అధికారులు నివేదించిన నేపథ్యంలో ఆయన విజయవాడలో మీడియాతో మాట్లా డారు. గతానికి, ఇప్పటికీ అధికారుల నివేదిక లో తేడా లేదన్నారు. తప్పనిసరిగా విశాఖ రైల్వేజోన్ వస్తుందని కేంద్రంలోని బిజెపి సర్కారు ఇచ్చి తీరుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కడప ఉక్కు కర్మాగారం, ఏపీలో నౌకాశ్రయం కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ప్రత్యేక హోదా పేరుతో ప్రజల్ని మభ్యపెట్టవద్దని టీడీపీను కోరారు. హోదాకు సమానమైన నిధులు ప్యాకేజీ రూపంలో ఇస్తామని, అందుకు ప్రత్యేక వాహ నాన్ని ఏర్పాటు చేయాలని కేంద్రం చెబుతుంటే రాష్ట్రప్రభుత్వం ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో ఉద్యానవన నిర్మాణం


- రూ. 30 కోట్ల వ్యయం
- సీఎం చంద్రబాబు ఆమోదం

(విశాఖపట్నం సూర్య ప్రత్యేక ప్రతినిధి) : విశాఖ నగరంలోని 1902నాటి వురాతన ముడసర్లోవ ఉద్యానవనం కొత్త రూవు సంతరించుకోనుంది. ఇక్కడి జలాశయానికి ఆనుకుని ఉన్న 20 ఎకరాల విస్తీర్ణంలో ఇప్పుడున్న పచ్చదనానికి ఎలాంటి విఘాతం కలగకుండా రూ. 30 కోట్ల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఉద్యానవన నిర్మాణానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఇటీవల రాజధానిలో జరిగిన సమీక్షలో డిజైన్ అకాడ్ రూపొందించిన ఆకతులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆమోదం తెలిపారు. ఈ పార్కు నిర్మాణాన్ని సొంతంగానే చేపట్టాలనే నిర్ణయానికి వుడా వచ్చింది. పార్కు నిర్మా ణం వూర్తయ్యాక, పలు విభాగాల్లో ఆదాయ వనరులను పెంచుకునేందుకు ప్రైవేటు సంస్థలను ఆహ్వానించే ఆలోచనలో ఉంది. ప్రస్తుతం అంచనాల నివేదిక తయారు చేస్తోంది. నగరంలోని హనుమంతువాక నుంచి బీఆర్‌టీఎస్ మార్గం పక్కన సింహాచలం వెళ్లే మార్గంలో ఏర్పాటుకానున్న ఈ ఉద్యానవనం భవిష్య త్తులో విశాఖ నగర ప్రజలకు ఆహ్లాదాన్ని పంచడమే కాకుండా దేశ, విదేశీ పర్యాటకులను సైతం అమితంగా ఆకుట్టుకోనుందని వుడా వీసీ పట్నాల బసంత్‌కుమార్ వెల్లడించారు.

ఆకట్టుకునేలా ఐటీ టవర్ల ఆకృతి

మధురవాడ ప్రాంతంలో విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ (వుడా) ఆధ్వర్యంలో నిర్మించనున్న ఐటీ టవర్లకు సంబంధించిన ప్రాథమిక ఆక తులు సిద్ధమయ్యాయి. 19.6 ఎకరాల్లో ఐటీ టవర్లతోపాటు మల్టీప్లెక్స్, నక్షత్ర హోటల్, వాణిజ్య సముదాయం నిర్మించనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే 40 ఐటీ కంపెనీలు ఆసక్తిచూవుతుండడంతో ఈ ప్రాజెక్టు వీలైనంత త్వరగా వూర్తిచెయ్యాలన్న సంకల్పంతో వుడా ఉంది.

ముడసర్లోవ ఉద్యానవనం
విస్తీర్ణం : 20 ఎకరాలు
నిర్మాణ వ్యయం: రూ. 30 కోట్లు
ఆక తులు: డిజైన్ అకాడ్ ఆర్కిటెక్ట్
పర్యవేక్షణ: ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ లిమిటెడ్గ
నిర్మాణ బాధ్యతలు: విశాఖపట్నం నగరాభివద్ధి సంస్థ (వుడా)
ప్రాజెక్టు పూర్తి లక్ష్యం: ఏడాదిన్నర
ఉద్యానవన ప్రత్యేకతలు: ఆంఫీ థియేటర్, థీమ్ విలేజి, గ్రాండ్ సెంట్రల్ వాటర్ బాడీ, ఫారెస్ట్ బోర్డ్ వాక్, ఓడ ఆకృతిలో రెస్టారెంటు, ఆహారశాలలు, పిల్లల ఆటలకు అనువైన మైదానం, వాటర్‌పార్కు, వాటర్ స్పోర్ట్స్, ఎనిమిది ఎకరాల్లో పిక్నిక్ స్పాట్‌గా మామిడితోట ప్రాంతం, గోల్ఫ్ క్లబ్, తెలుగు లిపి కళలతో సిగ్నేచర్ పెవిలియన్ పార్కు.. ఆ ప్రాంగణంలోనే సాంస్కృతిక కళా ప్రాంగణం.




పశువులకు బలవర్ధక పోషక దాణా కోసం దాణామతం



పశుసంవర్ధక శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి

(వెలగపూడి సూర్య ప్రధాన ప్రతినిధి) : రాష్ట్రంలో పశుగణాభివ ద్ధితో పాడిపరిశ్రమను గణనీయంగా వద్ధిలోకి తీసుకువచ్చేందుకు వీలుగా పశువు లకు బలవర్ధక పోషకాహారాన్ని చౌక ధరకు అందించేందుకు వీలుగా సబ్సిడీ ఇచ్చి దాణామత తయారీ యూనిట్లను ఏర్పాటుచేయిస్తున్నట్లు రాష్ట్ర మార్కె టింగ్, గిడ్డంగులు, పశుగణాభివృద్ధి, పాడిపరిశ్రమ, మత్స్యశాఖ, సహకార శాఖల మంత్రి సి. ఆదినారాయణరెడ్డి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 12 యూని ట్లు ఏర్పాటుకు ముందుకు వచ్చిన పారిశ్రామికవేత్తలకు మంత్రి మంగళవారం సచివాలయంలో సబ్సిడీ పత్రాలను అందచేశారు. రూ. 61.01 కోట్ల వ్యయం తో ఏర్పాటవుతున్న ఈ యూనిట్లకు యాభై శాతం సబ్సిడీని పశుసంవర్ధకశాఖ అందచేస్తోంది. పశుసంవర్ధక శాఖ అభివృద్ధి 11 నుంచి 12 శాతంగా ఉందని దీన్ని 20 శాతానికి పెంచాలన్నది ముఖ్యమంత్రి ఆశయమని మంత్రి ఈ సంధర్భంగా వివరించారు. అందుకు అనుగుణంగానే పశుసంవర్ధక శాఖ పశువులకు బలవర్ధక దాణాని తయారీని ప్రోత్సహించి పాడిరైతాంగానికి అందచేయాలని నిర్ణయించిందని అన్నారు.జిల్లాకు ఒక యూనిట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, ఇప్పుడు 12 యూనిట్లు ఏర్పాటుకు ముందుకు వచ్చారని తెలిపారు. పంట తీసుకున్న తర్వాత వథాగా పోతున్న మొక్కజొన్న, కందులు, మినుము, శెనగ తదితర మొక్కలను రైతులనుంచి సేకరించి వాటికి పోషకాలను జోడించి దాణామతాన్ని ఈ యూనిట్లు తయారుచేస్తాయని మంత్రి వివరించారు. దాణామ తం తయారీలో ఎక్కడా నాణ్యత లోపం ఉండరాదని, ఆలాగే పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని మంత్రి ఈ యూనిట్ల పారిశ్రామిక వేత్తలకు స్పష్టం చేశారు. సంపాదనే కాదు, రైతు సంక్షేమం పశువుల ఆరోగ్యం కూడా ముఖ్యమన్నది గుర్తుంచుకోవాలని తెలిపారు. పాడిరైతుందరూ ఈ దాణామ తాన్ని వినియోగించుకొని లబ్ధిపొందాలని కోరారు. పశువుల్ని ఇతర రాష్ట్రాల్లో కొనుగోలు చేసుకొనేందుకు పాడిరైతులకు వెసులుబాటు కల్పించామని మంత్రి పేర్కొంటూ ఇలా సరిహద్దు పొరుగు రాష్ట్రాల్లో కొనుగోలు చేసిన పశువుల్ని స్వగ్రామాలకు తీసుకువచ్చేందుకు రవాణా వ్యయాన్ని సమకూర్చాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోందని చెప్పారు. పశువు లకు చేస్తున్న బీమా ప్రీమియంను కూడా తగ్గించాలని ప్రభుత్వం ఆలోచి స్తోందని మంత్రి ఈ సంధర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి పేర్కొన్నారు. దాణామతం తయారీ యూనిట్ల ఏర్పాటుకు తోడు గ్రామాల్లో మోగా పశుగ్రాస క్షేత్రాలను కూడా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. పాడిపరిశ్రమ, మత్స్య పరిశ్రమ అభివద్ధి పట్ల ముఖ్యమంత్రి ఎంతో కత నిశ్చయంతో ఉన్నారని ఈ రెండు రంగాల్లో సరికొత్త ఆధునిక వసతులన్నీ కల్పిస్తున్నామని మంత్రి వివరించారు. ఈ సమావేశంలో పశుసంవర్ధకశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకష్ణ ద్వివేది, ఆ శాఖ డైరక్టర్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన సభ ఏర్పాట్లను పరిశీలించిన ఐజీ, ఎస్పీ



(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా ఉన్న బైబిల్ మిషన్ ప్రాంగణంలో జనసేన నిర్వ హిస్తున్న ఆవిర్భావ దినోత్సవ సభ ఏర్పాట్లను గుంటూరు జిల్లా అర్బన్ ఎస్పీ విజయరావు, ఐజీ గోపాలరావులు పరిశీలించారు. వేదిక ఏర్పాట్ల వద్ద చేపడుతున్న భద్రతా ఏర్పాట్లపై ఆరా తీశారు. సభకు ఎంతమంది వస్తు న్నారనే వివరాలను పార్టీ నేతలను అడిగి తెలుసుకున్నారు. వాహనాల నిలువు దల ప్రాంతాలను ఐజీ తనిఖీ చేశారు. జిల్లాల నుంచి వస్తున్న సమాచారం మేరకు అదనంగా మరో ఆరు బాక్సులను ఏర్పాటు చేశామని పార్టీ నేతలు గద్దె తిరుపతిరావు, అర్జున్, సందీప్, కేకే ఎస్పీ దష్టికి తీసుకొచ్చారు. 400 మంది ముఖ్యులు సభకు వస్తు న్నారని వారి వాహనాలకూ పాస్‌లు మంజూరు చేశా మని ఎస్పీకి వివరించారు. 150 మంది ఎన్ఆర్ఐలకు ఆహ్వానాలు పంపించా మని వారూ వస్తున్నట్లు సమాచారం అందించారని తెలిపారు. ఎంత మంది వచ్చినా ఎలాంటి అసౌక ర్యం కలగకుండా అని ఏర్పాటు చేస్తున్నామని అన్ని పనులు పూర్తి చేస్తామని చెప్పారు. 14వ తేదీ మధ్యాహ్నం నుంచి కార్యకర్తలు సభాప్రాంగణానికి చేరుకుంటారని తెలిపారు. జనసేన పార్టీనేతలు ఇచ్చిన సమాచారం మేరకు 800మందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ వైటీ నాయుడు, డీఎస్పీలు రామాంజ నేయులు, సరిత తదితరులు పాల్గొన్నారు.


దుర్గమ్మ పాలకమండలి కీలక నిర్ణయాలు



విజయవాడ, సూర్య బ్యూరో : బెజవాడ కనకదుర్గమ్మ పాలకమండలి కీలక నిర్ణ యాలు తీసుకుంది. ఆలయానికి వచ్చే భక్తు లు అమ్మవారికి సమర్పించే చీరల్ని ఇకనుంచి దేవస్థానం తరవునే అందించ నున్నట్టు ఈవో పద్మ తెలిపారు. ఆలయ అభివద్ధి, భక్తులకు కల్పించే సౌకర్యాలపై చర్చించేం దుకు మాడపాటి అతిథి గృహంలో పాలకమండలి సమావేశమైంది. ఈవో పద్మ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశానికి పాలక మండలి ఛైర్మన్ గౌరంగబాబు, సభ్యులు హాజరయ్యారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు బయటి వ్యాపారులు చీరల పేరుతో గుడ్డముక్కలను విక్రయిస్తూ మోసం చేస్తున్నారని, అలాగే ఆ చీరముక్కలు దేనికీ పనికారాక పక్కన పెట్టాల్సిన పరిస్థితి వస్తోందని అభిప్రాయపడ్డారు. అందుకే ఆలయంలోనే కౌంటర్లు పెట్టి రూ.250లకు చీర, వూజా సామగ్రి ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే సీవీ రెడ్డి ఛారిటీస్‌లో ఇటీవల అందుబాటులోకి వచ్చిన డార్మెటరీలను ఇకనుంచి వివాహాది శుభకార్యాల కోసం అద్దెకు ఇవ్వాలని నిర్ణయించారు. వీటితో పాటు మల్లికార్జున మహా మండపంలోని 2,3,4 అంతస్థుల్లో వివాహాది కార్యక్రమాలకు అనుమతించ నున్నారు. ఆర్జిన సేవల్లో పాల్గొనేవారికి గతంలో ఇచ్చే చిన్న లడ్డూల స్థానంలో పెద్ద లడ్డూలు ఇవ్వాలని సమావేశంలో తీర్మానించారు. టెండర్లు, వేలం పాటల్లో పాలక మండలి సభ్యుల పర్యవేక్షణ కు అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

పకడ్బందీగా పదో తరగతి పరీక్షలు

విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలి: మంత్రి గంటా



(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : ప్రైవేటు పాఠశాలలు రుసుములు బకాయిల పేరిట విద్యా ర్థులకు హాల్‌టిక్కెట్లు ఇవ్వకపోతే ఉపేక్షించేది లేదని, హాల్‌టికెట్లు ఇవ్వకుండా వేధిస్తే కఠిన చర్య లు తప్పవని మంత్రి గంటా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. విజయవాడలోని తన కార్యాలయం నుంచి పదోతరగతి పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. మార్చి 15నుంచి ప్రారంభం కానున్న పదోతరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరీక్ష సమయానికి అర్ధగంట ముందు విద్యార్థులు పరీక్షా కేంద్రానికి రావాలన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలోనూ కంట్రోల్ రూమ్, టోల్ ఫ్రీ నంబరు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సదుపాయాలపై దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2384 కేంద్రాల్లో 6,17,484మంది పరీక్ష రాయనున్నారని, సమస్యాత్మక సెంటర్లలో సీసీటీవీలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. సెంటర్ లోకేషన్ యాప్‌ను రూపొందిం చామని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సంధ్యారాణి వెల్లడించారు. ఏమైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నెంబరు- 0866 - 2974450, 2974550కు ఫోన్‌చేయాలని మంత్రి గంటా వెల్లడించారు.

బాబును అణగదొక్కేందుకు కేంద్రం ప్లాన్ : బుద్దా

విజయవాడ, సూర్యబ్యూరో : మైనారిటీల పక్షాన నిలిచినందుకే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని అణగదొక్కేందుకు కేంద్రం చూస్తోందని టీడీపీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ కాంగ్రెస్‌కు పట్టిన గతే వైసీపీ, బీజేపీకి పడుతుందని, ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా కేంద్రప్రభుత్వం వ్యవహరి స్తోం దన్నారు. రాష్ట్రంపై కేంద్రం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని, అలాగే వైసీపీ, బీజేపీ మధ్య రహస్య ఒప్పందం కుదిరిందని ఆయన ఆరోపించారు. ఈ ఒప్పందంలో భాగంగానే జగన్‌ను బీజేపీ నేతలు విమర్శించడం లేదని, సీఎంకు అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా ఆర్థిక నేరస్తుడికి ఇవ్వడాన్ని ప్రజలు గమనిస్తున్నారని బుద్దా వెంకన్న అన్నారు.

విద్యార్థుల సైన్స్ ఇన్నోవేషన్స్‌అటవీ సంరక్షణాధికారి హెచ్‌సి మిశ్రా



విజయవాడ, సూర్య బ్యూరో : విద్యార్థుల సైన్స్ ఇన్నోవేషన్స్ 2017-18ను రాకేష్ పబ్లిక్ స్కూల్‌లో తెలంగాణా రాష్ట్ర ముఖ్య ప్రధాన అటవీ సంరక్షణ అధికారి హెచ్‌సి మిశ్రా ప్రారంభించారు. మొదటిగా రెండు ఎర్ర చందన మొక్కలను, ఒక గంధవు మొక్కను స్కూలు ప్రాంగణంలో నాటి అనంతరం రిబ్బన్ కటింగ్‌తో ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేశారు. సుమారు 1200లకు పైగా విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థుల నైవుణ్యాన్ని, పరిశోధనా శక్తిని అభినందించారు. హెచ్‌సి మిశ్రా మాట్లాడుతూ సైన్స్ మానవ జీవితం రెండు విడదీయలేని బృందం అని, సైన్స్ వలన మానవు డు గ్రహాంతర స్థాయిలకు ప్రయాణిస్తున్నాడని, విద్యార్థులు ప్రాజెక్టుల గురించి వివరించే విధానాన్ని అబ్బురపడ్డానన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిం చిన నిర్వాహకులు ఎన్.వి.రావు మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆలోచనలకు పదునుపెట్టి ఉపాధ్యాయులు, తల్లిదం డ్రుల సహకారంతో డాబాపై వ్యవసా యం చేసే విధానం, పోలవరం ప్రాజెక్ట్, టమాటా నుండి విద్యుత్, చెట్లను పెంచ వలసిన ఆవశ్యకత, బాల వివాహాల ద్వారా కలిగే నష్టాలు, వర్షవునీటి సద్వినియోగం, అనేక రసాయన ప్రయో గాలు మొదలైన విషయాలను విద్యా ర్థులు చక్కగా ప్రదర్శించారని అభినం దిం చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖాధికారి మానేపల్లి నారాయణ మూర్తి, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రదీప్, ప్రవీణ్ ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం-సికింద్రాబాద్ మధ్య ప్రత్యేక రైళ్లు



విజయవాడ, సూర్య బ్యూరో : ప్రయాణికుల రద్దీని దష్టిలో ఉంచుకుని ఈ నెల 16, 18 తేదీల్లో నర్సాపూర్ - సికింద్రాబాద్ - నర్సా పూర్ మధ్య రెండు ప్రత్యేక రైళ్లను నడువు తున్నట్టు రైల్వే అధికా రులు తెలిపారు. 07256 నెంబర్ రైలు 16న రాత్రి 8 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 6.45 గంటలకు నరసాపురంకు చేరుకుంటుంది. 07255 నెంబర్ రైలు 18న నర్సాపూర్‌లో రాత్రి 9.10కి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8.25 గంటలకు సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది.

అసెంబ్లీ సమావేశాల్లోనే జర్నలిస్టుల ఇళ్లకు నిధులు

పౌర సంబంధాల శాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులు

విజయవాడ, సూర్య బ్యూరో : అసెంబ్లీ సమావేశాల్లోనే జర్నలిస్టుల ఇళ్లకు నిధులు ప్రకటిస్తామని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖామంత్రి కాల్వ శ్రీనివాసులు హామీ ఇచ్చారు. ఆయన ఛాంబర్‌లో ఏపిజెఎఫ్ నాయకులు కలిసి జర్నలిస్టుల సంక్షేమ నిధికి రాష్ట్ర బడ్జెట్‌లో 100 కోట్లు కేటాయించడం, 20 సంవత్సరాల సర్వీసు కలిగి, 60ఏళ్ళు నిండిన జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించడం, అర్హులైన జర్నలిస్టులకు 2018 మార్చి 31వ తేదీలోవు నూతన అక్రెడిటేషన్‌లను మంజూరు చేయడం, గడువు పూర్తయిన వెంటనే జర్నలిస్టుల హెల్త్ కార్డులను రెన్యువల్ చేయించాలని, రాజధానిలో మీడియా హౌస్ ఏర్పా టు చేయడం, అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రెస్‌క్లబ్‌లు నిర్మించాలని తదితర డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని అందించగా సానుకూలంగా స్పందించి మంత్రి కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ ఆర్థిక మంత్రికి రూ. 200 కోట్లకు ప్రతిపాదనలు అసెంబ్లీ సమావేశాల్లో అందించనున్నట్లు, త్వరలో విధివిధానాలకు కమిటీ జీవో అందించనున్నట్లు తెలిపి ఏపీజేఎఫ్ నాయకులకు మంత్రి స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీజేఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెవుల కృష్ణాంజ నేయులు, నాయకులు యేమినేని వెంకటరమణ, కొండూరి శ్రీనివాసరావు, వీర్ల శ్రీరామ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



నూతన ఆరంభానికి నాంది ఉగాది



అమరావతి, సూర్య బ్యూరో : నూతన ఆరాంభానికి నాంది ఉగాది. తెలుగు వారి నూతన సంవత్సరానికి ప్రతీకగా నిలిచే ఈ ఉగాది వేడుకలలో భాగంగా గ్రేట్ ఈస్ట్రన్ ఇప్పుడు గేట్ ఉగాది ఆఫర్ గోఫర్ గోల్డ్‌ను ప్రకటించింది. దీని ద్వారా వినియోగ దారులు ప్రతిగంట ఓ బంగారు నాణెం పొందే అవకాశం వుంది. నటులు సీతానారాయణ్, జెన్నీ హనీలు ప్రారంభించారు. నిర్వాహ కులు, నటులు మాట్లాడుతూ ఉగాది వేళ వినియోగదారులకు మరింత సంతో షాన్ని గోఫర్ గోల్డ్ ఆఫర్‌తో అందించాలనుకుంటున్నామన్నారు. విజయవాడ, విశాఖ, గుంటూరులలో మార్చి 18 వరకు అందుబాటులో వుంటుంది దీనిని ప్రజలకు ఉపయోగించుకోవాలన్నారు.



మహోన్నతంగా... ఆదర్శంగా...
'మహా' రైతు పాదయాత్ర



తమ న్యాయమైన డిమాండ్లు తీర్చని ప్రభుత్వ వైఖరులను నిలదీస్తూ, రైతన్నలు అఖిల భారత కిసాన్ సభ ఆధ్వర్యంలో రైతులు, గిరిజనులు కిసాన్ లాంగ్ మార్చ్‌కు సిద్ధమయ్యారు. మహారాష్ట్ర అసెంబ్లీ ముట్టడి లక్ష్యంగా సాగిన ఈ ర్యాలీలో కొన్ని నినాదాలు వినిపించినా, మౌనమే తమ నిరసనగా ఎర్రని ఎండలో జాతీయ రహదారిపై కూడా వీరిలో అత్యధికులు కాళ్లకు చెప్పుల్లేకుండానే నాసిక్ నుంచి ముంబాయి వరకు 180 కిలోమీటర్ల పాదయాత్ర చేశారు. రోజుకు 30 కిలోమీటర్లు నడుచుకుంటూ రాత్రి వేళలో రోడ్లపైనే పడుకుంటూ, ఆరు రోజుల పాటు తమ పాదయాత్ర చేసిన వీరంతా ఆదివారం రాత్రికే ముంబై శివారునుంచి ఆజాద్ మైదాన్‌కు చేరుకుని, ఉదయమే అసెంబ్లీని ముట్టడించాలన్నది యోచన. అయితే, ఉదయం పదో తరగతి పరీక్షలు ఉండడంతో, ట్రాఫిక్‌ను స్తంభింపజేయరాదని, ఇబ్బంది కలిగించకూడదనే ఉద్దేశంతో ముట్టడిని సాయంత్రానికి వాయిదా వేసి రైతన్నలు తమ విజ్ఞతను చాటుకోవటం సామాజిక మీడియాలో ప్రశంసాపూర్వకమైంది. దేశంలో అందకి ఆదర్శంగా నిలచిన మహా రైతుల యాత్ర గురించి మీ కోసం...

చీమల దండు అని వినడమేగానీ ఎవరూ చూసి ఉండరు. మహారాష్ట్రలో రైతులు అచ్చం చీమల దండులా కదిలారు. సమస్యల పరిష్కారం కోసం పదం పదం కలిపారు. పోరు బాట పట్టారు. ప్రభుత్వాలు బ్యాంకుల ద్వారా అమలు చేస్తున్నామంటున్న రుణాలను పొంద లేక ప్రైవేటు వడ్డీ వ్యాపారుల నుంచి అధిక మొత్తాల్లో అప్పులు చేసి సేద్యం సాగించినవారంతా ఏకమయ్యారు. రుణమాఫీలతో పాటు మరిన్ని డిమాండ్లతో జరిపిన పాదయాత్ర భారత దేశ చరిత్రలో నిజంగా అమోఘం, అద్వితీయం.

ఏపీలో భారీ పెట్టుబడులు

రిలయన్స్ ఆంధ్రప్రదేశ్ లో భారీ ఎతున పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైంది వ్యవసాయంతో పాటు ఎలక్ట్రానిక్స్ రంగంలో ఈ సంస్థ పెట్టుబడు లు ... రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ ఇటీవల అమరావతిలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితో పలు అంశాలపై సుదీర్ఘంగా ... జరిపారు. ఈ సందర్భంగా ఏపీ సచివాలయంలో అమలు చేస్తున్న రియల్‌టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ) సెంటర్‌ను అంబానీ సందర్శించారు. దీని పని ... చంద్రబాబు స్వయంగా ముఖేష్ అంబానీకి ... రిలయన్స్ ప్రాథమికంగా అంగీకరించిన ... ప్రకారం తిరుపతిలో 150 ఎకరాల్లో ఎలక్ట్రానిక్స్ ... ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ... కోటి జియో సెల్‌ఫోన్లు ... చిప్ డిజైన్స్ ... ఎలక్ట్రానిక్స్ ... ఎలక్ట్రానిక్స్ వస్తువుల తయారీ ... శిక్షణ కూడా ... 50 ఎకరాల్లో డిజిటల్ ... ఎకో సిస్టమ్ ... అంగీకరించారు ... 150 మెగావాట్ల ... [illegible]

ప్రభుత్వాలు బ్యాంకుల ద్వారా అమలు చేస్తున్నామంటున్న రుణాలను పొందలేక ప్రైవేటు వడ్డీ వ్యాపారుల నుంచి అధిక మొత్తాల్లో అప్పులు చేసి సేద్యం సాగిస్తున్నారు. వితన్నాలు మొదలుకొని ఎరువులు, పురుగుమందుల వరకూ అన్నింటి ధరలూ పెరిగిన కారణంగా ... [illegible] హక్కుల పరిరక్షణ చట్టం కింద తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలివ్వాలని, అకాల వర్షాలవల్ల, చీడపీడలవల్ల నష్టపోయిన పత్తిరైతులను ఆదుకోవాలని స్వామి నాథన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా పంటలకు గిట్టుబాటు ధరలు నిర్ణయించాలని, వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయాలని తమ డిమాండ్లు అసెంబ్లీ ముట్టడి ద్వారా ప్రభు త్వం ముందు ఉంచి సాధించుకోవాలని భావించారు. అఖిల భారత కిసాన్ సభ సారధ్యంలో నాసిక్ నుండి ముంబై వరకు180 కిలోమీటర్లు పాదయాత్రను చేయాలని నిర్నయించారు.

పగలంతా ముంబయి–ఆగ్రా జాతీయ రహదారి వెంట నడుస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాత్రుళ్ళు రోడ్ల పక్కనే సేద తీరు తూ ర్యాలీ నిర్వహిస్తున్న రైతన్నలకు బాసటగా వారిలో మరింత ఉత్సాహం పెంచడంతో పాటు చైతన్యపరిచేందుకు అఖిలభారతీయ కిసాన్ సభ. సాంస్కృతిక కార్యక్రమాలు ఆహ్లాదభరితం చేసాయి.

ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ చోటు చేసుకోకుండా మహారాష్ట్ర రైతులలాంగ్ మార్చ్‌లో కొందరు తల్లులు తమ పిల్లల్ని చెంకలో వేసుకుని వచ్చారు. కాళ్లకు చెప్పుల్లేకుండా ఉన్నా వారితో పాటు అనారోగ్యం బారిన పడిన వారూ, కనీసం కట్టుకోవడానికి సరైన బట్టల్లేని వారూ ఈ రైతాంగంలో ఉన్నారు. వీరిలో చాలా మంది అణగారిన గిరిజన సామాజిక వర్గానికి చెందిన వారు చాలా మంది ఉన్నారు. రైతాంగం ఒక్కొక్కరిగా ఓ చోట చేరి వందల సంఖ్యలో నాసిక్‌లో ప్రారంభించిన పాదయాత్ర ఉద్యమానికి రాష్ట్ర రైతాంగం నుంచి ఎనలేని మద్దతు లభించింది. మార్గమధ్యంలో వందలాది రైతులు, మహిళలు, ఎర్రజెండాలు, ఎర్రటోపీలు ధరించి, ఎర్రటి ఎండలో విరామమెరుగక కలసి నడవటం ప్రారంభించారు. రాత్రి వేళల్లో ఎముకలు కొరికే చలిలో రొడ్డు పక్కనే సగం నిద్ర పోయి. జనం పెట్టింది తింటూ అర్ధాకలితో... పాదాలు బొబ్బలెక్కి, చర్మాలు ఊడిపోయి నెత్తురోడే కాళ్ళతో, మహిళలు, వృద్ధులు చేసిన పోరు యాత్రకు మహారాష్ట్ర ఫడ్నవీస్ సర్కార్ దిగిరాక తప్పలేదు

భిన్నంగా వ్యవహరించిన సర్కార్

అసెంబ్లీ ముట్టడి అంటే నిర్బంధాలు, ఆందోళన కారుల అరెస్టులు సర్వసాధారణం. . రైతులను అడ్డుకుంటే చెడ్డపేరొస్తుందనే భయంతో ఫడ్నవిస్ సారథ్యంలోని బీజేపీ సర్కారు మౌనంగా ఉండిపోయింది. రైతుల ఆందోళనను అణచివేసే విధంగా ఎక్కడా ప్రయత్నించలేదు. ఎక్కడికక్కడ పోలీసుల్ని పెట్టి మార్గ మధ్యంలో అరెస్టులు చేయించలేదు. వారి నిరసన గళం ముంబై వీధుల్లో వినబడనీయకూడదన్న పట్టుదలకు పోలేదు. పైగా వారికి పూర్తి భద్రత కల్పిస్తూ సహకరిం చింది. వారితో మాట్లాడి, వారి కోరికలను నెరవేర్చే ప్రయత్నించడం కూడా మంచి పరిణామమే. అలాగే ఆందోళనలు చేస్తున్న రైతులతో చర్చలు కోసం తన సారథ్యంలోనే ఓ కమిటీని ఏర్పాటు చేసుకుని. చర్చల తర్వాత సీఎం ప్రకటన చేశారు. రైతాంగ సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్తామని, పంటలకు పెట్టుబడితో పోలిస్తే 1.5 రెట్లు ఎక్కువగా గిట్టుబాటు ధర కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఒక కుటుంబానికి రూ. 1.5లక్షల రుణాన్ని మాఫీ చేసే అంశాన్ని పరిశీలిస్తామన్నారు. రైతు కుటుంబాలకు వెంటనే రేషన్ కార్డులు ఇస్తామన్నారు. దాదాపు అన్ని డిమాండ్లను నెరవేర్చడానికి అంగీకరించామని తెలిపారు. అలాగే యాత్ర విజ యవంతంగా ముగియడం పట్ల రైతాంగానికి కృతజ్ఞతలు చెపుతూ, నడిచినడిచి అలసి పోయిన రైతులను తిరిగి స్వస్థలాలకు పంపేందుకు రెండు ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసారు.

ఆందోళనకు సరికొత్త అర్థం

ఈ ఉద్యమం కారణంగా తమ పిల్లల పదో తరగతి పరీక్షలకు అంతరాయం కలుగుతుందని, సకాలంలో పరీక్షాకేంద్రాలకు చేరుకోవడం అసాధ్యమవుతుందని తల్లిదండ్రులు ఆందో ళన పడ్డారు. అది తెలుసుకుని నిర్వాహకులు యాత్రలో కొన్ని మార్పులు చేసుకుకోవటం పట్ల సామాజిక మీడియాలోనూ హర్షం వ్యక్తమవుతోంది. పర్యవసానంగా విద్యార్థులు, తల్లిదండ్రులు కూడా పరీక్ష పూర్తయ్యా క రైతుల దగ్గరకెళ్లి కృతజ్ఞతలు చెప్పారు. కమ్యూనిస్టులంటే ససేమిరా గిట్టని శివసేన ఈ యాత్రకు మద్దతు ప్రకటించడం ఒక విశేషమైతే, తొలి నాలుగు రోజులు ఈ రైతు ర్యాలీని తీసి పడేసిన మీడియా సైతం శిరసు వంచి రైతన్నలకు పాదాభివందనం చేసి మరీ వారి డిమాండ్లకు మద్దతుగా నిలవటం విశేషం.

ఏది ఏమైనా ఈ ఆందోళన మహారాష్ట్ర పాలకులకు మాత్రమే కాదు అన్ని రాష్ట్రాల పాలకులకూ హెచ్చరికే అని చెప్పక తప్పదు. వాగ్దానాలిచ్చి మాట తప్పితే రైతులు మునుపటిలా మౌనంగా ఉండరని, తిరగబడతారని ప్రభుత్వ నేతలు గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

– సత్యగోపాల్, హైదరాబాద్

ఆదరణ అపూర్వం

భారీ పాదయాత్రగా వచ్చిన రైతులను చూసి ముంబైకర్లు మురిసి పోయారు. తలువులు బిడాయించుకోకుండా, వారికి పూర్తిగా మద్దతు తెలిపారు. వీధుల్లోకి వచ్చి వారికి స్వాగతించారు. రైతన్నలపై పూల వాన కురిపించారు. వారితో ఆప్యాయంగా మాట్లాడారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. మరికొందరు బిస్కెట్లు, స్నాక్స్, ఆహార పదార్థాలు అందించారు. కాళ్లకు చెప్పులు కూడా లేకుండా 180 కిలోమీటర్లు నడుచుకుంటూ వచ్చిన వారికి ఇంకొందరు పాదరక్షలను ఇచ్చారు. పేరుమోసిన వైద్యులు కాళ్లు పగిలిపోయిన ఎందరికో ఉచిత వైద్యం చేసి తమ మానవతని చాటుకున్నారు. డబ్బావాలాలు రైతుల కోసం ప్రత్యేకంగా ఆహార పదార్థాలు తయారు చేసి అందించారు. పాఠశాల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలతో పాటు రాజకీయ పార్టీల నేతలు కూడా పంపిణీలో పాల్గొనడం చూపరులను విశేషంగా ఆకర్షించింది.

























సూర్య సినిమా

సంవత్సరాదికి ప్రచారానికి శ్రీకారం!



ఎస్ఆర్‌టి ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై 'సోగ్గాడే చిన్నినాయనా, రారండోయ్ వేడుక చూద్దాం' లాంటి సూపర్‌హిట్ చిత్రాల దర్శకుడు కళ్యాణ్‌కృష్ణ దర్శకత్వంలో.. 'రాజా ది గ్రేట్'తో అదరగొట్టిన మాస్ మహారాజా రవితేజ హీరోగా.. రామ్ తాళ్లూరి నిర్మిస్తున్న సినిమా ఫస్ట్ లుక్‌ని తెలుగువారి మొదటి పండుగ ఉగాది రోజు విడుదల చేయనున్నారు.

రవితేజ సరసన మాళవికశర్మ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో జగపతిబాబు, బ్రహ్మానందం, జయప్రకాశ్, రఘుబాబు, సుబ్బరాజు, ఆలి, పోసాని, అన్నపూర్ణమ్మ, ప్రియదర్శి, సురేఖావాణి, ప్రవీణ్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.

దాదాపు అరవై శాతం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని మే చివరి వారంలో విడుదల చేయాలని నిర్మాతలు భావిస్తున్నారు. ఫిదా ఫేం శక్తికాంత్ కార్తీక్ సంగీత సారధ్యం వహిస్తున్న ఈ చిత్రానికి ఛోటా కే ప్రసాద్ కూర్పు, బ్రహ్మ కడలి కళ, ముఖేష్ ఛాయాగ్రహణం సమకూరుస్తున్నారు!!

మహిళా కబడ్డీ పాట విడుదల



ఆర్.కె. ఫిలింస్ పతాకంపై ప్రతాని రామకృష్ణగౌడ్ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తోన్న లేడీ ఓరియెంటెడ్ చిత్రం 'మహిళా కబడ్డీ'. రచన స్మిత్ ప్రధాన పాత్రలో నటిస్తోంది. ఇటీవలే ఈ చిత్రం మూడో షెడ్యూల్ పూర్తి చేసుకుంది. ఈ చిత్రం కోసం ఉగాది పండుగపై ఒక ప్రత్యేక పాటను సంగీత దర్శకుడు బోలే షావళి సంగీత సారథ్యంలో రూపొందించడం జరిగింది. ఈ పాటను 'మా' అధ్యక్షుడు శివాజీరాజా ఆవిష్కరించారు.

దర్శక నిర్మాత ప్రతాని మాట్లాడుతూ... 'ఒక పల్లెటూరు అమ్మాయి భారతదేశం గర్వపడే స్థాయిలో కబడ్డీ ఛాంపియన్‌గా ఎలా ఎదిగిందనేది మెయిన్ కథాంశం. శివాజీరాజా కూడా ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు. అలాగే మా చిత్రంలో ఫేమస్ సింగర్ మంగిలి కూడా ఒక పాట పాడారు' అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఫిలిం చాంబర్ సెక్రటరీ ముత్యాల రాందాస్, ఏడిద శ్రీరామ్, సింగర్ వరం, సంగీత దర్శకుడు బోలే షావళి సినిమాటోగ్రాఫర్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు!!

ససేమిరా అంటున్న సింధు



బ్యాడ్మింటన్ ప్లేయర్ పి.వి.సింధుతో సినీ రంగ ప్రవేశం చేయించాలని చాలా రోజులుగా చాలామంది గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే వాటిని ఆమె సున్నితంగా తిరస్కరిస్తూ వస్తోంది. కొన్ని ప్రోడక్ట్‌లకు, సంస్థలకు మాత్రం ప్రచారకర్తగా వ్యవహరిస్తోంది!

అయితే బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్ కోసం గ్లామర్ మెయింటైన్ చేయాల్సి వస్తున్న సింధు స్టిల్స్‌ను ఆధారం చేసుకొని.. అతి త్వరలోనే ఆమె సినిమా రంగంలోకి అరంగేట్రం చేయనున్నదనే ప్రచారం ఇటీవల మొదలైపోయింది!

దాంతో ఆమె 'తనకు అలాంటి ఆలోచన ఎంతమాత్రం లేదని.. బ్యాడ్మింటన్‌లో మన దేశానికి మరిన్ని పతకాలు తీసుకురావడంపైనే తన ధ్యాసంతా' అని తేల్చి చెప్పాల్సివచ్చింది. సింధుకి సీనియర్ అయిన బాడ్మింటన్ స్టార్ గుత్తా జ్వాల 'గుండె జారి గల్లంతయ్యిందే'లో ఓ పాటకు స్టెప్పులేసి, సినిమా రంగంపై తనకు గల ఆసక్తిపై స్పష్టమైన సంకేతాలిచ్చింది. అయితే ఆమె ఇచ్చిన సంకేతాలు సరిగ్గా చేరలేదో ఏమో కానీ.. ఆ సినిమా తర్వాత గుత్తా జ్వాల మరే సినిమాలోనూ నటించలేదు!

గ్లామర్ పరంగా గుత్తా జ్వాల కంటే మెరుగ్గా ఉండే సింధుని ముగ్గులోకి దింపాలని చాలామంది ప్రయత్నించినా.. ప్రస్తుతానికి ఆ ప్రయత్నాలు కార్యరూపం దాల్చలేదు. ఒకవేళ తనపై బయోపిక్ తీసే ప్రపోజల్‌తో ఎవరైనా సంప్రదిస్తే అప్పుడేమైనా సింధు సానుకూలంగా స్పందిస్తుందేమో చూడాలి!!



విచారణకు నిరాకరణ!

అతిలోక సుందరి శ్రీదేవి అకాల మరణం ఆమె అభిమానులను ఎంతగా కలవరపరిచిందీ తెలిసిందే. ఇప్పటికీ వారు 'శ్రీదేవి ఇకలేదు' అనే వాస్తవాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. ముఖ్యంగా శ్రీదేవి నిష్క్రమణంపై ముసురుకొన్న వివాదం పలువురు అభిమానులను తీవ్రంగా బాధిస్తోంది!

అందుకే శ్రీదేవి అంటే పడి చచ్చేంత అభిమానమున్న ఉత్తరాదికి చెందిన ఓ వీరాభిమాని.. శ్రీదేవి మృతిపై విచారణ జరిపించాలని ప్రజా ప్రయోజన వ్యాజ్యం కింద ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాడు. శ్రీదేవి మరణంపై తనకు కొన్ని అనుమానాలున్నాయని పేర్కొన్నాడు!

అయితే, శ్రీదేవి మరణం మరొక దేశంలో చోటు చేసుకోవడం, దానిపై ఆ దేశ ప్రభుత్వం సుదీర్ఘ విచారణ జరిపించి.. ఆమె మరణం వెనుక ఎలాంటి కుట్ర లేదని తేల్చి చెప్పిన నేపథ్యంలో.. ఈ కేసును విచారించలేమంటూ కోర్టు కొట్టేసింది!!

గులేబకావళి కోసం సొగసుల గుబాళింపు!



ప్రభుదేవా, హన్సిక జంటగా నటించిన తమిళ చిత్రం 'గులేబకావళి'. కల్యాణ్ దర్శకత్వం వహించారు. సీనియర్ నటి రేవతి ఓ శక్తివంతమైన పాత్రలో నటించారు. తమిళనాట సంక్రాంతికి విడుదలైన ఈ చిత్రం అక్కడ ఘన విజయాన్ని నమోదు చేసుకుంది. కాగా ఇప్పుడు ఈ చిత్రాన్ని అదే పేరుతో సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ పతాకంపై మల్కాపురం శివకుమార్ తెలుగులోకి అనువదిస్తున్నారు. ఈ నెల 23న తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది.

'గులేబకావళి అనే గ్రామంలో నిక్షిప్తమైన నిధి కోసం జరిగే అన్వేషణ నేపథ్యంలో ఈ కథ కొనసాగే ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే హైలైట్‌గా వుంటుంది. ఇండియాన్ మైఖేల్ జాక్సన్ ప్రభుదేవా నృత్యాలు, హన్సిక గ్లామర్, నటన ప్రధాన హైలైట్‌గా వుంటుంది అని నిర్మాత మల్కాపురం చెబుతున్నారు!!

సుమంత్ 25వ చిత్రం ఆరోజు మొదలవుతుంది!



'మళ్లీ రావా' చిత్రంతో మళ్లీ ఫామ్‌లోకి వచ్చిన సుమంత్ 25వ చిత్రం ఉగాదికి ప్రారంభం కానుంది. టారస్ సినీ కార్ప్ పతాకంపై ధీరజ్ బొగ్గారం-సుధాకర్‌రెడ్డి బీరం సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం ద్వారా సంతోష్ జాగర్లమూడి దర్శకుడిగా పరిచయం కానున్నాడు. మెచ్యూర్డ్ లవ్ స్టోరీగా తెరకెక్కనున్న ఈ చిత్రానికి సంబంధించిన మిగతా వివరాలు ఉగాది రోజు ప్రకటిస్తారు. 'సత్యం, గోదావరి, గౌరి' వంటి హిట్స్ కలిగిన సుమంత్.. 'మళ్లీ రావా' వరకు సక్సెస్‌ల కోసం ఓపిగ్గా ఎదురు చూడాల్సి వచ్చింది. 'మళ్లీ రావా' మంచి విజయం సాధించడంతో సుమంత్ కెరీర్ మళ్లీ ఊపందుకుంది!!

సంతసంగా సాంగేసుకుంటున్నారు!



సూర్య భరత్‌చంద్ర-శ్రావ్యారావు జంటగా శ్రీ సుబ్రమణ్య పిక్చర్స్ పతాకంపై శ్రీజైవర్ధన్ బోయెనేపల్లి నిర్మిస్తోన్న చిత్రం 'సంత'. మట్టి మనుషుల ప్రేమకథ' అనేది ట్యాగ్ లైన్. నెల్లుట్ల ప్రవీణ్ చందర్ దర్శకుడు. ఓ సంత నేపథ్యంలో ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతొన్న ఈ సినిమా ప్రస్తుతం పాటల చిత్రీకరణ జరువుకుంటోంది.

దర్శకుడు ప్రవీణ్ చందర్ మాట్లాడుతూ.. సంత తొలి షెడ్యూల్ పూర్తయింది. ఈ షెడ్యూల్‌లో ఓ పాట కూడా పిక్చరైజ్ చేశాం. ఈ నెల 14 నుంచి మిగిలిన టాకీ పార్ట్ మరియు మిగతా పాటలను చిత్రీకరిస్తాము' అన్నారు!!

అతను రాసిన పాట.. అతనిపై పాట రాసేలా చేసింది!

రంగస్థలం కోసం చంద్రబోస్ రాసిన 'ఎంత సక్కగున్నావే' పాట ఎంత పెద్ద హిట్టయ్యిందో తెలిసిందే. కోట్లాది తెలుగు సంగీత ప్రియులను ఉర్రూతలూగిస్తూ.. యు ట్యూబ్‌లో సంచలనం సృష్టిస్తున్న ఈ పాట తాజాగా మరో ఘనత సొంతం చేసుకుంది. 'ఎంత సక్కగున్నావే' పాట రాసిన చంద్రబోస్‌పై వంశీ కమల్ అనే కుర్రాడు.. ఆ సాంగ్ స్టయిల్‌లోనే పాట రాయడం అందరి దృష్టినీ అమితంగా ఆకట్టుకుంటోంది. పాటకు వస్తున్న స్పందనకే పరవశించిపోతున్న పాటల రచయిత చంద్రబోస్.. ఇప్పుడు ఏకంగా ఆ పాట స్టయిల్‌లో తనపైనే ఒక పాట రాయడం చూసి, విని ఆనందంతో తబ్బిబ్బు అయిపోతున్నారు. ఆయన ఆనందం ఆయన మాటల్లోనే.. !!

నేను నా సాహితీ ప్రస్థానంలో ఎన్నో పాటలు రాశాను. ఎన్నో పురస్కారాలు, అభినందనలు అందుకున్నాను. కానీ ఎంత సక్కగున్నావే పాటకు వస్తున్న స్పందన మాత్రం అపూర్వం. దాదాపు 15 రోజులు నా ఫోన్ మోగుతూనే వుంది. ప్రశంసల జల్లు కురుస్తూనే వుంది!


సినిమా ప్రముఖులు, స్నేహితులు, బంధువులు, పరిచయస్తులు అందరి నుండి, అన్ని వర్గాల నుండి ఈ అభినందనలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. నన్ను ఆనందడోళికల్లో ముంచెత్తునే ఉన్నాయి. అయితే నన్ను అమితమైన ఆశ్చర్యానందానికి గురిచేసిన విషయం మీతో పంచుకోవాలనుకుంటున్నాను!

వంశీ కమల్ అనే అబ్బాయి ఈ పాటతో స్ఫూర్తి పొంది 'ఎంత సక్కగున్నావే' పాట రాసిన నా గురించి ఒక పాట రాశాడు. 'ఎంత సక్కగున్నావే' పాట వరసలో రాసిన ఆ పాట నాకు చాలా వినూత్నంగా అనిపిండమే కాదు.. ఎంతో విస్మయాన్ని సైతం కలిగించింది!

నేను దీనికి అర్హుడినో కాదో నాకు తెలియదు కానీ.. ఒక తెలుగబ్బాయి హృదయాన్ని కదిలించి కవిత్వం పలికించాన్న తృప్తితో గుండె నిండిపోయింది!!

మీ...చంద్రబోస్





భూమిపై సౌర తుపాను ప్రళయం

సౌర తుపాను రాకను గుర్తించిన నాసా

న్యూయార్క్ : భారీ సౌర తుపాను బుధవారం భూమిని తాకనున్నట్లు అమెరికా జాతీయ సముద్ర, వాతావరణ పరిపాలన సంస్థ (ఎన్ఓఏఏ) పేర్కొంది. ఈ మేరకు జీ1 హెచ్చరికను జారీ చేసింది. సౌర తుపాను ధాటికి ఉపగ్రహాలు, విద్యుత్ వ్యవస్థ ఛిన్నాభిన్నం కావచ్చని హెచ్చరించింది. భారీ స్థాయిలో భూమిని శక్తిమంతమైక కణాలు ఢీ కొట్టడం వల్ల విద్యుత్ వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని సూచించింది. దీంతో ఉత్తర ధ్రువం నుంచి భారీ ఎత్తున వెలుగు సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తుందని వివరించింది. సూర్యుడిపై గల వాతావరణంలో గత వారం భారీ పేలుడు సంభవించినట్లు తెలిపింది. ఈ ఘటనలో వెలువడిన కోట్లాది శక్తిమంతమైన కణాలు అతి వేగంగా భూమి వెపు దూసుకువస్తున్నాయి. ఇదే సమయంలో భూమి అయస్కాంత ఆవరణలో ఈక్వినాక్స్ క్రాక్స్ ఏర్పడుతుండడంతో ప్రమాద తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రతి ఏడాది మార్చి 20, సెప్టెంబర్ 23 తేదీల్లో భూమి అయస్కాంత ఆవరణంలో ఈక్వినాక్స్ క్రాక్స్ ఏర్పడతాయి. ఈ సమయంలో విశ్వం నుంచి కణాలను భూమి తట్టుకోగలిగే సహజ శక్తి కొద్దిగా తగ్గుతుంది. దీంతో భూమి ఆవరణంలో ఉన్న జీపీఎస్ వ్యవస్థలు, ఆకాశంలో ఎగురుతున్న విమానాలు సౌర తుపాను ప్రభావానికి గురయ్యే అవకాశం ఉంటుంది. చిన్న స్థాయిలో జియో సౌర తుపాను ఈ నెల 14, 15 తేదీల్లో సౌర తుపాను భూమిని తాకవచ్చని సూచించింది.

ధ్రువాల వద్ద సంభవించే వెలుగులు మాత్రం స్కాట్‌లాండ్, ఉత్తర ఇంగ్లండ్, అమెరికాలోని మిషిగాన్, మైన్ ప్రాంతాల్లో కనిపిస్తాయని సూచించింది.

రాష్ట్రపతి, ప్రధానులకు కొత్త విమానాలు

- ప్రత్యేకతలు ఇవే
- ముగ్గురు ప్రముఖుల కోసం బోయింగ్-777 విమానాలు సిద్ధం చేస్తున్న ఎయిరిండియా వన్
- నిర్విరామంగా అమెరికా చేరుకోగల సామర్థ్యం కొత్త విమానాల సొంతం
- అధునాతన కమ్యూనికేషన్ వ్యవస్థలు, మీడియా సమావేశం గది, వీఐపీ ఎన్‌క్లోజర్ తదితర సదుపాయాలు

న్యూఢిల్లీ : రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధాన మంత్రులకు 2020 కల్లా సకల సదుపాయాలు ఉన్న ప్రత్యేక విమానాలు సిద్ధం కానున్నాయి. ఎయిర్ ఇండియా వన్ ఇప్పటికే కొత్త విమానాలకు మెరుగులు దిద్దే పనుల్లో నిమగ్నమైంది. ఈ ముగ్గురు వీవీఐపీలకు ఉద్దేశించిన బోయింగ్- 777 విమానాల్లో అవసరమైన సకల సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు సీనియర్ ప్రభుత్వ అధికారులు



తెలి పారు. ఈ విమానాలకు పలు విశిష్టతలు ఉన్నాయి. పలు సదుపాయాలతో పాటు అవసరమైన భద్రత వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ మూడు విమానాల్లోని రెండింటిలో వీఐపీ ఎన్‌క్లోజర్, మీడియా సమావేశం గది, వైద్య అత్యవసర పరిస్థితుల కోసం రోగి రవాణా యూనిట్ కూడా ఏర్పాటు చేస్తున్నారు. వీటికి తోడు వైఫై సదుపాయాన్ని కూడా కల్పిస్తున్నారు. అంతే కాక క్షిపణి నిరోధక వ్యవస్థలు, రాడార్ డాడ్జింగ్ యంత్రాంగాలతో పాటు ఇతర భద్రతా విశిష్టతలు ఈ విమానాల సొంతం. మరో వైపు అధునాతన కమ్యూనికేషన్ వ్యవస్థలు, కిచెన్, వీవీఐపీలకు వ్యక్తిగత గదులను కూడా ఇందులో ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బోయింగ్ 747 విమానాలను వీవీఐపీల రవాణా కోసం ఉపయోగిస్తున్నారు. బోయింగ్ 747, బోయింగ్ 777 విమానాలకు మధ్య ఓ అతిపెద్ద తేడా ఉంది. కొత్త బోయింగ్ విమానాలు అమెరికాకు నిర్విరామంగా ఏకబిగిన చేరుకోగలవు.

బోయింగ్-777 విమానాలకు ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన రెండు జీఈ90-115బీఎల్ ఇంజన్లను అమర్చుతున్నారు. ఈ మూడు విమానాలను ఎయిర్ ఇండియా అన్ని రకాలుగా సిద్ధం చేయగానే వాటిని కొనుగోలు చేస్తామని సీనియర్ ప్రభుత్వాధికారి ఒకరు తెలిపారు.

మౌనమే రజనీకాంత్ సమాధానం: కమల్ కీలక వ్యాఖ్యలు



చెన్నై : మక్కళ్ నీది మయ్యమ్ పేరిట రాజకీయ పార్టీని స్థాపించడం ద్వారా పూర్తి స్థాయి రాజకీయాల్లోకి వచ్చిన నటుడు కమల్ హాసన్ తన సమకాలి కుడు, రాజకీయాల్లోకి వచ్చే ప్రయత్నాలు చేస్తున్న రజనీకాంత్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. చాలా విషయాల్లో రజనీకాంత్ మౌనంగానే ఉంటున్నారని, ఆయన ఎందుకు స్పందించడం లేదో తెలియడం లేదని అన్నారు. కావేరీ వివాదం సహా ఎన్నో అంశాల్లో తన అభిప్రాయం ఏమిట న్న విషయాన్ని ఆయన చెప్పడం లేదని ఆరోపించారు. కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల మధ్య నదీ జలాల వివాదం వచ్చినప్పుడు కూడా రజనీ నిరసనల్లో పాల్గొనలేదని అన్నారు.

కావేరీ మేనేజ్‌మెంట్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయా లని కేంద్రాన్ని డిమాండ్ చేసిన ఆయన రజనీ తన అభిప్రాయాన్ని వెల్లడిం చాలని కోరారు. తమిళులకు అను కూలంగా వ్యవహరించాల్సిన విషయాల్లో రజనీ ఎందుకు మౌనంగా ఉంటు న్నారని కమల్ ప్రశ్నించారు.

నోరు పారేసుకున్న నరేష్ అగర్వాల్



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ విధానాలు నచ్చి పార్టీలో చేరానన్న సీనియర్ రాజకీయ నాయకుడికి పార్టీలో చేరిన గంటలోనే విమర్శలు ఎదురైన ఘటన బీజేపీలో చోటు చేసుకుంది. సమాజ్‌వాదీ పార్టీ అగ్రనేతగా నరేష్ అగర్వాల్ సుదీర్ఘ కాలం రాజకీయాల్లో కొనసాగారు. తాజాగా రాజ్యసభ సభ్యత్వానికి ఆయనను కాదని, జయా బచ్చన్‌కు పార్టీ అధిష్ఠానం నాలుగో సారి టిక్కెట్ కేటాయించింది. తనను కాదని జయా బచ్చన్‌కు రాజ్యసభ టిక్కెట్ కేటాయించడాన్ని జీర్ణించుకోలేకపోయిన నరేష్ అగర్వాల్ పార్టీని వీడి, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సమక్షంలో బీజేపీలో చేరిపోయారు. ఈ సందర్భంగా మోడీ, ఆదిత్యనాథ్ లను పొగిడిన నరేష్ సమాజ్‌వాదీ పార్టీపై విమర్శలు గుప్పించారు. తనకు టిక్కెట్ నిరాకరించి సినిమాల్లో డాన్సులు చేసే వాళ్లకు (జయా బచ్చన్) టిక్కెట్ ఇవ్వడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. సినిమాల్లో డాన్సర్ కారణంగా తాను టిక్కెట్ కోల్పోయానన్నారు. దీనిపై విదేశాంగ శాఖ మంత్రి సుష్మా స్వరాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నరేష్ అగర్వాల్ పార్టీలో చేరడాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్న సుష్మా, జయా బచ్చన్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కావని అన్నారు.

సునంద పుష్కర్ కేసులో కొత్త మలుపు

- విష ప్రయోగంతోనే ఆమె మరణించిందన్న వార్తా సంస్థ
- 'సునంద పుష్కర్‌ను హత్య చేశారు'
- ఈ విషయం దర్యాప్తు అధికారులకు ఆది నుంచీ తెలుసు
- ఆ రహస్య నివేదిక మా వద్ద ఉంది
- డీఎన్ఏ వార్తా సంస్థ సంచలన ప్రకటన



న్యూఢిల్లీ : కేంద్ర మాజీ మంత్రి శశి థరూర్ భార్య సునంద పుష్కర్ కేసు వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. 2014 జనవరి 17న ఢిల్లీలోని లీలా ప్యాలెస్ హోటల్‌లో సునంద పుష్కర్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఆమెపై విష ప్రయోగం జరిగిందని, ఈ విషయం దర్యాప్తు అధికారులకు కూడా తెలుసు అని డీఎన్ఏ వార్తా సంస్థ సంచలన వార్తా కథనాన్ని ప్రచురించింది. అప్పటి డిప్యూటీ పోలీస్ కమిషనర్ బీఎస్ జైస్వాల్ ఈ కేసులో ప్రాథమిక నివేదిక రూపొందించారని పేర్కొంది. విష ప్రయోగం వల్లే ఆమె మృతి చెందినట్టు జైస్వాల్ నివేదికలో ఉందని వివరించింది. సునంద శరీరంపై 15 గాయాలు ఉన్నాయని, చేతిపై ఉన్న పదో నంబరు గాయం నుంచి ఇంజక్షన్ ఇచ్చారని తెలుస్తోందని జైస్వాల్ రూపొందించిన ప్రాథమిక నివేదికలో ఉందని పేర్కొంది. 12 నంబరు గాయంపై పంటి గాటు ఉందని, అల్ప్రాజోలం ప్రయోగం వల్లే ఆమె మృతి చెందినట్టు భావిస్తున్నామని జైస్వాల్ తన నివేదికలో పేర్కొన్నట్టు డీఎన్ఏ తెలిపింది. జైస్వాల్ ఈ నివేదికను అప్పటి దక్షిణ ఢిల్లీ రేంజ్ జాయింట్ పోలీస్ కమిషనర్ వివేక్ గోగియాకు ఇచ్చారని, ఆ రహస్య నివేదిక తమ వద్ద ఉందని డీఎన్ఏ పేర్కొని సంచలనం సృష్టించింది.

సాంకేతిక లోపంతో ఎమర్జన్సీ ల్యాండింగ్

భయంతో దూకేసిన ప్రయాణికులు!



న్యూయార్క్ : అమెరికాలోని ఆల్బుక్వెర్క్ అంతర్జాతీయ సన్‌పోర్ట్ విమానాశ్రయంలో సోమవారం అర్ధరాత్రి అలజడి రేగింది. అరిజోనాలోని ఫీనిక్స్ నుంచి బయలుదేరిన డల్లా స్‌కు చెందిన 'సౌత్‌వెస్ట్ విమానం- 3562'లో ఏదో వాసన రావడంతో ఆల్బు క్వెర్క్ విమానాశ్రయంలో దాన్ని అత్యవసరం గా ల్యాండ్ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అప్పటికే భయాందోళనలకు గురైన ప్రయాణికులు విమానం ల్యాండ్ చేయగానే విమానం రెక్క పక్కనే ఉండే కిటికీ లో నుంచి కిందకి దూకేశారు. దాదాపు ఎనిమిది అడుగుల ఎత్తు నుంచి ప్రయా ణికులు దూకేయడంతో వారిలో ఇద్దరికి గాయాలయ్యాయి. సదరు విమానం ల్యాండ్ కాగానే విమాన సిబ్బంది అత్యవసర ద్వారం తెరిచి ప్రయాణికులంతా వెంటనే కిందకి దిగేయాలని సూచించడంతో ప్రయాణికులు అందరూ ఒక్కసారిగా ఇలా దూకేశారని, వారంతా త్వరగా విమానం నుంచి బయటకు వచ్చేయడంతో ప్రమాదం తప్పిందని సంబంధిత అధికారులు చెప్పారు.

23న ఢిల్లీలో నిరసన తెలుపుతాం.. అనుమతి ఇవ్వండి



పుణె ఈ నెల 23న ఢిల్లీలో నిరసన చేపట్టేందుకు అనుమతి ఇచ్చి, ఓ ప్రదేశాన్ని సూచించాలని కోరుతూ ప్రధాని నరేంద్ర మోడీకి సామాజిక నేత అన్నా హజారే ఓ లేఖ రాశారు. రైతుల సమస్యలపై తమ జన్ లోక్ పాల్ నిరసన చేపడుతుందని తెలిపారు. తాము కొన్ని నెలల క్రితం ఇందుకు సంబం ధించి కేంద్ర హోమ్ శాఖ మంత్రితో పాటు పలు శాఖలకు లేఖలు రాశామని, తమకు ప్రతిస్పందన రాలేదని, దీంతో ఇప్పుడు ప్రధానికి లేఖ రాశామని అన్నా హజారే తెలియజేశారు. అలాగే తాను లోక్‌పాల్, లోకాయుక్త బిల్లులను అమలు చేయాలని కూడా మోడీకి ఇప్పటి వరకు మొత్తం 43 లేఖలు రాశానని, వీటికి కూడా ప్రతిస్పందన రాలేదని ఆయన చెప్పారు.

రూ. 1000 కోట్ల ఆస్తులతో అత్యంత ధనవంతురాలైన పార్లమెంటేరియన్‌గా జయా బచ్చన్ రికార్డు



న్యూఢిల్లీ : సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) తరఫున రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసిన నటి, రాజకీయ నాయకురాలు జయా బచ్చన్ అత్యంత ధనవంతురాలైన పార్లమెంటేరియన్‌గా రికార్డు సృష్టించనున్నారు. నామినేషన్ సందర్భంగా ఆమె సమర్పించిన ఎన్నికల అఫిడవిట్‌లో తన ఆస్తులను రూ. 1,000 కోట్లుగా ప్రకటించారు. దీనితో ఆస్తుల విషయంలో బీజేపీ ఎంపీ రవీంద్ర కిషోర్ సిన్హాను ఆమె అధిగమించారు. 2014లో ఆయన తన ఆస్తులను రూ. 800 కోట్లుగా ప్రకటించారు. 2012లో ఎస్పీ అభ్యర్థిగా రాజ్యసభకు నామినేషన్ వేసిన సందర్భంగా జయా బచ్చన్ సమర్పించిన ఎన్నికల అఫిడవిట్‌లో తన ఆస్తులను రూ. 493 కోట్లుగా ప్రకటించారు.


తాజా అఫిడవిట్ ప్రకారం ఆ ఆస్తులు రెండింతలయ్యాయి. ఈ మొత్తం ఆస్తిలో రూ. 62 కోట్ల బంగారు ఆభరణాలు ఉండగా, అందులో ఆమె భర్త అమితాబ్ బచ్చన్‌కు చెందినవే రూ. 36 కోట్లు ఉండడం గమనార్హం. అలాగే రూ. 13 కోట్లు విలువ చేసే 12 వాహ నాలు ఉన్నాయి. వాటిలో రోల్స్ రాయస్, మూడు మెర్సిడస్ బెంజ్‌లు, ఓ పోర్చ్ కారు, రేంజ్ రోవర్‌లు ఉన్నాయి. అమితాబ్‌కు టాటా నానో కారు, ట్రాక్టర్ కూడా ఉన్నాయి. అమితాబ్ వద్ద రూ. 3.4 కోట్లు, జయా బచ్చన్ వద్ద రూ. 51 లక్షలు విలువ చేసే వాచీలు ఉన్నాయి. అమితాబ్ వద్ద రూ. 9 లక్షలు విలువ చేసే పెన్ను ఉంది. అలాగే ఫ్రాన్స్, నోయిడా, భోపాల్, పుణె, అహ్మదాబాద్, గాంధీనగర్‌లలో ఆస్తులు ఉన్నట్టు జయా బచ్చన్ తన అఫిడవిట్‌లో పేర్కొన్నారు.

ఒక్క అమ్మాయీ దొరకలేదు



న్యూఢిల్లీ : హైదరాబాద్‌లో వారాంతాల్లో డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తే కనీసం ముగ్గురు నలుగురు అమ్మాయిలు పరిమితికి మించి మందు కొట్టి బ్రీత్ అనలైజర్ తనిఖీల్లో దొరికిపోతారన్న సంగతి తెలిసిందే. అయితే, దేశ రాజధాని ఢిల్లీలో మాత్రం పరిస్థితి ఇందుకు పూర్తిగా భిన్నంగా వుంది. అక్కడ మహిళలు డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడడం అరుదేనని పోలీసులు చెబుతున్నారు. దీనికి సాక్ష్యంగా తమ వద్ద ఉన్న గణాంకాలు చూపుతారు. గత కొన్నేళ్లుగా దేశ రాజధానిలో క్రమంగా పరిస్థితి మారిపోయింది. 2017లో ఢిల్లీలో మొత్తం 26 లక్షల ట్రాఫిక్ ఉల్లంఘన చలాన్లు విధించగా, అందులో 600 మాత్రమే మహిళలవి. ఇక, డ్రంకెన్ డ్రైవ్ విషయానికి వస్తే, ఒక్క మహిళ కూడా పోలీసుల తనిఖీల్లో పట్టుబడలేదు. ఇతర అన్ని రకాల ట్రాఫిక్ ఉల్లంఘనల్లో యువతుల శాతం అత్యంత తక్కువ అని, యాక్సిడెంట్లు, మరణాల్లో 10 శాతం మహిళలు ఉంటున్నారని పోలీసులు వెల్లడించారు. 2017లో 1,67,867 మందిపై ట్రాఫిక్ సిగ్నల్ జంప్ కేసులు పెట్టగా, వాటిలో 44 మంది మహిళలు ఉన్నారని, పరిమితికి మించి వేగంగా వెళుతున్నట్టు 1,39,472 మందిపై కేసులు నమోదు కాగా, 514 మంది మాత్రమే మహిళలు ఉన్నారని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. యాక్సిడెంట్లలో మహిళా డ్రైవర్ల ప్రమేయం కేవలం 2 శాతమేనని తెలిపారు. గణాంకాలను విశ్లేషించి చూస్తే పురుషులతో పోలిస్తే, మహిళల్లో జాగ్రత్త ఎక్కువ అని, నిబంధనలు కూడా చక్కగా పాటిస్తున్నారని అధికారులు చెబుతున్నారు.

గుండె కోసం అవయవ దానం వరకు ఎదురు చూడక్కరలేదు



న్యూయార్క్ : గుండె మార్పిడి కోసం ఇకపై వేదనతో అవయవ దానం కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురు చూడాల్సిన అవసరం ఉండదు. ఎందుకంటే ఒరెగాన్ హెల్త్ అండ్ సైన్స్ యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్త డాక్టర్ రిచర్డ్ వాంప్లర్ చేసిన పరిశోధనలు తుది అంకానికి చేరుకున్నాయి. ఇంత వరకు గుండె పని తీరు మందగిస్తే కృత్రిమ గుండె అమర్చి, ఎవరైనా అవయవ దానం చేసే వరకు రోగిని బతికించేవారు. ఇకపై అలాంటి ఇబ్బంది లేకుండా ఈ కృత్రిమ గుండెను శాశ్వతంగా పని చేసేలా రూపొందించారు. దీనిని 2014 నుంచి డాక్టర్ వాంప్లర్ అభివృద్ధి చేస్తున్నారు. ఆయన పరిశోధనల ఫలితంగా ప్రస్తుతం వినియోగంలో ఉన్న కృత్రిమ గుండెలో మాదిరిగా బోలెడన్ని భాగాలు లేని కృత్రిమ గుండె ఆవిష్కృతమైంది.

వాంప్లర్ తయారు చేసిన కృత్రిమ గుండెలో ఒకే ఒక్క కదిలే భాగం ఉంటుంది. అలాగే మనిషి గుండెలో మాదిరిగా కవాటాలు ఉండవు. టైటానియం గొట్టంలో అటు, ఇటు కదిలే గొట్టం వంటి నిర్మాణం ఉంటుంది. కదిలే గొట్టం దిగువ భాగంలో రెండు కవాటాల మాదిరిగా పని చేసే నిర్మాణం ఉంటుంది. ఇది సమర్థంగా పని చేస్తుందని ఒరెగాన్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ కృత్రిమ గుండె బ్యాటరీ సాయంతో పని చేస్తుందని వారు తెలిపారు. దీనిని ఆవులు, గొర్రెల్లో విజయవంతంగా పరీక్షించామని వారు తెలిపారు. దీని పని తీరు మరి మూడు నెలలు గమనించి, ఆ తరువాత మానవులకు అమర్చుతామని వారు తెలిపారు.

వికసించిన ప్రేమ ఒకటి చేస్తే కార్చిచ్చు విడదీసింది!



ఈరోడ్ : తమిళనాడులోని కురంగణి కొండపై ఏర్పడిన కార్చిచ్చు ఓ ప్రేమ జంటకు జీవితకాల ఎడబాటును తెచ్చిపెట్టింది. ఈ కొండల్లోకి తానెంతో ఇష్టపడి ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్య దివ్యతో కలసి ట్రెక్కింగ్‌కు వెళ్లిన ఈరోడ్ జిల్లాకు చెందిన వివేక్ (25) మంటల్లో సజీవ దహనం కాగా, దివ్య తీవ్ర గాయాలతో చావు బతుకుల్లో కొట్టుమిట్టాడు తోంది. పర్వతారోహణను ఎంతో ఇష్టపడే వివేక్ ఓ కొండను ఎక్కుతున్న వేళ కోయంబత్తూరుకు చెంది న దివ్య పరిచయం కాగా, ఇద్దరూ రెండేళ్ల పాటు ప్రేమించుకుని, కొద్ది కాలం క్రితమే పెళ్లి చేసుకున్నారు.

ఆపై ఇద్దరూ విహార యాత్రకు వెళ్లారు. కొం డపై మంటలు చెలరేగగా, పది మంది మృతి చెంది తే, మరి ఐదుగురు తీవ్ర గాయాలతో ప్రాణా లు కాపాడుకు నేందుకు ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నారు. చికిత్స పొందుతున్నవారిలో దివ్య కూడా ఉంది.

తన గాయాలపై పెదవి విప్పిన దీపికా పదుకొణె

ఫిజియోథెరపీ తీసుకోనున్నట్టు వెల్లడి



ముంబయి : 'పద్మావత్' సినిమా భారీ విజయోత్సాహంతో ఇన్నాళ్లూ తన గాయాలపై మౌనంగా ఉన్న దీపికా పదుకొణె ఎట్టకేలకు పెదవి విప్పింది. ఇంతకీ విషయం ఏమిటంటే సినిమా చిత్రీకరణలో భాగంగా దీపిక అధికంగా శ్రమించడం వల్ల గతంలోని గాయం తాలూకు నొప్పి తిరగబెట్టింది. దీంతో ఆమె వెన్నుపూస, మెడ భాగంలో భరించలేనంత నొప్పి వేధించడం మొదలైంది. అందుకే ఇటీవలి పలు వేదికల్లో ఆమె మెడకు బ్యాండేజీలతో దర్శనం ఇచ్చింది. కానీ, ఎక్కడా దాని గురించి మాత్రం ప్రస్తావించింది లేదు. చివరికి తాజాగా జరిగిన ఓ అవార్డుల కార్యక్రమంలో గాయం నుంచి బాగానే కోలుకుంటున్నానని, త్వరలోనే ఫిజియో థెరపీ తీసుకోనున్నానని ఆమె వెల్లడించారు. దీనిపై ఆందోళన చెందక్కరలేదని అభిమానులకు సూచించారు.

విమానం పైలట్ చేసిన తప్పుతోనే 49 ప్రాణాలు పోయాయి



ఖాట్మండు : సోమవారం నేపాల్ రాజధాని ఖాట్మండులోని త్రిభువన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో రన్‌వేపై నుంచి పక్కకు జారి, మంటల్లో చిక్కుకుని 49 మంది ప్రాణాలు పోయిన ఘటన వెనుక పైలట్ తప్పిదం ఉందని ప్రాథమిక విచారణలో వెల్లడైనట్టు నేపాల్ విమానయాన శాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ విమానం క్రాష్ ల్యాండింగ్‌లో మరో 22 మంది తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. రన్‌వేపై దిగుతూ విమానం స్కిడ్ అయిందని, ఆపై పక్కనే ఉన్న పొలాల్లోకి వెళ్లిపోయి మండిపోయిందని నేపాల్ పోలీస్ ప్రతినిధి మనోజ్ నౌపేన్ వెల్లడించారు. గడచిన 25 సంవత్సరాల్లో నేపాల్‌లో జరిగిన అతిపెద్ద విమాన ప్రమాదం ఇదేనని అన్నారు. విమానాశ్రయంలో దక్షిణం వైపునుంచి ల్యాండ్ అయ్యేందుకు పైలట్‌కు అనుమతి ఇవ్వగా, దాన్ని పట్టించుకోని పైలట్ ఉత్తరం వైపు నుంచి ల్యాండింగ్‌కు ప్రయత్నించాడని నేపాల్ డీజీసీఏ అధికారి సంజీవ్ గౌతమ్ వెల్లడించారు. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ నుంచి వెళ్లిన సూచనలనూ పైలట్ పట్టించుకోలేదని ఆరోపించారు.

ఘటనపై పూర్తి స్థాయి విచారణ కొనసాగుతుందని తెలిపారు. ఈ విమానంలో నేపాల్, బంగ్లాదేశ్ వాసులతో పాటు చైనా, మాల్దీవుల పౌరులు కూడా కొందరు ఉన్నారని ఆయన తెలియజేశారు.

బాలీవుడ్‌లో స్త్రీలపైనే కాదు పురుషులపై కూడా లైంగిక వేధింపులు ఉన్నాయి



ముంబయి : బాలీవుడ్‌లో స్త్రీలు మాత్రమే కాకుండా పురుషులు కూడా లైంగిక వేధింపులకు గురవుతున్నారని 'హేట్ స్టోరీ' ఫేమ్, దర్శక నిర్మాత వివేక్ అగ్నిహోత్రి చేసిన వ్యాఖ్యలు బాలీవుడ్‌లో పెను కలకలం రేపుతున్నాయి. లైంగిక వేధింపుల పర్వాన్ని బట్టబయలు చేస్తూ, తన ట్విట్టర్ ఖాతాలో తన బంధువుల అబ్బాయి ఇటీవల బాలీవుడ్‌లో నటించేందుకు అమెరికా నుంచి వచ్చాడని తెలిపాడు. దీంతో తాను అతనిని ఒక స్టార్ హీరో, దర్శక నిర్మాతకు పరిచయం చేశానని తెలిపాడు. వారిద్దరూ అతనిని లైంగికంగా వేధించారని ట్వీట్ చేశాడు. దీనిపై మీడియా అతనిని సంప్రదించగా, బాలీవుడ్‌లో హార్వే వెయిన్‌స్టీన్‌లను వెలికి తీస్తే అగ్ర హీరోలు, దర్శకులు బయటపడతారని సంచలన వ్యాఖ్యలు చేశాడు. అలాంటి వారి చేతుల్లోనే తన బంధువు నలిగిపోయాడని పేర్కొన్నాడు. వారి గురించి బయటకు చెప్పి, పోరాడే ధైర్యం ఎవరికీ లేదని వివేక్ స్పష్టం చేశాడు. వారి గురించి బయట పెట్టాలంటే బోలెడంత మంది కంగనా రనౌత్‌లు ధైర్యంగా ముందుకు రావాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డాడు. బాలీవుడ్‌లో అడుగు పెట్టేవారిపై ఆర్థిక, అధికారం అండతో వేధింపులకు దిగుతారని అన్నాడు. ముందు పడక గదికి రమ్మంటారన్నాడు. దానికి వ్యతిరేకిస్తే డబ్బులు అడుగుతారని చెప్పాడు. దానికీ లొంగకపోతే అవకాశం ఇచ్చి ఊడిగం చేయించుకుంటారని వివేక్ అగ్నిహోత్రి ఆరోపించాడు. 'మీటూ ఉద్యమం' కేవలం స్త్రీలకే పరిమితం కాకూడదని, పురుషులు కూడా అందులో భాగస్వాములు కావాలని వివేక్ పిలుపు ఇచ్చాడు. ఈ వ్యాఖ్యలు బాలీవుడ్‌లో పెను కలకలం రేపుతున్నాయి.

ఆ మంటల్లో బూడిదైన ప్రాణాలకు ఎవరు బాధ్యులు?

చెన్నై: తమిళనాడు రాష్ట్రంలోని థేని జిల్లా అడవుల్లో ఆదివారం సంభవించిన కార్చిచ్చుకు పది మంది ట్రెక్కర్లు మరణించిన విషయం తెలిసిందే. అటవీ శాఖ అధికారుల అనుమతి తీసుకోకుండానే ట్రెక్కర్లు అడవిలోకి వెళ్లారా? అనుమతి తీసుకొని వెళ్లి ఉంటే సకాలంలో మంటల బారి నుంచి వారిని ఎందుకు రక్షించలేకపోయారు? ఒకవేళ ట్రెక్కర్లు అధికారుల అనుమతి తీసుకోకుండా అడవుల్లోకి వెళ్లి ఉంటే ఆ విషయాన్ని అటవీ శాఖ అధికారులు సకాలంలో ఎందుకు తెలుసుకోలేపోయారు? ఎందుకు వారిని వారించలేక పోయారు? అసలు గ్రీష్మ ఋతువు ప్రవేశించిన తరువాత, అంటే అడవులు తగులబడే అవకాశం ఉన్నప్పుడు ట్రెక్కర్లకు ఎందుకు అనుమతి ఇచ్చారు? ఇత్యాది సవాలక్ష ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. భారత వైమానిక దళం సోమవారం తన సహాయక చర్యలను నిలిపివేసిన తరువాత ఈ ఆపరేషన్‌లో 27 మంది ట్రెక్కర్లను రక్షించినట్లు రక్షణ శాఖ ప్రకటించింది. మంటల్లో చిక్కుకుని పది మంది మరణించినట్లు అధికారులు ధ్రువీకరించారు. చెన్నై నుంచి 27 మంది ట్రెక్కర్ల బృందం, ఈరోడ్ నుంచి మరో 12 మంది ట్రెక్కర్ల బృందం అడవుల్లోకి ప్రవేశించినట్లు తెలిసింది. ఈ లెక్కన ఇంకా ఇద్దరి ఆచూకీ తెలియాల్సి ఉంది.



ట్రెక్కర్లు ముందస్తు అనుమతి తీసుకోకుండానే ఈ సాహస యాత్రకు ఒడిగట్టారని మధురై సర్కిల్ ఫారెస్ట్ కన్జర్వేటర్ ఆర్‌కె జగానియా ఆరోపించారు. ట్రెక్కర్లు ఫారెస్ట్ చెక్‌పోస్టుల గుండా వెళ్లలేదని థేని కలెక్టర్ కూడా తెలిపారు. కురంగణి అడవుల్లోకి వెళ్లిన ఈరోడ్ ట్రెక్కర్ల బృందం మాత్రం చెక్ పాయింట్ల గుండా వెళ్లిందని, అక్కడ అధికారులకు ట్రెక్కర్ ఒక్కరికి 200 రూపాయల చొప్పున చెల్లించామని ఈరోడ్ ట్రెక్కర్ బృందం సభ్యుడైన డి ప్రభు విచారణ సందర్భంగా తెలిపారు. చెన్నై బృందం అటవీ శాఖ అధికారుల నుంచి అనుమతి తీసుకోలేదని, ఈరోడ్ బృందం తీసుకుందని థేని జిల్లా స్పెషల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్ తెలిపారు.

పది మంది మరణించడం వెనుక ఇటు ట్రెక్కర్ల బృందం, అటు అటవీ శాఖ అధికారుల బృందం తప్పు ఉందని శాస్త్ర నిపుణులు, అనుభవం కలిగిన సీనియర్ ట్రెక్కర్లు ఆరోపిస్తున్నారు. అటవీ శాఖ అధికారుల ముందస్తు అనుమతి, బృందం వెంట వారి సభ్యుడిని తీసుకువెళ్లడం తప్పనిసరి చేయాలని వారు సూచిస్తున్నారు.

అడవుల్లో ఎవరు ట్రెక్కింగ్ చేయాలన్నా తమ అనుమతి తప్పనిసరి అని, ఫీజు కూడా చాలా తక్కువగా ఉంటుందని అటవీ అధికారులు తెలిపారు. ఆ తక్కువ ఫీజు కూడా తప్పించుకునేందుకు తమ అనుమతి తీసుకోకుండా ట్రెక్కర్లు దొంగదారుల్లో అటవిలోకి చొరబడుతున్నారని వారు చెప్పారు.

భువి.. బుమ్రా లేకుంటే అతనికే ఛాన్స్

కొలంబో : తనదైన శైలిలో అద్భుతంగా రాణిస్తూ సత్తా చాటుతున్నాడు టీమిండియా కొత్త పేసర్ శార్దూల్ ఠాకూర్. శ్రీలంకతో సోమవారం జరిగిన టీ20లో నాలుగు వికెట్లు తీసి తన ప్రతిభ ఏంటో నిరూపించుకున్నాడు. సీనియర్లు భువనేశ్వర్, జస్ప్రీత్ బుమ్రా లేని లోటును మూడో సీమర్‌గా భర్తీ చేస్తున్నాడు. ఒక బ్యాకప్ సీమర్‌గా ఉండటం ఎలాంటి సవాల్ అన్న ప్రశ్నకు అతడు జవాబిచ్చాడు. సవాళ్లంటే నాకిష్టమని నేనింతకు ముందే చెప్పాను. ప్రతిదీ సవాల్‌గా స్వీకరిస్తాను. జట్టులో సీనియర్ పేసర్లు లేనప్పుడు నేను రావాల్సి ఉంటుంది. నేనింతకు ముందు ఆడిన జట్లలోనే అదే పనిచేశా. జహీర్, ధవల్ కుల్‌కర్ణి, అజిత్ అగార్కర్‌కు విశ్రాంతి కల్పించినప్పుడు (ముంబై రంజీ జట్టులో) బ్యాకప్ పేసర్‌గా ఆడా. ఆ స్థానం భర్తీ చేసేందుకు సిద్ధంగా ఉంటాను అని ఠాకూర్ అన్నాడు. నకుల్ బాల్ గురించి శార్దూల్ వివరించాడు. ఈ తరహా బంతిని తొలిసారి జహీర్ ఖాన్ ప్రయోగించాడు. అయితే అతడి బౌలింగ్ వీడియోలను చూడలేదని సొంతంగానే సాధన చేశానని అన్నాడు. చాన్నాళ్లుగా సాధన చేస్తుండటంతో ఆ బంతి వేయడం తనకు సులభంగా వచ్చిందని పేర్కొన్నాడు. శ్రీలంకతో రెండో టీ20లో తమ ప్రణాళికలు కచ్చితంగా అమలు చేశామని వెల్లడించాడు.



టీ20లో టాప్ స్కోరర్‌గా రైనా
రెండో స్థానంలో ధోనీ



కొలంబో : సుదీర్ఘ విరామం తర్వాత భారత జట్టులో చోటు దక్కించుకున్నాడు సురేశ్ రైనా. సఫారీ గడ్డపై దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లో తనదైన ప్రదర్శన చేసి ఆ తర్వాత ముక్కోణపు టోర్నీకి ఎంపికయ్యాడు. తాజాగా రైనా.. భారత క్రికెట్ జట్టు మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనీని దాటేశాడు. అంతర్జాతీయ టీ20 క్రికెట్లో భారత్ తరపున అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాలో రైనా... ధోనీని వెనక్కి నెట్టి మూడో స్థానంలో నిలిచాడు. ముక్కోణపు టోర్నీలో భాగంగా సోమవారం భారత్–శ్రీలంక మధ్య టీ20 మ్యాచ్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో రైనా 27 పరుగులు చేశాడు. దీంతో అతడి పరుగుల సంఖ్య 1,452కి చేరింది. ధోనీ 1,444పరుగులతో ఆ తర్వాతి స్థానంలో కొనసాగుతున్నాడు. విరాట్ కోహ్లి (1,983), రోహిత్ శర్మ (1,696) అగ్రస్థానాల్లో కొనసాగుతున్నారు. రైనా మరో 48 పరుగులు చేస్తే 1,500 పరుగుల క్లబ్‌లో చేరతాడు. ఈ ఏడాది జరిగే ఐపీఎల్‌లో ధోనీ, రైనా చెన్నై సూపర్‌కింగ్స్‌కు ప్రాతినిథ్యం వహించనున్న సంగతి తెలిసిందే. టీమిండియా త్వరలో విదేశీ పర్యటనలకు వెళ్లనున్న నేపథ్యంలో కోహ్లి, ధోనీతో పాటు పలువురు ఆటగాళ్లకు బీసీసీఐ ముక్కోణపు టోర్నీ నుంచి విశ్రాంతి కల్పించిన సంగతి తెలిసిందే. ముక్కోణపు టోర్నీలో భాగంగా భారత్ నేడు బంగ్లాదేశ్‌తో తలపడనుంది. ఆడిన మూడు మ్యాచుల్లో రెండు గెలిచిన భారత్ పాయింట్ల పట్టికలో ప్రస్తుతం అగ్రస్థానంలో కొనసాగుతోంది.

కోహ్లి ఇచ్చిన బ్యాట్‌తోనే ఆడతా : డేనియెల్లి



న్యూఢిల్లీ : ఇంగ్లాండ్ మహిళా క్రికెటర్ డేనియెల్లి వాట్ గుర్తుండే ఉంటుంది కదా. అదేనండి 2014లో మన పరుగుల యంత్రం, రికార్డుల రారాజు విరాట్ కోహ్లికి ట్విటర్ ద్వారా పెళ్లి ప్రపోజల్ చేసింది తనే. ఇప్పుడు ఆమె గురించి ఎందుకంటే... త్వరలో ముక్కోణపు టీ20 సిరీస్ కోసం ఇంగ్లాండ్ జట్టు భారత్‌లో పర్యటించనుంది. భారత్‌కు వచ్చే ఇంగ్లాండ్ జట్టులో డేని యెల్లి సభ్యురాలు. 2014లో టీ20 ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికాపై కోహ్లి ప్రదర్శన చూసిన డేనియెల్లి పీకల్లోతు ప్రేమలో పడిపోయింది. దీంతో ట్విటర్ వేదికగా కోహ్లి నన్ను పెళ్లి చేసుకో అని ప్రపోజల్ కూడా చేసేసింది. అదే ఏడాది టీమిండియా ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లింది. అప్పుడు డెర్బిషైర్‌లో భారత్–ఇంగ్లాండ్ మధ్య జరిగిన వార్మప్ మ్యాచ్‌కు వచ్చింది డేనియెల్లి. మ్యాచ్ అనంతరం కోహ్లిని కలిసింది. ఫొటో కూడా దిగింది. ఈ సందర్భంగా కోహ్లి తన దగ్గర ఉన్న ఒక బ్యాట్‌ను కానుకగా డేనియెల్లికి బహూకరించాడు. కోహ్లితో దిగిన ఫొటోలను, బ్యాట్‌ను కూడా డేనియెల్లి అప్పట్లో ట్విటర్ ద్వారా పంచుకుంది. ముక్కోణపు సిరీస్ కోసం భారత్ రానున్న డేనియెల్లి తాజాగా మీడియాతో మాట్లాడింది. భారత పర్యటనలో నేను కోహ్లి ఇచ్చిన బ్యాట్‌తోనే ఆడతాను. ఎందుకంటే నేను వాడే బ్యాట్ విరిగిపోయింది అని తెలిపింది. భారత్–ఇంగ్లాండ్–ఆస్ట్రేలియా మధ్య ముక్కోణపు టీ20 సిరీస్ మార్చి 23 నుంచి ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ ఇంగ్లాండ్–ఆస్ట్రేలియా మధ్య జరగనుంది. ఆ తర్వాత మార్చి 25న భారత్.. ఇంగ్లాండ్‌తో తలపడనుంది.

రాజస్థాన్ బ్యాటింగ్ కోచ్‌గా ముజుందార్

న్యూఢిల్లీ : ఐపీఎల్‌లో ఎక్కువ ఫ్రాంఛైజీలు విదేశీ కోచ్‌ల బాట పడుతుంటే రాజస్థాన్ రాయల్స్ మాత్రం స్వదేశీ ఆటగాడినే బ్యాటింగ్ కోచ్‌గా ఎంచుకుంది. తాజాగా రాజస్థాన్ రాయల్స్ బ్యాటింగ్ కోచ్‌గా మాజీ క్రికెటర్ అమోల్ ముజుందార్‌ను ఎంపిక చేసినట్లు ట్విటర్ ద్వారా వెల్లడించింది. ఈ నెల 13 నుంచి రాజస్థాన్ రాయల్స్ నిర్వహించే క్యాంపులో ముజుందార్ చేరతాడని ఫ్రాంఛైజీ తెలిపింది. రెండేళ్ల నిషేధం అనంతరం రాజస్థాన్ తిరిగి ఈ ఏడాది ఐపీఎల్‌లో పునరాగమనం చేయనుంది. ఆసీస్ సారథి స్టీవ్ స్మిత్‌ని కెప్టెన్‌గా ఎంచుకున్న విషయం తెలిసిందే.



వీనస్ చేతిలో సెరెనా ఓటమి

ఇండియన్‌వెల్స్ టెన్నిస్ టోర్నీ నుంచి నిష్క్రమణ

ఇండియన్‌వెల్స్ : అమెరికా అగ్రశ్రేణి టెన్నిస్ తార, మాజీ నంబర్‌వన్ సెరెనా విలియమ్స్ ఇండియన్‌వెల్స్ మాస్టర్స్ నుంచి నిష్క్రమించింది. టోర్నీలో భాగంగా మహిళల సింగిల్స్‌లో జరిగిన మూడో రౌండ్లో సెరెనా విలియమ్స్ తన సోదరి వీనస్ విలియమ్స్ చేతిలోనే పరాజయం పాలైంది. హోరా హోరీగా సాగిన పోరులో వీనస్ 6–3, 6–4 తేడాతో సెరెనాపై విజయం సాధించి నాలుగో రౌండ్‌కు దూసుకెళ్లింది. ఈ టోర్నీలో సెరెనా అన్‌సీడెడ్‌గా బరిలోకి దిగిన సంగతి తెలిసిందే. మొత్తం మీద ఈ అక్కాచెల్లెళ్లు ఇప్పటి వరకు 29 సార్లు తలపడగా సెరెనాదే పైచేయి. తాజా విజయంతో గెలుపోటముల రికార్డును వీనస్ 12–17కి తగ్గించుకుంది. 2017 ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్లో వీరిద్దరూ తలపడగా సెరెనా విజయం సాధించి టైటిల్ ఎగరేసుకుపోయింది. బిడ్డకు జన్మనిచ్చిన 15 నెలల విరామం తర్వాత ఈ టోర్నీ ద్వారా ప్రొఫెషనల్ టెన్నిస్‌లోకి అడుగుపెట్టిన సెరెనాకు అభిమానులు ఘనస్వాగతం పలికిన సంగతి తెలిసిందే. ఈ టోర్నీలో ఆడటం గత పదిహేడేళ్లలో ఇది మూడోసారి మాత్రమే.

కోహ్లికిక మహాదశ!



రికార్డుల రారాజుగా ఎదుగుతాడన్న జ్యోతిష్కుడు

ఢిల్లీ : ఇంటా.. బయటా పరుగుల వరద పారిస్తున్న టీమిండియా సారథి విరాట్ కోహ్లి జాతకం ఇప్పుడు చాలా బాగుందని క్రికెట్ చరిత్రలోనే కనీవినీ ఎరగని రికార్డులు అతడి సొంతమవుతాయని క్రికెట్ జ్యోతిష్కుడు నరేంద్ర బుందే అన్నారు. ఇప్పటి వరకు అంతర్జాతీయ క్రికెట్‌లో ఎవరూ చేసుకోని ఒప్పందాన్ని కోహ్లి చేసుకుంటాడని అంచనా వేశారు. నాగ్‌పూర్‌కు చెందిన ఈ జ్యోతిష్కుడే 36 ఏళ్ల వయసుకు చేరుకున్న మహేంద్ర సింగ్ ధోనీ ఇంగ్లాండ్‌లో 2019లో జరిగే ప్రపంచకప్‌లో ఆడతాడని గతంలో చెప్పారు. ఆ సమయంలో ధోనీ ప్రదర్శన అంతంత మాత్రంగానే ఉంది. విమర్శలూ వచ్చాయి. అయితే చీఫ్ సెలక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ ప్రపంచకప్‌లో ధోనీ ఆడతాడని స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. విరాట్ కోహ్లి టీ20, వన్డే ప్రపంచకప్‌లను గెలుస్తాడని, 2025 కల్లా సచిన్ టెండూల్కర్ 100 శతకాల రికార్డును తిరగరాస్తాడని నరేంద్ర జోస్యం చెప్పారు. నా గత అంచనాలన్నీ నిజమయ్యాయి. విరాట్ టీ20, వన్డే ప్రపంచకప్‌లు కైవసం చేసుకుంటాడు. 2025 కల్లా సచిన్ రికార్డు బద్దలు కొడతాడు. అంతేకాదు అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పటి వరకు ఎవ్వరూ చేసుకోని ఒప్పందాన్ని 2018లో కోహ్లి చేసుకుంటాడు. అది మార్క్ మస్కరెన్హాస్ వర్ల్డ్‌టెల్‌తో సచిన్ చేసుకున్న ఒప్పందం లాంటిదే. కానీ ఇందులో డబ్బు విలువ చాలా చాలా ఎక్కువ అని నరేంద్ర తెలిపారు. టెన్నిస్ ఎల్బో గాయం తర్వాత సచిన్ క్రికెట్‌లో పునరాగమనం చేస్తారని, ఆయనకు భారత రత్న వస్తుందని నరేంద్ర ముందుగానే చెప్పారు. అలాగే గంగూలీ పునరాగమనం, భారత్ 2011 ప్రపంచకప్ విజయం గురించీ చెప్పారు. విరాట్ కోహ్లి సేన విదేశాల్లో అద్భుతమైన విజయాలు సాధిస్తుందని ఇప్పుడు చెప్తున్నారు. ప్రస్తుతం విరాట్ కోహ్లి జాతకంలో శుక్రగ్రహ స్థితి ఉచ్చస్థాయిలో ఉందని ఆయన అన్నారు. గంగూలీ, శ్రీశాంత్, జహీర్ ఖాన్, గౌతమ్ గంభీర్, సురేశ్ రైనా, కింగ్స్ ఎలెవన్ పంజాబ్ యజమాని ప్రీతీ జింత గతంలో నరేంద్రను కలిసి సలహాలు తీసుకున్నారు.

భారత్‌తో లార్డ్స్ టెస్టుకి స్టోక్స్ దూరం



లండన్ : ఇంగ్లాండ్ స్టార్ ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్ లార్డ్స్‌లో భారత్‌తో జరిగే రెండో టెస్టుకు దూరం కానున్నాడు. బ్రిస్టల్‌లోని ఓ నైట్ క్లబ్‌లో జరిగిన గొడవ కేసులో స్టోక్స్‌తో పాటు మరో ఇద్దరిపై ఆరోపణలు నమోదైన సంగతి తెలిసిందే. దీంతో అతడు ప్రతిష్ఠాత్మక యాషెస్ సిరీస్‌లో ఆడే ఇంగ్లాండ్ జట్టులో స్థానం కోల్పోయాడు. ఇటీవలే మళ్లీ న్యూజిలాండ్‌తో ప్రస్తుతం జరుగుతున్న వన్డే సిరీస్‌లో చోటు దక్కించుకున్నాడు. తాజాగా సోమవారం అతడు వీడియో ద్వారా కోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా తాను నిరపరాధినని కోర్టుకు విన్నవించుకున్నాడు. ఈ నేపథ్యంలో ఆగస్టు 6వ తేదీన అతడి కేసు మళ్లీ విచారణ కు రానుంది. ఈ విచారణ సుమారుగా 5 నుంచి 7 రోజుల పాటు సాగే అవకాశం ఉంది. దీంతో స్టోక్స్ భారత్‌తో జరిగే రెండో టెస్టుకు అందుబాటులో ఉండ టం లేదు. భారత క్రికెట్ జట్టు జులై 3 నుంచి ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. ఇందులో భాగంగా 3వన్డేలు, 5 టెస్టులు, 3టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. సెప్టెంబర్ 25న బ్రిస్టల్‌లోని ఓ పబ్ బయట చోటు చేసుకున్న వివాదంలో ఓ వ్యక్తిపై స్టోక్స్ దాడి చేశాడు. దీంతో అతడిని పోలీసులు అరెస్టు చేసి విచారించారు. అనంతరం విడుదల చేశారు. స్టోక్స్ చేతిలో దెబ్బలు తిన్న సదరు వ్యక్తి గాయాల పాలయ్యాడు. స్టోక్స్‌పై నేరం రుజువైతే అక్కడి చట్టాల ప్రకారం కనీసం ఐదేళ్ల జైలు శిక్ష పడే అవకాశం ఉంది.

రూట్ మార్చిన జహాన్

- మీడియాపై దాడి దిగిన షమీ భార్య
- ట్విట్టర్ వేదికగా షమీ ఎమోషనల్ ట్వీట్
- నేనే ఆమెకు ముందు మొగున్నంటూ తెరమీదకు వచ్చిన వ్యక్తి
- మా ఇద్దరికి ఇద్దరు సంతానం కూడా ఉందన్న మాజీ భర్త



కోల్‌కతా : టీమిండియా పేసర్ మహమ్మద్ షమి భార్య హసీన్ జహాన్ ఒక్కసారిగా యూటార్న్ తీసుకుంది. ఏకంగా నిన్నమొన్నటి వరకు తనకు అండగా ఉన్న మీడియాపై దాడికి దిగింది. గత కొన్ని రోజులుగా షమిపై సంచలన ఆరోపణలు చేస్తూ హసీన్ వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. తాజాగా హసీన్ కోల్‌తకాలోని సెయింట్ సెబాస్టియన్ పాఠశాల వద్ద మీడియాకు కనిపించింది. ఈ నేపథ్యంలో మీడియా వారు షమిపై తదుపరి చర్యలు తీసుకునేందుకు ఏ విధంగా ముందుకు వెళ్తున్నారని ప్రశ్నించారు. దీంతో ఆగ్రహానికి గురైన ఆమె జర్నలిస్టు చేతిలో ఉన్న వీడియో కెమెరాను పగలకొట్టింది. ఆ తర్వాత వారిపై పెద్దగా కేకలు వేస్తూ కారులో అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఈ తతంగాన్నంతా స్థానికులు వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో ఉంచారు. నిన్న మొన్నటి వరకు మీడియాతో తన గోడును వెళ్లబుచ్చుకన్న హసీన్ ఇప్పుడు వారితోనే అలా ప్రవర్తించడం పట్ల విలేకరులు అవాక్కయ్యారు.

షమి ఫోన్లు సీజ్

హసీన్ ఫిర్యాదు మేరకు షమిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన కోల్‌కతా పోలీసులు ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించారు. షమి దక్షిణాఫ్రికా పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వాల్సిందిగా బీసీసీఐకి లేఖ రాశారు. తాజాగా షమి ఫోన్లను సీజ్ చేసి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు. ఫోన్‌లోని ఆడియో క్లిప్‌లతో పాటు మరికొన్ని పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు ఇచ్చినట్లు వారు వివరించారు.

ట్విటర్‌లో షమి ఎమోషనల్ ట్వీట్

గృహహింస, హత్యాయత్నం ఆరోపణలు ఎదుర్కొంటున్న టీమిండియా పేసర్ మహమ్మద్ షమి తాజాగా ట్విటర్ ద్వారా ఓ ఫొటోను పంచుకున్నాడు. సామాజిక మాధ్యమాల్లో ఇప్పుడు ఇది కాస్త వైరల్‌గా మారింది. ఎందో మంది అభిమానులు షమికి మద్దతుగా నిలిచారు. వారందరికీ షమి ధన్యవాదాలు కూడా తెలిపాడు. ట్విటర్ వేదికగా షమి తన కుమార్తె ఐరాకు సంబంధించిన ఫొటోను అభిమానులతో పంచుకున్నాడు. ఈ ఫొటోలో ఐరా ముందు బోలెడు చాక్లెట్లు కనిపిస్తాయి. ఇన్ని చాక్లెట్లు నా కోసమేనా అన్నట్లు ఐరా పెట్టిన పోజు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ ఫొటోను పంచుకున్న షమి చాక్లెట్ లవర్... మిస్ యు బెబో అని పేర్కొన్నాడు. షమి చేసిన ఈ ఎమోషనల్ ట్వీట్ చూసి నెటిజన్లు మద్దతు పలికారు. ఎలాంటి ఆందోళన చెందకు, అంతా మంచే జరుగుతుంది, త్వరలో నీ సమస్యలన్నీ తీరిపోతాయిఅంటూ నెటిజన్లు కామెంట్లు పెట్టారు.





తెరపైకి షమీ భార్య మాజీ భర్త!


ఓ వైపు షమీపై తీవ్ర ఆరోపణలు చేస్తూ... వార్తల్లో నిలుస్తున్న జహాన్‌కు ఇదివరకే పెళ్లైనట్లు వార్తలు రావడం ఇప్పుడు సంచలనం రేపుతోంది. ఆమె మాజీ భర్తనంటూ షేకీ సైపుద్దీన్ అనే పశ్చిమ బెంగాల్ వాసి ఒకరు మీడియా ముందుకు వచ్చారు. స్థానిక చానెల్ (జీ24 గంటలు)తో మాట్లాడుతూ.. హసీన్ జహాన్ తన మాజీ భార్య అని, ఆమెను 2002లో పెళ్లి చేసుకున్నాని తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లోని బర్భమ్, సియూరిలో కొంత కాలం కాపురం చేసామన్నారు. అయితే తమ వివాహాన్ని కుటుంబ సభ్యులు అంగీకరించలేదని, హసీన్‌ను తొలిసారి 2000 సంవత్సరంలో కలిసానని, అనంతరం వివాహంతో ఇద్దరం ఒక్కటయ్యామన్నారు. ఆమె ఇద్దరి కూతుళ్లకు కూడా జన్మనిచ్చిందన్నారు. 2003లో ఒకరిని, 2006లో మరొకరికి జన్మనిచ్చినట్లు సైపుద్దీన్ తెలిపారు. అనంతరం సమస్యలు మొదలయ్యాయని, ఆమె ఉన్నత చదువులు చదువుకొని స్వతంత్రంగా నిలబడాలని కోరుకుందని, మధ్య తరగతి కుటుంబం కావడంతో అది సాధ్యం కాలేదన్నారు. దీంతోనే 2010లో విడాకులు తీసుకున్నామని, ఇద్దరు పిల్లలు హసిన్ దగ్గరే ఉండాలని, ఆమె వివాహనంతరం తండ్రి దగ్గరకు వెళ్లాలని కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. షమీతో ఆమె వివాహనంతరం పిల్లలు తనవద్దకు వచ్చారన్నారు. షమీ, హసీన్ జహాన్‌ల మధ్య వివాదం పరిష్కరమై ఒక్కటవ్వాలని సైపుద్దీన్ కోరుకున్నారు. హసీన్ కూతుళ్లు మాట్లాడుతూ.. తన తల్లి ఎక్కడున్నా సంతోషంగా ఉండాలన్నారు. సెలవుల్లో తన తల్లిని కలుస్తామని వారు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతి రోజు మీడియా ముందు ప్రశాంతంగా మాట్లాడిన హసీన్ మంగళవారం మీడియాపై అసహన వ్యక్తం చేయడం చర్చనీయాంశమైంది. అయితే ఆమెకు ఇదివరకే పెళ్లైందా లేదనే విషయం అధికారికంగా తెలియరాలేదు.

ఏది సమ న్యాయం?

ఐసీసీపై డుప్లెసిస్ ధ్వజం



పోర్ట్ ఎలిజబెత్ : క్రికెటర్ల ప్రవర్తనకు సంబంధించి అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) విధించే డీమెరిట్ పాయింట్లపై దక్షిణాఫ్రికా కెప్టెన్ డుప్లెసిస్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. అందరినీ సమాన దృష్టితో చూడాల్సిన ఐసీసీ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తుందని మండిపడ్డాడు. ఇందుకు ఆసీస్ ఆటగాడు డేవిడ్ వార్నర్, తమ దేశ పేసర్ రబడాలపై చర్యలే ఉదాహరణగా డుప్లెసిస్ విమర్శించాడు. వీరి విషయంలో సమ న్యాయం జరగలేదని ధ్వజమెత్తాడు. వార్నర్ తొలి టెస్ట్‌లో డికాక్‌ను ఉద్దేశపూర్వకంగా దూషించినపుడు లెవల్ 2 కింద మూడు డీమెరిట్ పాయింట్లు ఇచ్చారు. రెండో టెస్ట్‌లో రబడా అనుకోకుండా స్మిత్ భుజాన్ని తాకటంతో లెవల్2 కింద నాలుగు డీమెరిట్ పాయింట్లు, 65 శాతం మ్యాచ్ ఫీజులో కోత విధించారు. రబడాకి కూడా మూడు డీమెరిట్ పాయింట్లు ఇచ్చుంటే ఆస్ట్రేలియాతో జరిగే మిగతా టెస్టులు ఆడేవాడని కానీ ఐసీసీ తమకు వ్యతిరేకంగా ప్రవర్తించిందని ఐసీసీని డుప్లెసిస్ విమర్శించాడు. ప్రస్తుతం రబడా అత్యుత్తమ ఫామ్‌లో ఉన్నాడు, రెండో టెస్ట్‌లో 11 వికెట్లతో విజయంలో కీలకపాత్ర పోషించిన విషయం తెలిసిందే. ఇక రబడా విషయంపై ఐసీసీ వ్యతిరేకంగా అప్పీల్‌కు వెళ్లినా లాభం ఉండదనే ఉద్దేశంతో వెళ్లటంలేదని డుప్లెసిస్ పేర్కొన్నాడు.



హిట్ వికెట్‌గా ఔటైన తొలి భారత క్రికెటర్... రాహుల్

కొలంబో : ముక్కోణపు టోర్నీలో భాగంగా సోమవారం శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో భారత ఆటగాడు కేఎల్ రాహుల్ ఓ చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. అదేంటంటే అంతర్జాతీయ టీ20 క్రికెట్లో ఇప్పటి వరకు ఏ భారత ఆటగాడు హిట్ వికెట్ రూపంలో ఔటవ్వలేదు. నిన్న శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో కేఎల్ రాహుల్ హిట్ వికెట్ రూపంలో వెనుదిరిగి భారత్ తరపున అంతర్జాతీయ టీ20ల్లో హిట్ వికెట్ రూపంలో వెనుదిరిగిన తొలి ఆటగాడిగా రికార్డులకెక్కాడు. 10వ ఓవర్లో కుశాల్ మెండీస్ వేసిన ఐదో బంతిని ఎదుర్కొనే క్రమంలో కాస్త వెనక్కి వెళ్లాడు. ఆ సమయంలో అతడి కుడి కాలు వికెట్లను తాకడంతో బెయిల్స్ కిందపడ్డాయి. దీంతో రాహుల్ హిట్ వికెట్ రూపంలో పెవిలియన్ బాట పట్టాడు. ఇప్పటి వరకు అంతర్జాతీయ టీ20 క్రికెట్లో 10మంది ఆటగాళ్లు హిట్ వికెట్ రూపంలో ఔటయ్యారు. వన్డే క్రికెట్లో ఇప్పటి వరకు 65 మంది హిట్ వికెట్ రూపంలో ఔటవ్వగా ఇందులో నలుగురు భారతీయులు ఉన్నారు. నయన్ మోంగియా (1995లో, పాకిస్థాన్‌పై), అనిల్‌కుంబ్లే (2003లో, న్యూజిలాండ్‌పై), సచిన్ టెండూల్కర్ (2008లో, ఆస్ట్రేలియాపై), విరాట్ కోహ్లి (2011లో, ఇంగ్లాండ్‌పై) వన్డే క్రికెట్లో హిట్ వికెట్‌గా వెనుదిరిగారు. అలాగే టెస్టుల్లో చూస్తే ఇప్పటి వరకు 158 మంది ఆటగాళ్లు ఇలా ఔటయ్యారు. భారత క్రికెట్ జట్టు మాజీ సారథి లాల్ అమర్‌నాథ్ చెన్నైలో వెస్టిండీస్‌తో 1949లో జరిగిన టెస్టులో హిట్‌వికెట్‌గా వెనుదిరిగాడు. భారత మాజీ ఆటగాడు మోహిందర్ అమర్‌నాథ్ అయితే ఏకంగా మూడుసార్లు ఇలా ఔటయ్యాడు. అటు టెస్టుల్లోనూ, వన్డేల్లోనూ హిట్ వికెట్ రూపంలో వెనుదిరిగిన ఒకే ఒక్క భారత ఆటగాడు విరాట్ కోహ్లి కావడం గమనార్హం.

యువీ, గేల్ దంచితే రాబడి ఖాయం : వీరూ





న్యూఢిల్లీ : టీమిండియా ప్రపంచకప్‌ల హీరో యువరాజ్ సింగ్, వెస్టిండీస్ విధ్వంసక ఓపెనర్ క్రిస్‌గేల్ కొన్ని మ్యాచ్‌లు గెలిపిస్తే ఈ ఏడాది తాము ఐపీఎల్ గెలిచే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని కింగ్స్ ఎలెవన్ పంజాబ్ మెంటార్ వీరేంద్ర సెహ్వాగ్ అన్నారు. పెట్టిన పెట్టుబడికి తగిన రాబడి సైతం వస్తుందన్న ధీమా వ్యక్తం చేశారు. గేల్, యువీని ఆ జట్టు రూ.2 కోట్ల కనీస ధరకే దక్కించుకున్న సంగతి తెలిసిందే. దిగ్గజ ఆటగాళ్లు కనీస ధరకే దక్కడం మా అదృష్టం. బిడ్డర్లు ఏ మాత్రం తొందరపడినా వారి ధర అమాంతం పెరిగేదేనేమో. యువీ, గేల్ తొలి దశలో మూడు నాలుగు మ్యాచ్‌లు గెలిపిస్తే మేం పెట్టిన పెట్టుబడిపై కచ్చితంగా రాబడి వస్తుంది. తొలి రెండు మ్యాచ్‌లకు ఫించ్ అందుబాటులో ఉండడు. మయాంక్‌తో కలిసి గేల్ ఓపెనింగ్‌కు దిగొచ్చు. ఫించ్ వస్తే మాత్రం ఎంపికలో తలనొప్పి తప్పకపోవచ్చు. అయితే అతడు ఏ స్థానంలోనైనా ఆడగలడు. ఈ సారి మాకున్న జట్టుతో మేం విజేతగా నిలవగల అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ప్రస్తుత కింగ్స్ ఎలెవన్ జట్టే పదేళ్లలో ఉత్తమ జట్టు అని అనుకుంటున్నాను అని సెహ్వాగ్ అన్నారు. గతంలో మాకు సత్తాగల భారత ఆటగాళ్లు లేరు. ఈ సారి మాత్రం కేఎల్ రాహుల్, కరుణ్ నాయర్, మనోజ్ తివారీ మిడిలార్డర్‌లో నిలవగలరు. గేల్, ఫించ్‌తో పాటు డేవిడ్ మిల్లర్ సైతం ఉన్నారు. ఇక అశ్విన్ సారథ్యంలో ఆండ్రూ టై, బరిందర్ శరణ్, సందీప్ శర్మ, అంకిత్ రాజ్‌పుత్ బౌలింగ్ బృందం రాణిస్తుందన్న నమ్మకం ఉంది. బౌలింగ్ సారథి మ్యాచ్‌లు గెలిపించగలడు. చివరి ఓవర్‌లో 8, 10, 15 పరుగులు అవరమైనప్పుడు బౌలర్లు మాత్రమే మ్యాచ్‌లు గెలిపించగలరు. బౌలింగ్ సారథి ఆలోచనా విధానమూ వైవిధ్యంగా ఉంటుంది. అందుకే కపిల్ దేవ్, ఇమ్రాన్ ఖాన్, వసీమ్ అక్రమ్‌ను నేను ఇష్టపడేది అని వీరూ పేర్కొన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.